


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక


స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 323 • పేజీలు : 12 • గురువారం 15 ఆగస్టు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


# ప్రతి ఇంటిపై జెండా ఎగరాలి

- పింగళి వెంకయ్య రూపొందించిన జెండాను ఎగరేయడం గర్వకారణం
- 78 స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు : చంద్రబాబు
- భారత దేశ సమగ్రత కాపాడడం అందరి కర్తవ్యం
- "హర్ ఘర్ తిరంగా".. దేశభక్తిని నింపే కార్యక్రమం
- ప్రతి ఇల్లు, కార్యాలయంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలి
- జాతీయ జెండాను ప్రొఫైల్ పిక్‌గా పెట్టుకోండి
- ఇవన్నీ మనలో జాతీయ భావాన్ని కల్పిస్తాయని, స్ఫూర్తిని నింపుతాం
- 'ఇంటింటా 'జాతీయ జెండా' అనే ఈ కార్యక్రమం విస్తృత కార్యక్రమంగా మారడం ఆనందకరం...






**అమరావతి,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** ప్రజలందరికీ ఏపీ సీఎం చంద్రబాబు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. మహోజ్వల చరిత గల మన దేశ సమగ్రతను కాపాడటం అందరి కర్తవ్యమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు వరుసగా మూడో సంవత్సరం హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. 'ఇంటింటా 'జాతీయ జెండా' అనే ఈ కార్యక్రమం విస్తృత కార్యక్రమంగా మారడం ఆనందకర విషయమని తెలిపారు.తెలుగువారైన పింగళి వెంకయ్య మిగతా 7లో



## పంద్రాగస్ట్ వేడుకలుకు ఎర్రకోట ముస్తాబు

- జాతీయ జెండా ఆవిష్కరించనున్న ప్రధాని
- 6వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం
- ఢిల్లీ విమానాశ్రయంలో తనిఖీలు ముమ్మరం
- ఢిల్లీలో హై అలర్ట్ ప్రకటించిన పోలీసులు
- ఉగ్ర మూకల హెచ్చరికలతో అప్రమత్తం
- అడుగడుగునా తనిఖీలు ముమ్మరం

**న్యూఢిల్లీ,ఆగస్టు 14 :** 78వ స్వాతంత్ర్య వేడుకల నిర్వహణకు దిల్లీలోని ఎర్రకోట ముస్తాబయ్యింది. ఈ వేడుకలకు దాదాపు 6 వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం అందింది. ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ జెండా ఆవిష్కరించిన తర్వాత జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. వివిధ రంగాల్లో రాణించిన, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారిలో కొందరిని మిగతా 7లో

## గనులపై రాయల్టీ..!

- 2005 నుంచి గనుల రాయల్టీ వాపస్ కోరొచ్చు
- రాష్ట్రాలకు సుప్రీం గ్రీన్ సిగ్నల్



**న్యూఢిల్లీ, ఆగస్టు 14 :** ఖనిజ భూములు, గనులపై రాయల్టీ వాపస్ విషయంలో రాష్ట్రాలకు భారీ విజయం దక్కింది.. 2005 నుంచి రాయల్టీ బకాయిలను కేంద్రం నుంచి మిగతా 7లో

## కేజ్రీవాల్‌కు మరోమారు షాక్

- మధ్యంతర బెయిల్ నిరాకరించిన సుప్రీం



**న్యూఢిల్లీ, ఆగస్టు 14 :** అరవింద్ కేజ్రీవాల్‌కి సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. సీబీఐ అరెస్ట్ వ్యవహారంలో మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. తదుపరి విచారణను ఆగస్టు 23కి వాయిదా వేసింది. ఇదే సమయంలో సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ మిగతా 7లో

## డాక్టర్లకే భద్రత లేకపోతే ఎలా?

- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ,ఆగస్టు 12 :** కోల్‌కతాలోని ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.ఈ ఘటనపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. వైద్యురాలిపై జరిగిన దారుణ అత్యాచారం, హత్య తీవ్ర మిగతా 7లో






## పోస్టింగ్ ఇవ్వని ఐపిఎస్‌లకు షాక్

- నిత్యం ఆఫీసుకు హాజరు కావాల్సందేనన్న ఎపి డిజిపి..
- డిజిపి ద్వారకా తిరుమలరావు మెమోలు జారీ



7లో






## ఎవరినీ వదిలిపెట్టేది లేదు..

- వైకాపా మూకలు పద్దతి మార్చుకోవాలి
- హత్యలతో టిడిపిని బెదరించలేరు..
- శ్రీనివాసులు హత్యపై ఘాటుగా స్పందించిన లోకేశ్



**అమరావతి,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హోసూరులో తెదేపా నేత, మాజీ మాజీ సర్పంచి వాకిటి శ్రీనివాసులును వైకాపా మూకలు దారుణంగా హత్య చేశాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మిగతా 7లో








## వల్లభనేని వంశీ కేసుపై విచారణ

- 20 వరకు చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు

**అమరావతి, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై ఈనెల 20 వరకు ఎలాంటి తొందరపాటు చర్యలు తీసు కోవద్దని హైకోర్టు మిగతా 7లో




ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# ధన ఘన భారతం!

ఐక్య రాజ్య సమితి ప్రాతిపదికన భారతదేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలోనే వుంది. పేదరికం తగ్గాల్సిన అవసరం,ప్రజల తలసరి ఆదాయం పెరగాల్సిన ఆవశ్యకత దేశానికి ఉన్నాయి. కాకపోతే,తాజాగా కొన్ని సంస్థలు అందిస్తున్న నివేదికలు, అధ్యయనాల ప్రకారం చూస్తే భారత్‌లో మిలియనీర్లు, మధ్యతరగతి వారి సంఖ్య సమీప భవిష్యత్తులో గణనీయంగా పెరుగుతుందని అర్ధమవుతోంది. 2031 కల్లా ఈ ప్రగతి నమోదవుతుందని తెలుస్తోంది. ఇది మంచి పరిణామం. దేశంలో గత కొన్నాళ్ళుగా ధనవంతుల జనాభా పెరుగుతోంది. రానున్న దశాబ్దంలో ఈ సంఖ్య సుమారు ఐదు రెట్లు పెరగనుందని నివేదికలు చెబుతున్నాయి. మధ్య తరగతి సంఖ్య కూడా ప్రగతి బాట పట్టనుంది.పట్టణాలతో పోల్చుకుంటే, పల్లె ప్రాంతాల ఆర్థిక స్థితి మరింత మెరుగవుతుందని చెబుతున్నారు. దేశంలోని ప్రజల ఆర్థిక స్థితిగతులపై ఇటీవల ఒక సంస్థ అధ్యయనం చేసింది. ఆ సంస్థ పేరు (ప్రైస్) పీపుల్స్ రీసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ అండ్ ఇండియా సిటిజెన్ ఎన్విరాన్ మెంట్. ఏడాదికి 2కోట్ల రూపాయల కంటే ఎక్కువగా సంపాయించేవారు ఈ ఇదేళ్లలో (2021 నాటికి) రెట్టింపైనట్లు తెలుస్తోంది.ఈ సంఖ్య 18లక్షలని సమాచారం. ఇదే సంఖ్య 2031నాటికి ఐదు రెట్లు పెరిగి 91 లక్షలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. మిలియనీర్ల సంఖ్య గ్రామీణ ప్రాంతాల్లో శరవేగంగా పెరుగుతోందని చెబుతున్నారు. గడిచిన ఐదేళ్లలో ఈ సంఖ్యలో పెరుగుదల పట్టణాల్లో 10.46శాతం ఉండగా,గ్రామీణ ప్రాంతాల్లో 14.2శాతం నమోదైనట్లు నివేదిక చెబుతోంది.ఏటా 5 లక్షలు నుంచి 30లక్షల రూపాయిల వరకూ సంపాదించే మధ్యతరగతి జనాభా కూడా గణనీయంగా పెరుగుతోంది. ప్రస్తుతం ఈ సంఖ్య 43.2కోట్లు వుంది. వచ్చే 2031నాటికి 71.5కోట్లకు చేరుతుందని అంచనా. దీని ప్రకారం చూస్తే దేశంలో దాదాపు 25కోట్లమంది పేదరికం నుంచి బయటపడనున్నారని విశ్వసించాలి. ఏడాదికి 1.25లక్షల రూపాయిల కంటే తక్కువ ఆదాయం వున్న నిరుపేదల సంఖ్య వచ్చే 10ఏళ్లలో సగానికి పైగా తగ్గే అవకాశాలు ఉన్నాయని ఈ నివేదిక వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఆధారిత వ్యాపారాలు, వ్యవసాయేతర కార్యకలాపాలు కూడా పెరుగుతున్నాయి. పల్లెల్లో వ్యాపారాలు తద్వారా ఉపాధి, ఉద్యోగాలు, ఆదాయం పెరగడం శుభపరిణామం. భారతదేశంలో మిలియనీర్ల సంఖ్య బాగా పెరుగుతోందని అంతర్జాతీయ అధ్యయన సంస్థలు కూడా చెబుతున్నాయి. ఇదంతా నాణానికి ఒకవైపు. మరోవైపు కూడా చూడాల్సిన బాధ్యత ఉంది. పెరుగుతున్న జనాభా,మౌలిక సదుపాయాల కొరత, పెరుగుతున్న అసమానతలు, నిరుద్యోగం మొదలైన జాడ్యాలు ఇంకా దేశాన్ని పీడిస్తూనే వున్నాయి. ఆర్థిక-సామాజిక అంతరాలు పూర్తిగా తొలగిపోవాలి. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ అందించే నివేదికల ప్రకారం చూసినా భారత్‌లో పేదరికం తగ్గుముఖం పడుతున్నట్లు పరిశీలకులు చెబుతున్నారు. ఈ పరిణామం ఆనందభరితం. పీవీ నరసింహారావు పుణ్యమా! అని,ఆయన తెచ్చిన ఆర్థిక సంస్కరణల వల్ల దేశం గతి మారింది. ప్రగతిరథ చక్రాలు ఇంకా పరుగులెత్తాల్సివుంది. అభివృద్ధి చెందుతున్న దశ నుంచి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి భారత్ సత్వరమే చేరాలి. ఆ బాధ్యత ప్రభుత్వాలదే.

# వరలక్ష్మీవ్రతం ఆచరణ..
# సకల సంపదల హేతువు



భారతీయ సంప్రదాయంలో వరలక్ష్మీ వ్రతానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతం ఆచరించి లక్ష్మీదేవిని పూర్తి ఆచార వ్యవహారాలతో పూజిస్తారు. వరలక్ష్మి వ్రతం శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఆచరిస్తారు. మహిళలు ప్రత్యేకంగా ఈ వ్రతాన్ని ఆచరిస్తా రు. తమ మాంగల్యం పటిష్టంగా ఉండాలి, అష్టయిష్వర్యాలు దక్కాలని కోరుకుంటూ లక్ష్మీదేవిని పూజిస్తారు. ఇలా శుక్రవారం రోజున లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేస్తారు. అలాగే ఆనందం, శాంతి ఉండాలంటూ ఉపవాసం పాటిస్తారు. దక్షిణ భారతదేశంలో ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. మహిళలు తమ కుటుంబ జీవితం సంతోషంగా ఉండాలంటూ చేసే ఈ వరలక్ష్మి వ్రతం రోజున ఈ చర్యలను అనుసరించండి. వీటిని చేయడం వలన ఇంట్లో ఎప్పుడూ ఐశ్వర్యం తాండవిస్తుందని నమ్మిక. పంచాంగం ప్రకారం శ్రావణ శుక్రవారం ఆగస్టు 16వ తేదీన వస్తోంది. ఈ రోజున వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. ఐశ్వర్యానికి దేవత అయిన లక్ష్మీ దేవి పసుపు కొమ్ములను ఇష్టపడుతుందని నమ్ముతారు. అటువంటి పరిస్థితిలో వరలక్ష్మి వ్రతం రోజున ఉదయం స్నానం చేసి లక్ష్మి దేవిని పూజించి, లక్ష్మి దేవి పాదాల వద్ద 11 పసుపు కొమ్ములను సమర్పిస్తారు. కలశం స్థాపించి పూజ నిర్వహిస్తారు. కొంత సమయం తరువాత గవ్వలను ఎర్రటి గుడ్డలో కట్టి, వాటిని అల్మారాలో లేదా భద్రంగా ఉంచండి. ఈ పరిహారాన్ని చేయడం వల్ల సంతోషం, ఐశ్వర్యం, సంపదలు పెరుగుతాయని నమ్ముతారు. ఎవరైనా జీవితంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లయితే వరలక్ష్మి వ్రతం రోజున లక్ష్మీదేవిని పూజించండని సలహా ఇస్తారు. ఈ సమయంలో, జీవితంలో ఆనందం, శాంతి కోసం ప్రార్థించడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమై ఆర్థికంగా లాభపడే అవకాశాలు ఉన్నాయని నమ్ముతారు. అప్పుల బాధ నుంచి బయటపడేందుకు వరలక్ష్మి వ్రతం రోజున తీసుకునే చర్యలు మేలు చేస్తాయి. ఈ రోజున లక్ష్మీదేవిని, విష్ణుమూర్తిని నియమ నిష్టలతో పూజించి, లక్ష్మి దేవికి బియ్యం, బెల్లంతో చేసిన పాయసాన్ని నైవేద్యంగా పెడతారు. ఇలా పూజించడం ద్వారా సాధకుడు రుణ విముక్తి పొందుతాడని నమ్ముతారు. వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించి లక్ష్మీదేవిని పూజించడం ద్వారా సంతానం, ఐశ్వర్యం కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వాసం. వరలక్ష్మి ఉపవాసం ఉండాలంటే ఉదయాన్నే శుభ సమయంలో ఇంట్లో శ్రీ యంత్రాన్ని ప్రతిష్టించి పూజలో పాల్గొంటారు.వరలక్ష్మి వ్రతం రోజున ముత్తయిదువులకు తాంబూలాలు ఇస్తారు. దీంతో ఆ ఇంట్లో ప్రజల కోరికలన్నీ నెరవేరి సుఖ సంతోషాలు నెలకొంటాయని విశ్వసిస్తారు.

## దేశ తొలి స్వాతంత్ర్య వేడుకల్లో మహాత్ముడు
# ఎందుకు పాల్గొనలేదు



రెండు శతాబ్దాల ఆంగ్లేయుల పాలన నుంచి, శతాబ్దపు స్వాతంత్ర్య పోరాటాల ద్వారా భారతావని స్వేచ్ఛావాయువులు పొందిన సందర్భం భారతీయులంతా అవధులు దాటిన ఆనందం అనుభవించిన సమయం. దేశాన్నంతటినీ ఏకదాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించిన విషయం అందరూ అంగీకరించే సత్యం. స్వాతంత్ర్యం సాధించి, జరుపుకున్న తొలి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఘట్టం భరత జాతికి అపూర్వ, అనిర్వచనీయ జ్ఞాపకం. 1947 ఆగస్టు 15 నాటి అలాంటి ముఖ్యాతి ముఖ్య మహోత్సవ వేడుకల సందర్భానికి జాతిపిత ఎందుకు దూరంగా ఉన్నారు. ముస్లిం నాయకుడైన మహమ్మద్ ఆలీ జిన్నాను ప్రధాని మంత్రిగా చేసైనా దేశ విభజనను ఆపాలని గాంధీ భావించారు. ఇది హిందూ- ముస్లింల మధ్య మరింత చిచ్చు రాజేసింది. నెహ్రు, సర్దార్ వల్లబాయ్ పటేల్‌లు గాంధీ విధానాన్ని వ్యతిరేకించారు. విభజన జరిగితేనే అల్లర్లు సమసి పోతాయని వారు భావించారు. దేశ విభజనో..అంతర్గత యుద్ధమో తేల్చుకోండని జిన్నా పిలుపు నివ్వడం గాంధీని ఇరకాటంలో పడేసింది. 1947 ఆగస్టు 15న దేశ మంతా సంబరాలు జరుపు కుంటుంటే.. గాంధీ మాత్రం సంబరాలకు బహు దూరంగా, ఢిల్లీకి దూరంగా ఉండడం విశేషం. 1946లో మతోన్మాదం ప్రారంభం కాగానే గాంధీ బెంగాల్, బీహార్ తదితర ప్రభావిత ప్రాంతాలు పర్యటించారు. డెభై ఐదు పైబడి వయసు ఉన్న గాంధీ కాలి నడకన, తిరుగుతూ హిందువు లను, ముస్లింలను కలిసి, సమావేశాలలో ప్రసంగించి పరిస్థితులను చక్కబెట్టే ప్రయత్నం చేశారు. మరోసారి ఆగస్ట్ 1947 మొదట్లో ఢిల్లీ వదిలి, కలకత్తాలోని ముస్లింల ఆధిక్యత గల బెలియఘాట్ చేరుకొని, ప్రహరీలు లేని పాడుబడిన భవనంలో అక్కడే నివసించారు. దేశ విభజన ప్రతిపాదన, దానికి వ్యతిరేకంగా చెలరేగిన అల్లర్లు, అవి దారితీసిన ఉద్రిక్తత లు, మత ఘర్షణల ఫలితంగా అనూహ్యమైన రీతిలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వం పరిస్థితిని అదుపు చేయలేని అసహాయ స్థితిలో పడింది. మొత్తం పోలీసు బలగాలు దేశ పశ్చిమ ప్రాంతానికి పంప బడ్డాయి. తూర్పు ప్రాంతంలో కల్లోలాలను అదుపు చేసే భారం గాంధీపై పడింది. దేశ విభజనతో ముఖ్యంగా పంజాబు, బెంగాలులలో పెద్దఎత్తున సంభవించిన వలసలవల్ల మత కలహాలు, మారణ కాండలు ప్రజ్వరిల్లాయి. 1947లో కాశ్మీరు విషయమై భారత్ - పాకిస్తాన్ యుద్ధం తరువాత ఇంటా, బయటా పరిస్థితి మరింత క్షీణించింది. ముస్లిము లందరినీ పాకిస్తాను పంపాలనీ, కలసి బ్రతకడం అసాధ్యమనీ వాదనలు నాయకుల స్థాయిలోనే వినిపించసాగాయి. ఈ పరిస్థితి గాంధీకి మింగుడు పడని అంశంగా మారింది. ఏ హింసనైతే నివారించటానికి అంత సహనంతో అహింస, సత్యాగ్రహం ఆయుధాలతో పోరాటాన్ని ముందుకు తీసుకొని వెళ్లారో, అదే జరగ గూడని హింస పేట్రేగడంతో గాంధీజీ దిగులు చెందారు.పలు పత్రికలు ఆయన సందేశం కోసం అడిగినప్పటికీ తిరస్కరించారు.

అయితే 15 ఆగస్ట్ 1947న గాంధీ ఉపవాసం ఉంటూ, ప్రార్థన చేసుకొనుటకు నిర్ణయించు కున్నారు. ఆగస్టు 15న భారతదేశానికి స్వతంత్రం వస్తుందనే విషయం పక్కాగా తెలియగానే జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్ భాయి పటేల్ మహాత్మా గాంధీకి లేఖ రాశారు. అందులో "ఆగస్టు 15 మన మొదటి స్వతంత్ర దినోత్సవం అవుతుంది. మీరు జాతిపిత. ఇందులో పాల్గొని మీ ఆశీస్సులు అందించండి" అని కోరారు. గాంధీ ఆ లేఖకు సమాధానం ఇచ్చారు. అందులో "కలకత్తాలోని హిందూ-ముస్లింలు ఒకరి ప్రాణాలు ఒకరు తీసుకుంటున్నప్పు డు నేను సంబరాలు జరుపుకోడానికి ఎలా రాగలను. ఈ ఘర్షణలు ఆపడానికి నేను నా ప్రాణాలైనా ఇస్తా" అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ తన చారిత్రక ప్రసంగం 'ట్రిస్ట్ విత్ డెస్టినీ'ని ఆగస్టు 14న అర్ధరాత్రి వైస్రాయ్ లాంజ్ (ప్రస్తుత రాష్ట్రపతి భవన్) నుంచి ఇచ్చారు. నెహ్రూ అప్పటికి ఇంకా ప్రధాన కాలేదు. ఆయన ప్రసంగాన్ని ప్రపంచమంతా విన్నది. కానీ, గాంధీ ఆరోజు 9 గంటలకే నిద్రపోయారు. గాంధీ స్వతంత్రం లభించిన రోజున ఢిల్లీకి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న బెంగాల్‌లోని నోవాఖలీలో ఉన్నారు. అక్కడ ఆయన హిందూ, ముస్లింల మధ్య మత ఘర్షణలను అడ్డుకోడానికి నిరాహారదీక్ష చేస్తూ ఉన్నారు.

- రామ కిష్టయ్య సంగన భట్ల

# తేడా తెలుసా?



నాడు జెండా ఎగరవేయడానికి మరియు జనవరి 26 నాడు జెండా ఆవిష్కరించడానికి తేడా ఏంటో తెలుసా..? ఖచ్చితంగా అన్నీ తెలిసిన మేధావులం.. తెలిసి తప్పు చేయొద్దు తెలవకపోతే తెలుసుకొని సరిదిద్దుదాం.. మరచిపోవద్దు ఆగస్టు 15, 1947న స్వేచ్ఛావాయువులు పీల్చుతూ భారతదే శం స్వాతంత్ర్యం పొందింది. అందుకే, ప్రతి ఏటా ఈ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటు న్నాం. ఈ తేదీన దేశవ్యాప్తంగా జెండా ఎగురవేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. అలాగే 1950 జనవరి 26న దేశంలో రాజ్యాంగం అమలులోకి రాగా.. ప్రతి ఏటా ఈ తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాం. ఈ రోజున దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్క రించి ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వ హించుకుంటాం. అయితే ఆగస్టు 15న జెండా ఎగరవేయడానికి.. జనవరి 26న జెండా ఆవిష్క రించడానికి మధ్య చిన్న తేడా ఉంది. ఆ తేడా ఏమిటో తెలుసుకుందాము. ప్రతి సంవత్సరం ఆగస్టు 15న దేశ ప్రధాని న్యూఢిల్లీలోని ఎర్రకోట లో జాతీయ జెండాను ఎగురవేస్తారు. ఆగస్ట్ 15 రోజున, జాతీయ పతాకాన్ని స్తంభం దిగువన కడతారు. బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిందని సూచించడానికి త్రివర్ణ పతాకాన్ని పైకి లాగుతారు. మొదటి స్వాతంత్ర్య దినోత్సవం రోజున బ్రిటిష్ దేశ జెండాను దింపుతూ మన దేశ జెండాను పైకి ఎగురవేశా రు. స్వాతంత్ర్యం వచ్చిందని తెలియజేయడానికి ఇలా త్రివర్ణ పతాకాన్ని పైకి లాగి ఎగురవేస్తారు. ఇది కొత్త దేశ ఆవిర్భా వానికి ప్రతీకగా నిలుస్తుంది. గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని పైభాగంలో కట్టి, పైకి లాగ కుండా విప్పుతారు. ఇలా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా ఇప్పటికే దేశం స్వతంత్రంగా ఉందని తెలియ జేస్తారు. ఈ రెండు తేదీలలో జెండాను రెపరెప లాడిస్తారు. (గమనిక:జనవరి 26 నాడు జెండాను ముందుగానే కర్ర/పోల్‌కిపైన కట్టి ఉంచుతాము. ఆగస్ట్ 15 జెండాను కింది నుండి పైకి లాగుతాము అనేది గమనించాలి). దేశ పౌరుల ప్రతినిధి, భారత పార్లమెంటుకు ప్రజలచే నేరుగా ఎన్నికైన దేశ ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవం రోజున జండా ఎగురవేయడానికి.. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి జెండాను ఆవిష్కరించడానికి ఒక కారణం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన సమయం నాటికి భారత రాజ్యాంగం అమలులోకి రాలేదు. అప్పటికి రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి పదవి చేపట్టలేదు. దీంతో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీన రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి రిపబ్లిక్ డే నాడు మహోన్నత జెండాను ఆవిష్కరిస్తారు. అయితే ఇక్కడ గమనించాల్సిన వ్యత్యాసం ఏమిటంటే.. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి జెండాను ఎగురవేస్తారు. గణతంత్ర దినోత్సవం నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు.

ఇంకొక వ్యత్యాసం ఏమిటంటే.. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల వేడుకలు రెండు వేర్వేరు ప్రదేశాల్లో జరుగుతాయి. స్వాతంత్ర్య దినోత్సవం నాడు జెండా ఎగుర వేసే కార్యక్రమం ఎర్రకోటలో జరుగుతుంది. గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాజ్‌పథ్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది.

-సేనాధిపత్యం రమేష్

## మహాత్ముని ఆంతరంగికుడు
# మహదేవ్ దేశాయ్

**ఆగస్టు 15...మహదేవ్ దేశాయ్ వర్ధంతి**



జాతిపిత మహాత్మాగాంధీ సేవ కోసం సర్వం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి మహదేవ్ దేశాయ్. నిజానికి గాంధీకి ఆంతరంగికుడు. ఆయన లేకుండా మహాత్ముని జీవితం గురించి సంపూర్ణంగా తెలిసేది కాదంటే అతిశయోక్తి కాదేమో. ఆయన మహాత్మా గాంధీ వ్యక్తిగత కార్యదర్శి. గాంధీకి సంబంధించిన ప్రతి విషయం స్వయంగా దేశాయే చూసేవారు. మహదేవ్ దేశాయ్ (1 జనవరి 1892-15 ఆగస్టు 1942) 1892 జనవరి 1న గుజరాత్ లోని సూరత్ జిల్లాలో సారస్ అనే గ్రామంలో ఉపాధ్యాయుడైన హరిభాయి, జన్మాబెన్ దంపతులకు జన్మించారు.13 సంవత్సరాల వయసులో మహాదేవ్ దుర్గాబెన్ ను వివాహ మాడారు. ఆయన సూరత్ ఉన్నత పాఠశాల, ముంబయిలోని ఎల్ఫిన్ స్టోన్ కాలేజిలో చదివారు. ఆయన బి.ఎ పట్టభద్రుడు. మహదేవ్ దేశాయ్ మొదటిసారి 1915 లో గాంధీని కలిసారు. దేశాయ్ 1917లో సబర్మతీ ఆశ్రమంలో ఆయన భార్య దుర్గాబెన్‌తో పాటు చేరారు. ఆ సంవత్సరం చంపారన్ ఉద్యమం జరిగింది. ఆయన డిసెంబర్ 13,1917 నుండి ఆగస్టు 14,1942 వరకు ఆయన మరణించే తేదీ ముందురోజు వరకు ఒక డైరీని నిర్వహించారు. దానిలో ఆయనకు మహాత్మాగాంధీ సాన్ని హిత్యం గురించి వ్రాసారు. బ్రిటిష్ ప్రభుత్వం గాంధీజీని 1919లో అరెస్టు చేసినపుడు గాంధీజీ తన వారసునిగా దేశాయ్‌ని ప్రకటించారు. దేశాయ్ మొదటిసారి 1921లో అరెస్టు కాబడి ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష అనుభవించారు. ఆయన 25 సంవత్సరాలపా టు గాంధీజీకి వ్యక్తిగత కార్యదర్శిగా ఉన్నారు. గాంధీజీ కంటే ముందే వేకువ జామున లేచేవారు. గాంధీతో నిరంతరం గడపేవారు. ఆరోజు జరిగిన విషయలను డైరీలో నమోదు చేసేవారు. అన్నీ తానే అయి చూసేవారు. 1920 లో మోతీలాల్ నెహ్రూ తన వార్తా పత్రిక ప్రింటింగ్ ప్రెస్‌ను బ్రిటిష్ ప్రభుత్వం జప్తు చేసిన తరువాత చేతితో వ్రాసిన సైక్లోస్టైల్ వార్తా పత్రికను బయటకు తీసుకు రావడం ద్వారా దేశాయ్ సంచలనాన్ని సృష్టించారు దేశాయ్. 1921లో దేశాయ్‌ను తన రచనలకు ఒక సంవత్సరం కఠిన మైన జైలు శిక్ష విధించారు.దేశాయ్ 1924లో నవజీవన్ సంపాద కుడిగా బాధ్యతలు స్వీకరించారు. 1925 నుండి గాంధీ ఆత్మకథ, యంగ్ ఇండియాలో దాని సీరియల్ ప్రచురణ కోసం ఆంగ్లం లోకి అను వాదం ప్రారంభించారు. మరుసటి సంవత్సరం ఆయన సత్యాగ్రహ ఆశ్రమ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ అయ్యారు. సర్దార్ పటేల్ తో కలిసి బార్డోలి సత్యా గ్రహంలో పాల్గొన్నారు. గుజరాతీ లో సత్యాగ్రహ చరిత్రను వ్రాసారు. దీనిని ఆంగ్లంలోకి ది స్టోరీ ఆఫ్ బార్డోలిగా అనువదించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు ఆయన్ను అరెస్టు చేసి జైలులో పెట్టారు. గాంధీతో పాటు మిరాబెన్, దేవదాస్ గాంధీ, ప్యారేలాల్ లతో కలిసి రెండవ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరయ్యారు. కింగ్ జార్జ్‌ను కలిసేందుకు గాంధీతో పాటు వెళ్ళిన ఏకైక వ్యక్తి ఆయన. 1932లో దేశాయ్‌ను మళ్లీ అరెస్టు చేసి గాంధీ, సర్దార్ పటేల్‌తో కలిసి జైలుకు పంపారు. 1933లో జైలులో ఉన్న ఈ సమయంలోనే ఆయన "గీత ప్రకారం గాంధీ" పుస్తకాన్ని రాశారు. దేశాయ్ 1939 లో రాక్‌కోట్, మైసూర్ రాచరిక రాష్ట్రాలలో ప్రజల ఉద్యమాలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. దేశాయ్ చివరి జైలు శిక్ష 1942 ఆగస్టు 8 నాటి క్విట్ ఇండియా ప్రకటన తరువాత జరిగింది. ఆయన 1942 ఆగస్టు 9 ఉదయం అరెస్టు చేయబడ్డారు. ఆరు రోజుల తరువాత ఆగస్టు 15 1942న గుండె పోటుతో మరణించే వరకు గాంధీ తో పాటు అగాఖాన్ ప్యాలెస్‌లో ఉన్నారు. గాంధీజీ స్వయంగా దేశాయ్ భౌతిక కాయానికి స్నానం చేయించారు. ఆగాఖాన్ పాలెస్ మైదానంలో ఆయనను దహనం చేసారు. ఆ ప్రదేశంలో ప్రస్తుతం ఆయన సమాధి ఉంది. భారత తపాలా శాఖ దేశాయ్ గౌరవార్థం 1983లో తపాలా బిళ్ళపై ఆయన బొమ్మను ముద్రించింది.

# ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

## కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**మచిలీపట్నం, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** ఎందరో మహనీయుల,అమర జీవుల త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్రం లభించిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.జిల్లా పర్యాటక, యువజన సంక్షేమ, క్రీడలు, విద్య శాఖల తోపాటు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మచిలీపట్నం చాంబర్ ఆఫ్ కామ ర్స్ సహకారంతో బుధవారం స్థానిక కోనేరు సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, విద్యార్థులు అధికారులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు బుధవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఎంతోమంది అమర జీవుల త్యాగాల ఫలితంగా మనకు లభించిన స్వాతంత్రాన్ని మనం కాపాడుకోవాలని, వీరి స్ఫూర్తితో దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమం మనందరిలో దేశభక్తిని పెంపొందిస్తుందని అన్నారు.మచిలీపట్నం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, నగరంలో వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.365 అడుగుల జాతీయ జెండాను చేతపట్టి స్వాతంత్ర ఉద్యమ ఘటనను గుర్తుచేస్తూ దేశ సమగ్రతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వందేమాతరం నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో శ్రీదేవి, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్ ,స్పోర్ట్స్ అథారిటీ అధికారి ఝాన్సీ లక్ష్మి, నెహ్రూ యువ కేంద్రం అధికారి సుంకర రాము, జిల్లా యువజన సంక్షేమ అధికారి డి. సుబ్బారావు, ఉప విద్యాశాఖ అధికారి శేఖర్ సింగ్, రెడ్ క్రాస్ జిల్లా సెక్రటరీ భవిరి శంకర్నాథ్ ఎంఈఓ దుర్గాప్రసాద్, తాసిల్దారు కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మెషిన్ లెర్నింగ్‌లో మైనర్ డిగ్రీ ప్రోగ్రాం ప్రారంభం





**నూజివీడు, ఆగష్టు 14, (ఆంధ్రపత్రిక):** ఆర్జీయూకేటీ-నూజివీడు, ఈ సి ఈ విభాగం "మెషిన్ లెర్నింగ్" (ఎమ్ ఎల్ )లో మైనర్ డిగ్రీ ప్రోగ్రాం ప్రారంభోత్సవాన్ని నిర్వహించింది. ఈ మైనర్ డిగ్రీ కార్యక్రమాన్ని ఏ వై .2024-25 నుండి అందిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం. చంద్రశేఖర్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ' మెషిన్ లెర్నింగ్ ను అర్థం చేసుకోవడం వల్ల ఈ సాంకేతికతలు ఎలా పనిచేస్తాయి మరియు అవి భవిష్యత్తును ఎలా రూపొందిస్తున్నాయో గ్రహించడానికి కావలసిన జ్ఞానాన్ని అందిస్తుంది. మెషిన్ లెర్నింగ్ ఆరోగ్య సంరక్షణ, ఫైనాన్స్, ఆటోమోటివ్ మరియు వినోదం వంటి అనేక పరిశ్రమలలో ఉపయోచబడుతుంది. పర్సనలైజ్డ్ మెడిసిన్ మరియు మోసాలను గుర్తించడం నుండి సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు వరకు, మెషిన్ లెర్నింగ్ ఆవిష్కరణ మరియు సామర్థ్యాన్ని నడిపిస్తోంది. మెషిన్ లెర్నింగ్ నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం ఎంతో డిమాండ్ ఉంది.

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రవేశపెట్టిన ఈసీఈ విభాగాధిపతి పి.శ్యామ్‌ను ఆయన అభినందించారు.ఈ మైనర్ డిగ్రీ ప్రోగ్రామ్ యొక్క లక్ష్యాలు, మెషిన్ లెర్నింగ్ సంబంధిత రంగాలలో నైపుణ్యం పొందడానికి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం మరియు వారిని పరిశ్రమకు సిద్ధం చేయడం, మిషన్ లెర్నింగ్ నేర్చుకోవడం ద్వారా ప్లేస్మెంట్ లను పెంచడం, పరిశ్రమల సహకారంతో పరిశోధనా ప్రయోగశాలలను ఏర్పాటు చేయడం మరియు ఇతర ప్రసిద్ధ జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థలతో అవగాహన ఒప్పందాలు చేయడం.మెషిన్ లెర్నింగ్ 20 క్రెడిట్లను కలిగిన కోర్స్ దీనిని విద్యార్థులు నాలుగు సెమిస్టర్ లలో ఐదు కోర్సులుగా చదవవలసి ఉంటుంది.గరిష్టంగా అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య 70. ఈ ప్రోగ్రాం కు అన్ని శాఖల నుండి 291 మంది విద్యార్థినీ విద్యార్థులు రిజిస్టర్ కాగా 70 మంది విద్యార్థినీ విద్యార్థులను వారి యొక్క ప్రతిభ ఆధారంగా ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో డీన్ అకాడమిక్స్ ఎన్. రత్నాకర్, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్స్, అన్ని ఇంజనీరింగ్ విభాగాల హెచ్ ఓ డి లు మరియు ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు



**మచిలీపట్నం, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** నగరం లోని ఏ ఆర్ పోలీస్ పేరడ్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పరేడ్ రిహార్సల్స్ నిర్వహించగా బుధవారం జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు పోలీస్ అధికారులతో కలిసి రిహార్సల్స్ ను వీక్షించారు. పెరేడ్ కమాండర్గా ఆర్ ఐ సతీష్ కుమార్ వ్యవహరించగా, ఎస్పీ ఇతర అధికారులతో కలిసి పరిశీలన వాహనంపై నుండి పరేడ్ రిహార్సల్స్ ను, కవాతును పరిశీలించారు.

ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ గంగాధర్ రావు మాట్లాడుతూ... సివిల్, ఎఆర్, డాగ్ స్క్వాడ్, హొంగార్డ్సు , ఎన్సిసి , స్కౌట్ విద్యార్థులు చాలా చక్కటి టర్నవుట్ తో పరేడ్ రిహార్సల్స్ బాగా చేశారని పెరెడ్ పై సంతృప్తి వ్యక్తపరిచారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంధర్బంగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నేడు జరగబోవు వేడుకలకు ఎలాంటి అవాంతరాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# పశ్చిమలో భారీ జాతీయజెండా ప్రదర్శన





**విజయవాడ పశ్చిమ, ఆగష్టు 14, (ఆంధ్రపత్రిక):** స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా దూండీ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం విద్యాధరపురంలోని లేబర్ కాలనీ గ్రౌండ్‌లో మూడు వేల మూడు వందల మూడు అడుగుల భారీ జాతీయ జెండా ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ ( చిన్ని) ,పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవాలను పురస్క రించుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా దూండీ గణేష్ సేవాసమితి వారు మూడువేల మూడువందల మూడు అడుగుల జాతీయ జెండా ర్యాలిని నిర్వహించడం శుభపరిణామం అన్నారు. ప్రధాని మోదీ పాలనలో భారతీయులంతా ఐక్యంగా ఉన్నారని, ప్రతి పౌరుడు దేశ సమైక్యతను కాపాడాలన్నారు. విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేసి భారతజాతి సమైక్యత చాటాలన్నారు. జాతీయ జెండా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుల జీవిత గాధలను గుర్తు చేసుకొని దేశ అభివృద్ధి పెంపొందించి జాతి సమైక్యతను కాపాడాలన్నారు. జాతీయ జెండా ర్యాలీలో ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, తెలుగుదేశం ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి బుద్దా వెంకన్న, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా , టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్ , జనసేన ఆంధ్రాజోన్ కన్వీనర్ బాడిత శంకర్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ సితార సెంటర్, చిట్టినగర్, కొత్తపేట, కృష్ణవేణి మార్కెట్ వరకు కొనసాగింది. వివిధ పాఠశాల విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్ర మంలో దూండీ గణేష్ సేవాసమితి నిర్వాహకులు దూండీ రాకేష్ , దర్శి సుబ్బారావు, ముక్తేశ్వరరావు, విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ గడ్డం రవి, పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ చలువాది మల్లికార్జునరావు, ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య , జనసేన నాయకులు తిరుపతి అనూష, తిరుపతి సురేష్, టిడిపి నాయకులు పేరాబత్తుల రమణ, దేవరకొండ చక్రవర్తి, కుప్పుల గంగాధరరెడ్డి పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి నాయకులను సత్కరించిన పేరాబత్తుల రమణ



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 14, (ఆంధ్రపత్రిక):** తిరంగా ర్యాలీ లో పాల్గొన్న ఎన్డీఏ కూటమి నాయకులను 48 వ డివిజన్ తెలు గుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఘనంగా స్వాగతించి సత్కరించారు. బుధవారం తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎన్డీఏ కూటమి నాయకులకు రమణ ఘన స్వాగతం పలికి వారిని శాలువాలతో సత్కరించారు. భారతదేశ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో నిర్వహించిన తిరంగా ర్యాలీ కార్యక్రమం సందర్భంగా చిట్టినగర్ సెంటర్లో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై .సుజ నా చౌదరి,మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న , మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా తదితరులను పేరాబత్తుల రమణ సత్కరించారు. అనంతరం రమణ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఎన్డీఏ కూటమి ఇంత ఘనం గా నిర్వహించడం ప్రజల్లో ఎంతో ఆనందోత్సాహాలను నింపిందని కొనియాడారు. తమ నాయకులైన బుద్ధ వెంకన్న, నాగుల మీరా నాయకత్వంలో తామంతా తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ టిడిపి నాయకులు ఉప్పాడి రాము , రాయన రాజా, పేరాబత్తుల వీర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించాలి



**నూజివీడు, ఆగష్టు 14, (ఆంధ్రపత్రిక):** 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం జనసేన బిజెపి కుటుంబ సభ్యులు మీ మీ గ్రామాల్లో మీ మీ వార్డుల్లో ఉదయం 8 గంటల లోపు జాతీయ జెండా ఆవిష్కరించి నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాల యానికి రాగలరు. 8:15 నిమిషాలకు నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుంది.

అనంతరం నూజివీడు పట్టణంలో భారీ ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ సెంటర్ , చిన్న గాంధీ బొమ్మ సెంటర్, పెద్ద గాంధీ బొమ్మ సెంటర్లో జాతీయ జెండాను ఆవిష్కరించి నూజివీడు గుర్రం గేటు వద్ద జాతీయ జెండాని ఆవిష్కరణ కార్యక్రమంతో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ముగిస్తుంది..

అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు నూజివీడు ఆర్.ఆర్ పేట లో ఉన్న అన్నా క్యాంటీన్ ని గౌరవ రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి ప్రారంభించడం జరుగుతుంది. కావున నూజివీడు నియోజక వర్గంలోని తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు మహిళలు కార్యకర్తలు అభిమానులు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.


## SHARAT INDUSTRIES LIMITED

**Corporate Identification Number: L05005AP1990PLC011276**

**[This is an Advertisement for information purposes only and not for publication or distribution outside India and is not an Offer Document announcement, All capitalized terms used and not defined herein shall have the meaning assigned to them in the Letter of Offer dated July 04, 2024 [the "Letter of Offer" or the "LOF" filed with BSE Limited ("BSE") and Securities and Exchange Board of India ("SEBI")]**

Our Company was incorporated on May 07, 1990 as a private limited company under the provisions of Companies Act, 1956 with the Registrar of Companies, Vijaywada, Andhra Pradesh in the name and style of 'Sharat Sea Foods Private Limited'. The Company got converted into a Public Limited Company on April 20, 1992 and the name was changed to 'Sharat Sea Foods Limited'. Further, the present name of the Company was changed to Sharat Industries Limited on June 13, 1996 and fresh Certificate of Incorporation was issued by the Registrar of Companies, Vijayawada, Andhra Pradesh. The Corporate Identity Number of our Company is L05005AP1990PLC011276. For further details of Incorporation and Change of Registered Office of our Company, please refer to chapter titled "*General Information*" beginning on page 32 of the Letter of Offer

**Registered Office**: Venkannapalem Village, T. P. Gudur Mandal, Nellore, Andhra Pradesh- 524 002
**Corporate Office**: Flat No. 4, Third Floor, Pallavi Apartments, No. 57/11, Old No. 29/TF4, HDFC Bank Compound, First Main Road, R.A. Puram, Chennai- 600 028
**Tel. No**.: +91 8897628787; **E-mail:** cs@sharatindustries.com; **Website:** www.sharatindustries.com
**Contact Person**: Mr. Balamurugan M, Company Secretary and Compliance Officer
**Corporate Identity Number:** L05005AP1990PLC011276

**PROMOTERS: MR. PRASAD REDDY SABBELLA, MR. SHARAT REDDY SABBELLA, MRS. DEVAKI REDDY SABBELLA, MRS. CHARITA REDDY SABBELLA**

**ISSUE OF 1,55,43,125 PARTLY PAID-UP EQUITY SHARES OF FACE VALUE ₹ 10/- EACH ("RIGHTS EQUITY SHARES") OF OUR COMPANY FOR CASH AT A PRICE OF ₹ 31 PER EQUITY SHARE (INCLUDING A SHARE PREMIUM OF ₹ 21/- PER EQUITY SHARE) (THE "ISSUE PRICE"), AGGREGATING UPTO ₹ 4,818.37 LAKHS* ON A RIGHTS BASIS TO THE EXISTING EQUITY SHAREHOLDERS OF OUR COMPANY IN THE RATIO OF 13 RIGHTS EQUITY SHARE(S) FOR EVERY 20 FULLY PAID-UP EQUITY SHARE(S) HELD BY THE EXISTING EQUITY SHAREHOLDERS ON THE RECORD DATE, THAT IS ON JULY 12, 2024 (THE "ISSUE"). FOR FURTHER DETAILS, PLEASE REFER TO THE CHAPTER TITLED "*TERMS OF THE ISSUE*" ON PAGE 87 OF THE LETTER OF OFFER.**
***Assuming receipt of all call Monies with respect to Right Equity Shares, for further details of Payment Schedule, see "Terms of the Issue-Payment Term" on Page 87 of The Letter of Offer.***

**BASIS OF ALLOTMENT**

The Right Issue Committee of the Board of Directors of Sharat Industries Limited wishes to thank all its members and investors for the overwhelming response to the Company's Rights Issue of Equity Shares, which opened for subscription on Wednesday, July 24, 2024 and closed on Wednesday, August 07, 2024 and the last date for market renunciation of Rights Entitlements was on Thursday, August 01, 2024. Out of the total 2,244 Applications for 3,41,27,634 Equity Shares, 725 Applications for 9,94,370 Equity Shares were rejected due to technical reasons as disclosed in the Letter of Offer. The total number of valid applications received were 1,519 for 3,31,33,264 Equity Shares, which aggregates to 213.17% of the total number of Equity Shares allotted under the Issue. The basis of allotment finalized on Monday, August 12, 2024 in consultation with the Registrar to the Issue and BSE, the Designated Stock Exchange for the Issue, the Company allotted 1,55,43,125 Rights Equity Shares to the successful applicants on Monday, August 12, 2024. In the Issue, no Rights Equity Shares have been kept in abeyance. We hereby confirm that all the valid applications have been considered for Allotment.

**The break-up of application forms received and rejected from the Shareholders and the Renouncees is as under:**

| Category | Gross | | | Less: Rejections/ Partial Amount | | | Valid | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | Applications | Equity Shares | Amount | Applications | Equity Shares | Amount | Applications | Equity Shares | Amount |
| Eligible Equity Shareholders | 1,452 | 3,13,90,015 | 24,32,72,616.25 | 37 | 3,12,642 | 24,22,975.50 | 1,415 | 3,10,77,373 | 24,08,49,640.75 |
| Renounces | 792 | 27,37,619 | 2,12,16,547.25 | 688 | 6,81,728 | 52,83,392.00 | 104 | 20,55,891 | 1,59,33,155.25 |
| **Total** | **2,244** | **3,41,27,634** | **26,44,89,163.50** | **725** | **9,94,370** | **77,06,367.50** | **1,519** | **3,31,33,264** | **25,67,82,796.00** |

**Summary of Allotment in various categories is as under:**

| Category | Number of Equity Shares Allotted - against REs | Number of Equity Shares Allotted - Against valid additional shares | Total Equity Shares Allotted |
|---|---|---|---|
| Eligible Equity Shareholders | 85,77,797 | 68,09,278 | 1,53,87,075 |
| Renouncees | 1,56,050 | Nil | 1,56,050 |
| **Total** | **87,33,847** | **68,09,278** | **1,55,43,125** |

Intimations for Allotment/refund/rejection cases: The dispatch of allotment advice cum refund intimation, as applicable, to the investors has been completed on August 13, 2024. The instructions to SCSBs for unblocking funds in case of ASBA Applications were given on August 12, 2024. The Listing application has filed with BSE on August 12, 2024. The credit of Rights Equity Shares in dematerialized form to respective demat accounts of allottees will be completed on or about August 16, 2024, by NSDL and CSDL respectively. For further details, see "*Terms of the Issue - Allotment Advice or Refund/ Unblocking of ASBA Accounts*" on page 87 of the Letter of Offer. The trading in the Rights Equity Shares issued in the Rights Issue shall commence on BSE upon receipt of trading permission. Trading is expected to commence on or about August 21, 2024. Further, in accordance with SEBI circular bearing reference - SEBI/HO/CFD/DIL2/CIR/P/2020/13 dated January 22, 2020, the request for extinguishment of Rights Entitlements has been sent to NSDL & CDSL on August 06, 2024.

**INVESTORS MAY PLEASE NOTE THAT THE EQUITY SHARES CAN BE TRADED ON THE STOCK EXCHANGES ONLY IN DEMATERIALISED FORM**

**DISCLAIMER CLAUSE OF SEBI:** The Draft Letter of Offer has not been filed with SEBI in terms of SEBI ICDR Regulations as the size of the issue is less than ₹ 5000.00 Lakhs. However, the Letter of Offer has been filed with SEBI.
**DISCLAIMER CLAUSE OF BSE (DESIGNATED STOCK EXCHANGE):** It is to be distinctly understood that the permission given by BSE Limited should not in any way be deemed or construed that the Letter of Offer has been cleared or approved by BSE Limited, nor does it certify the correctness or completeness of any of the contents of the Letter of Offer. The Investors are advised to refer to the Letter of Offer for the full text of the "*Disclaimer Clause of BSE*" on page 81 of Letter of Offer.
Unless otherwise specified, all capitalised terms used herein shall have the same meaning ascribed to such terms in the Letter of Offer.

**REGISTRAR TO THE ISSUE**

**CAMEO CORPORATE SERVICES LIMITED**
**CIN:** U67120TN1998PLC041613
Subramanian Building, 1, Club House Road, Chennai-600002
**Tel No.**: +91 44 4002 0700
**E-Mail Id: priya@cameoindia.com**
**Investor Grievance E-Mail Id:** investor@cameoindia.com
**Website:** www.cameoindia.com
**Contact Person**: Ms. K. Sreepriya
**SEBI Registration No.**: INR000003753

**COMPANY**

**SHARAT INDUSTRIES LIMITED**
**CIN**: L05005AP1990PLC011276
Venkannapalem Village, T. P. Gudur Mandal, Nellore, Andhra Pradesh- 524 002
**Contact person**: Mr. Balamurugan M, Company Secretary and Compliance Officer
**Tel. No.**: +91 8897628787;
**E-mail:** cs@sharatindustries.com
**Website:** www.sharatindustries.com

Investors may contact the Registrar or the Company Secretary and Compliance Officer for any pre issue or post issue related matter. All grievances relating the ASBA process may be addressed the Registrar, with a copy to the SCSBs (in case of ASBA process), giving folio details such as name, address of the Applicant contact numbers), e-mail address of the sole/first holder, folio number or demat account number, number of Rights Equity Shares applied for, amount blocked (in case of ASBA process) ASBA Account number, and the Designated Branch of the SCSBs where the Application Form or the plain paper applications as the case may be, was submitted by the Investors along with a photocopy of the acknowledgement slip (in case of ASBA process) or details on the ASBA process see "*Terms of the Issue*" on page 87 of the Letter of Offer.

**THE LEVEL OF SUBSCRIPTION SHOULD NOT BE TAKEN TO BE INDICATIVE OF EITHER THE MARKET PRICE OF THE EQUITY SHARES OR THE BUSINESS PROSPECTS OF THE COMPANY.**

**For SHARAT INDUSTRIES LIMITED**
**Sd/-**
**Balamurugan M**
**Company Secretary and Compliance Officer**

**Date:** August 14, 2024
**Place:** Nellore

Our Company is proposing, subject to requisite approvals, market conditions and other considerations, to issue Equity Shares on a rights basis and has filed a Letter of Offer with the BSE Limited. The LOF shall be available on the website of BSE at **www.bseindia.com**, the website of Registrar at **https://rights.cameoindia.com/sharat/** and the website of the Company at **www.sharatindustries.com** Investors should note that investment in equity shares involve a degree of risk and for details relating to the same, please see the section entitled "*Risk Factors*" beginning on page 18 of the LOF. This announcement has been prepared for publication in India and may not be released in the United States. The announcement does not constitute an offer of Equity Shares for sale in any jurisdiction, including the United States and any Equity Shares described in this announcement may not be offered or sold in the United States.

# అన్నదాత సుఖీభవ



**అమరావతి, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక) :** ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ మరియు రమేష్ హాస్పిటల్ మద్దిపాటి సీతారామ మోహనరావు తను పుట్టి పెరిగిన ఏలూరు జిల్లా దెందులూరు గ్రామంలో మద్దిపాటి లక్ష్మీనారాయణ చౌదరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 3 ఎకరాలలో నిర్మించిన సువిశాలమైన ఆధునిక బేస్ కిచెన్, కిచెన్ ఎక్విప్‌మెంట్ మరియు మూడు ట్రాన్స్‌పోర్ట్ వాహనాలను అన్న క్యాంటీన్ ద్వారా ఏలూరు జిల్లాలో 11 సెంటర్లకు అక్షయ పాత్ర ద్వారా అల్పాహారం, మధ్యాహ్న మరియు సాయంత్ర భోజనాలను ప్రజలకు అందించటానికి సౌకర్యాలను ఉచితంగా అందించటానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి సంసిద్ధత వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి పి.నారాయణ పవిత్రమైన అన్న క్యాంటీన్ క్రతువులో భాగమైనందుకు మద్దిపాటి సీతారామ మోహనరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మెంబర్ ఎం. సి.దాస్,మేనేజర్ చావా శివ పాల్గొన్నారు.

# డ్రైవింగ్ సర్టిఫికెట్లు అందజేసిన ఎంపీ కేశినేని చిన్ని

**విజయవాడ ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక) :** లాజిస్టిక్స్ రంగంలో పెనుమార్పులు రాబోతున్నాయని, ఉపాధి కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. బుధవారం సాయంత్రం కృష్ణాజిల్లా అంపాపురంలో కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటరులో 32 రోజులపాటు హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న 1072, 1073 బ్యాచ్ ల ట్రైనీలకు, రక్తదాతలకు ఆయన సర్టిఫికెట్లు అందచేసిన అనంతరం మాట్లాడుతూ మౌలిక వసతులు లేని డ్రైవింగ్ స్కూళ్ల కట్టడికి చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవర్ల వృత్తి గౌరవప్రదంగా మారిందన్నారు.సభకు అధ్యక్షత వహించిన అధ్యక్షులు నాగుమోతు రాజా మాట్లాడుతూ తమ డ్రైవింగ్ స్కూలులో జులై 1 నుండి హెవీ వెహికల్ డ్రైవర్లకు ఒకరోజు రిఫ్రెషర్ ట్రైనింగ్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం ప్రారంభించామని, వచ్చే మార్చి 31 వరకు ఈ ఉచిత రిఫ్రెషర్ శిక్షణ తరగతులు




కొనసాగుతాయన్నారు.ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి. ఈశ్వరరావు మాట్లాడుతూ రహదారి భద్రత లక్ష్యంగా 1993లోనే గూడవల్లిలో డ్రైవింగ్ స్కూలు ఏర్పాటు చేశామన్నారు. కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షులు కోనేరు వెంకటరమేష్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో వేగనియంత్రణ పాటించాలని సూచించారు. కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు కె.వి.రామారావు మాట్లాడుతూ సంఘసభ్యులకే కాకుండా అన్ని వర్గాలకీ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు విస్తరించాయన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా లారీయాజమానుల సంఘం ఉపాధ్యక్షులు కె.వి.ఎస్.చలపతిరావు, కె.సత్యనారాయణ రాజు, ప్రధానకార్యదర్శి అల్లాడ వీరవెంకట సత్యనారాయణ, కార్యదర్శులు రావి శరత్ బాబు, చెన్నుపాటి వినయ్, కోశాధికారి పొట్లూరి చంద్రశేఖరరావు, మాజీ ప్రధాన కార్యదర్శి చెన్నుపాటి వజీర్, కృష్ణా డిస్ట్రిక్ట్ ట్రైలర్స్ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి సూరపనేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సరికొత్త టీజర్ లో నీటిని చీల్చుకుంటూ ప్రయాణించే సామర్థ్యాలను ప్రదర్శించిన

# సాటిలేని భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ విండ్సర్

**విజయవాడ ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక) :** జేఎస్డబ్ల్యూ మోటార్ ఇండియా తమ రాబోయే వాహనం మరియు భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ [CUV] - MG విండ్సర్ యొక్క కొత్త టీజర్ ను విడుదల చేసింది. వాహనం నీటిని చీల్చుకుంటూ ప్రయాణించగలిగే సామర్థ్యాలను ఇది చూపించింది. ఈ సరికొత్త టీజర్ విండ్సర్ ఇంజనీరింగ్ శ్రేష్టత మరియు భారతదేశపు రోడ్ల పరిస్థితులకు అనుకూలత, విభిన్నమైన భూ ప్రాంతాల కోసం ఇంటిలిజెంట్‌గా దాని స్థానాన్ని సూచించింది. వర్షాకాలంలో భారతదేశంలో కారు డ్రైవర్లు ఎదుర్కొనే సాధారణ సమస్య వంటి సమస్యాత్మకమైన భూభాగాల్లో టీజర్ విండ్సర్ ఆత్మవిశ్వాసంతో ప్రయాణిస్తుంది. ఎంతో సూక్ష్మంగా రూపొందించబడిన డిజైన్ తో, విండ్సర్ సులభంగా నీటి లోతులను నిర్వహిస్తుంది. ఈ సామర్థ్యం వాహనం యొక్క పెరిగిన గ్రౌండ్ క్లియరెన్స్‌తో మరియు భంగిమతో సాధ్యమవుతుంది, అత్యంత సవాలుతో కూడిన భూభాగాల్లో కూడా సాఫీ మరియు సురక్షితమైన డ్రైవ్ ను నిర్ధారిస్తుంది. ఈ టీజర్ విభాగంలో తొలిసారి సమర్పించిన ఏరో-లౌంజ్ సీట్ల యొక్క ఇటీవలి వెల్లడింపు తరువాత విడుదలైంది. ఇది ఇప్పటికే విభాగంలో సౌకర్యం మరియు విలాసాల కోసం కొత్త ప్రామాణాలను ఏర్పాటు




చేసింది. ఈ ఆధునిక ఫీచర్స్ కలయిక విండ్సర్ ను భారతదేశపు వినియోగదారుల కోసం విండ్సర్ ను ఒక ప్రత్యేకమైన ఎంపికగా చేసింది, పనితీరు మరియు ఆచరణీతయలపై ఎలాంటి రాజీ లేకుండా ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని కోరుకుంది. తెలివైన దిగ్గజపు ఆర్కిటెక్చరల్ మాస్టర్ పీస్ మరియు రాచటీవి వారసత్వం-విండ్సర్ కోట యొక్క చిహ్నంతో ప్రేరేపించబడింది. అలాంటి దిగ్గజపు కోట, విండ్సర్ కళాత్మకమైన పనితనం, శ్రేష్టత మరియు రాచఠీవికి నిబద్ధతలను ప్రదర్శిస్తుంది. ప్రతి వివరానికి చూపించబడిన శ్రద్ధ ప్రపంచంలోనే ఈ అతి ఎక్కువగా ఆక్రమించబడిన కోటకు మరొక హాల్ మార్క్ గా నిలిచింది. M G విండ్సర్ ఈ శ్రేష్టతను ప్రతిబింబిస్తోంది. విండ్సర్ కోటలో ఉంచిన అదే స్థాయి ఆధిక్యత మరియు విలాసాన్ని చూపించేలా కారులో ప్రతి అంశం ఖచ్చితంగా రూపొందించబడిందని నిర్ధారిస్తుంది. భారతదేశపు రహదారులు అభివృద్ధి చెందడం కొనసాగుతున్నందున, MG ల కోసం ఆవశ్యకత అభివృద్ధిపరంగా సంబంధితంగా మారింది. లు ఏరోడైనమిక్ డిజైన్ మరియు విశాలమైన ఇంటీరియర్స్ యొక్క పరిపూర్ణమైన మిశ్రమం అందిస్తున్నాయి, రద్దీగా ఉండే పట్టణ రోడ్లు మరియు చిన్న పట్టణాలలో ఇరుకుగా ఉండే ప్రదేశాల్లో ప్రయాణించడానికి వాటిని ఉత్తమమైన వాటిగా చేసాయి. వాటి విలక్షణత మరియు మరియు అనుసరణీయత వలన,లు రోజూ ప్రయాణించడానికి లేదా వారాంతాల్లో విహారాలకు కుటుంబాలు ప్రయాణించడాన్ని నిర్ధారిస్తాయి. వాటి అత్యధిక గ్రౌండ్ క్లియరెన్స్ స్పీడ్ బంప్స్, గుంతలు, సమానంగా లేని ఉపరితలాలు పై మెరుగ్గా ప్రయాణించడానికి అనుమతి ఇస్తుంది, సాఫీ మరియు మరింత సౌకర్యవంతమైన డ్రైవ్ ను కేటాయిస్తుంది.

# గాయనీ గాయకులు సువర్ణావకాశం..

## జీ తెలుగు సరిగమప సీజన్ 16 : ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ ఆడిషన్స్

**అమరావతి, 14 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** సరిగమప నిర్వహించిన 15 సీజన్లలో ఎంతో మంది గాయనీగాయకులు ప్రేక్షకులకు పరిచయం చేసింది జీ తెలుగు. విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చూసుకున్న జీ తెలుగు 'సరిగమప సీజన్ 16- ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్'ను ప్రారంభించడానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా ఆడిషన్స్ నిర్వహిస్తోంది. ప్రతిభావంతులైన గాయనీగాయకులు ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకునే అవకాశం అందిస్తోంది. ప్రతిభను ప్రోత్సహిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీసేందుకు ఈ శని, ఆది, సోమవారాల్లో మన నెల్లూరు, తిరుపతి, కర్నూల్లో ఆడిషన్స్ నిర్వహిస్తోంది. 15-30 సంవత్సరాల వయస్సు గల గాయనీ గాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను నిరూపించుకోవచ్చు. సరిగమప సీజన్ 16 ఆడిషన్స్ ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతాయి. నెల్లూరులో ఆగస్ట్ 17న హొటల్ యశ్ పార్క్, శోధన్ నగర్, ఆర్టీసీ బస్టాండ్ పక్కన, ఆగస్టు 18న తిరుపతిలోని రేస్ ఇన్స్టిట్యూట్, కల్యాణ్ జ్యుయెలరీ వెనుక, బాలాజీ కాలనీ, ఆగస్టు 19న కర్నూల్లోని సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ కాలేజీ, సుంకేశుల రోడ్ నందు ఆడిషన్స్ జరగనున్నాయి. వివరాల కోసం 9154670067 నెంబర్ను సంప్రదించవచ్చు. ఆసక్తి గలవారు జీ తెలుగు అందిస్తున్న ఈ గోల్డెన్ ఛాన్స్ మిస్ కావద్దు!అంతేకాదు ఔత్సాహికులు ఆగస్ట్ 30 వరకు డిజిటల్ ఆడిషన్స్ ద్వారా కూడా ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవచ్చు. పాట పాడిన తమ వీడియోలను 9154670067 నెంబర్‌కు వాట్సాప్ లేదా ztsaregamapa@zee.com ఇమెయిల్ ద్వారా పంపవచ్చు. ఇంకెందుకు ఆలస్యం జీ తెలుగు 'సరిగమప సీజన్ 16 - ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్' టైటిల్ కోసం మీరూ పోటీలో పాల్గొనండి!




# నగరంలో పీబీ పార్ట్‌నర్స్ న్యూ ఎక్స్‌పీరియన్స్ సెంటర్

**విజయవాడ ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక) :** పాలసీబజార్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ క్రింద ఉన్న బ్రాండ్, పీబీ పార్ట్‌నర్స్, దాని పీఓఎస్‌పీ మోడల్ ద్వారా ముఖ్యంగా పట్టణాలు, చిన్న నగరాల్లో బీమా సౌలభ్యాన్ని విస్తరించేందుకు కట్టుబడి ఉంది. విస్తృతమైన ఏజెంట్ భాగస్వామి శిక్షణ, అత్యాధునిక సాంకేతికతపై దృష్టి సారించి, పీబీ పార్ట్‌నర్స్ మంచి భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తోంది. ఈ లక్ష్యానికి అనుగుణంగా, పీబి పార్ట్‌నర్స్ ఇటీవల నగరంలో కొత్త ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఏజెంట్ భాగస్వామి ఎంగేజ్‌మెంట్, అప్-స్కిల్‌మెంట్ పట్ల పీబీ పార్ట్‌నర్స్ కొనసాగిస్తున్న నిబద్ధతను కలిగి ఉంటాయి. ఏజెంట్ భాగస్వాములు, వ్యాపార నాయకుల మధ్య సహకారాన్ని పెంపొందించడంలో ఇవి కీలకమైనవి.



# కాకినాడ హైగ్గీ రెస్టారెంట్‌కు అవార్డు



**కాకినాడ, 14 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** మహిళా పారిశ్రామికవేత్తలను గుర్తించి, వారికి మద్దతునిచ్చే స్విగ్గీ 'షీ ద చేంజ్' కార్యక్రమంలో భాగంగా 'హైగ్గీ మల్టీ క్యూసిన్ రెస్టారెంట్'కి ప్రతిభా పురస్కారం దక్కింది.ఈ మేరకు మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆర్థిక కార్పొరేట్ వ్యవహారా మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా కాకినాడ హైగ్గీ రెస్టారెంట్ అధినేత కాకిలేటి పల్లవి ప్రతిభా పురస్కార ధ్రువ పత్రం అందజేశారు. అసాధారణమైన నాయకత్వం నాణ్యత పట్ల నిబద్ధత ఆమెకు ఈ ప్రతిష్టాత్మక గుర్తింపును తెచ్చిపెట్టిందనీ స్విగ్గీలో నేషనల్ బిజినెస్ హెడ్ సిద్ధార్థ్ భకూ చెప్పారు. మహిళల నేతృత్వంలోని వ్యాపారాలకు మద్దతు ఇవ్వడానికి ఆసక్తి ఉన్నవారికి ఈ రంగంలోకి రావడానికి ఇది తోడ్పడుతుందన్నారు. అక్టోబర్ 2019లో స్థాపించబడిన హైగ్గీ బిర్యానీ చైనీస్ వంటకాల నుండి ప్రామాణికమైన దక్షిణ భారత ఇష్టమైన వాటి వరకు విభిన్నమైన మెను ద్వారా అంకితమైన కస్టమర్ బేస్‌ను సంపాదించుకుందన్నారు. భారతదేశం యొక్క అగ్రగామి ఆన్ డిమాండ్ సౌకర్యవంతమైన ప్లాట్‌ఫారమ్ అయిన స్విగ్గీతో భాగస్వామ్యం ఉపయుక్తమవుతుందని పల్లవి సందర్భంగా తెలిపారు. లాక్‌డౌన్ తర్వాత, కస్టమర్ ప్రాధాన్యతలు మార్కెట్ సంభావ్యత గురించి మరింత తెలుసుకునే అవకాశం ఏర్పడిందని చెప్పారు.



## సామ్‌సంగ్ 'సాల్వ్ ఫర్ టుమారో' టాప్-20

## సెమీ ఫైనలిస్ట్‌లో వైజాగ్ హమారా ల్యాబ్స్ బృందం

**విజయవాడ ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక) :** సామ్‌సంగ్ 'సాల్వ్ ఫర్ టుమారో' టాప్-20 సెమీ ఫైనలిస్ట్‌లో వైజాగ్ కు చెందిన హమారా ల్యాబ్స్ బృందం షార్ట్‌లిస్ట్ లో నిలిచింది. సామ్‌సంగ్ ఇండియా తన ఫ్లాగ్‌షిప్ సీఎస్ఆర్ కార్యక్రమం ప్రోగ్రామ్ 'సాల్వ్ ఫర్ టుమారో' 2024 కోసం టాప్ 20 టీమ్‌ల జాతీయ షార్ట్‌లిస్ట్‌ను ప్రకటించింది. దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన వ్యక్తులు సెమీ ఫైనలిస్ట్ లలో ఉన్నారు. ఈ కార్యక్రమం 3వ ఎడిషన్‌లో, విద్యార్థులు తమ ఆలోచనలను కమ్యూనిటీ, ఇన్‌క్లూజన్, పర్యావరణం, సుస్థిరత అనే రెండు అంశాల క్రింద సమర్పించారు. దేశంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను పెంచే స్థానిక ప్రతిభావంతుల ప్రయాణాన్ని చూసేందుకు తాము సంతోషిస్తున్నామని ఐఐటీ (ఢిల్లీ) ఎఫ్ఐటీటీ ఎండీ ప్రొఫెసర్ ప్రీతి రంజన్ పాండా పేర్కొన్నారు.




# ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ జెండా

## వాడవాడలా హర్ ఘర్ తిరంగా ర్యాలీలు

## స్వాతంత్ర్య సమరయోధులకు సత్కారం

## జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

## పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక) :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలందరూ ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ పతాకను ఎగురవేయాలని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపు నిచ్చారు. హర్ ఘర్ తిరంగ' కార్యక్రమం విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం వివిధ శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు, జాతీయ జెండా ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. ప్రజలలో చైతన్యాన్ని కలిగించేందుకు ఊరూ వాడా హర్ ఘర్ తిరంగా ర్యాలీలను నిర్వహించుటలో వివిధ శాఖల అధికారులు కీలక భూమిక పోషించాలని కలెక్టర్ ఆదేశించారు. గురువారం నాస్తి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించు కోవాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజల్లో దేశభక్తి పొందించే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జాతీయ జెండాతో ఉన్న సెల్ఫీ ఫోటోలను,వీడియోలను గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా https://hargartiranga.comలో అప్ లోడ్ చేయాలని చదలవాడ నాగారాణి తెలిపారు.



# నవ్విపోదురుగాక!

## వైసీపీ టీమ్‌కు బాలకోటయ్య చురక

**విజయవాడ ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక) :** విజయవాడలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనే తాటికాయంత అక్షరాల పేరును తొలగించిన సంఘటనపై వైకాపా నాయకుల బృందం ఢిల్లీలోని జాతీయ ఎస్సీ కమీషన్ కు ఫిర్యాదు చేసేందుకు వెళ్ళటం నవ్విపోదురుగాక! నాకేటి సిగ్గు .... అన్నట్లుగా ఉందని, ఇలాంటి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే చర్యల పట్ల దళిత సామాజం సిగ్గు పడుతున్నట్లు అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఇటీవల విజయవాడలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన జగన్ మోహన్ రెడ్డి పేరును కొందరు అంబేద్కరిస్టులు తొలగించిన సంగతి తెలిసిందే. ఈ చిన్న సంఘటనను పురస్కరించుకుని వైసిపి ఎంపీ గురుమూర్తి, మాజీ మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, మాజీ ఎంపి నందిగామ సురేష్, ఎమ్మెల్సీ మొండి తోక అరుణ్, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారంటూ ఫిర్యాదు చేయటాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విదేశీ విద్యకు జగన్నన్న పేరు పెట్టుకున్నప్పుడు, రాష్ట్రంలో డాక్టర్ సుధాకర్, డాక్టర్ అచ్చెన్న, డ్రైవర్ సుబ్రహ్మణ్యం పై జరిగిన హత్యలు, దళిత మహిళలపై అత్యాచారాలపై ఏ ఒక్క రోజూ నోరు విప్పేందుకు మనసు రాని వైకాపా దళిత నాయకులు జగన్నన్న కోసం గుండెలు బాదు కోవటం అంబేద్కర్ ను అవమానించటమే అన్నారు. పాలకులకు ఇలాంటి ఊడిగం చేయటం వల్లనే ఇతర సామాజిక కులాల ముందు ఎస్సీ, ఎస్టీలు నగుబాటు అవుతున్నారని చెప్పారు. ఒకవైపు దళితుల్లో ఐక్యతను, దాష్టీకాలపై ఎదిరించే చైతన్యాన్ని తెచ్చేందుకు మాలాంటి వాళ్ళు కృషి చేస్తుంటే, పదవుల కోసం నాయకులకు భజన చేయటం, డూడూ బసవన్నల్లా తలలు ఊపటం నీచమైన పనిగా అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాళ్ళు పట్టుకునే పనికి స్వస్తి పలికి, చేతనైతే దళితులకు సేవ చేయాలని, లేకపోతే రాజకీయాల నుంచి తప్పు కోవాలని బాలకోటయ్య వైసీపీ నాయకులకు హితవు పలికారు.

## అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, ఏఐల పరిచయం, ఐటీఐలను

# పునఃరూపకల్పనలో సహాయపడతాయి



**అమరావతి, 14 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ భారత దేశం యొక్క వృత్తిపరమైన శిక్షణా రంగాన్ని విప్లవాత్మకంగా మార్చడా నికి కార్యక్రమాలను ప్రారంభించడం గర్వంగా ఉందనీ సంస్థ ప్రతినిదులు ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ లో భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ రాష్ట్ర మంత్రి గౌరవనీయులైన రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యతలు) జయంత్ మాట్లాడుతూ అన్ని ఐటీఐలు, ఎన్ ఎస్ టి ఐలలో మైక్రోసాఫ్ట్ యొక్క ఏఐ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ ప్రోగ్రామ్ 10,000 కంటే ఎక్కువ మంది అభ్యర్థులను లక్ష్యంగా చేసుకుందన్నారు. దాదాపు 15 ఎన్ఎస్టిఐ లలో ప్రోగ్రామింగ్ అసిస్టెంట్' కోర్సును ప్రవేశపెట్టడానికి మద్దతు ఇవ్వడం ప్రధాన అంశమన్నారు.ఈ శిక్షణ మన దేశంలోని ప్రతి మూలకు చేరుతుందని నిర్ధారించుకోవడానికి, మైక్రోసాఫ్ట్ 2024 అకడమిక్ సెషన్‌తో ప్రారంభమయ్యే 15 నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లలో క్రాఫ్ట్స్‌మెన్ ట్రైనింగ్ స్కీమ్ కింద ఏఐ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్' కోర్సు యొక్క రోల్ అవుట్‌కు మద్దతు ఇస్తుందన్నారు.మైక్రోసాఫ్ట్‌తో మా భాగస్వామ్యం కేవలం ఒక సహకారం మాత్రమే కాదు - ఇది భారతదేశ వృత్తి విద్యా వ్యవస్థ కేవలం కాలానికి అనుగుణంగా లేదు, కానీ వేగాన్ని నిర్దేశిస్తోందని ధైర్యమైన ప్రకటన, "అని జయంత్ చౌదరి అన్నారు. మైక్రోసాఫ్ట్ ఇండియా మరియు దక్షిణాసియా ప్రెసిడెంట్ శ్రీ పునీత్ చందోక్ మాట్లాడుతూ "మైక్రోసాఫ్ట్ మరియు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ మధ్య ఐదేళ్లపాటు విజయవంతమైన భాగస్వామ్యాన్ని జరుపుకుంటున్న సందర్భంగా, భారతదేశ యువతను క్లిష్టమైన డిజిటల్ నైపుణ్యాలతో సాధికారత కల్పించేందుకు మేము కట్టుబడి ఉన్నామఎన్నారు.

# బాదం మంచితనంతో తోబుట్టువుల బంధాన్ని వేడుక చేసుకోండి

**విజయవాడ ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక) :** పండుగ సీజన్ ప్రారంభాన్ని రక్షా బంధన్ సూచిస్తుంది. తమ సోదరుల ఆరోగ్యం, దీర్ఘాయువు కోసం తోబుట్టువులు ప్రార్థిస్తే.. తమ సోదరీ మణులను ఆదుకుంటామని, వారికి రక్షణ కల్పిస్తామని సోదరులు ప్రతిజ్ఞ చేస్తారు. ఈ హృదయపూర్వక నిబద్ధతను గౌరవించడానికి, రోజువారీ ఆహారంలో బాదం వంటి పోషకమైన ఆహారాలను చేర్చడం ద్వారా ఈ రక్షా బంధన్‌ను మరింత అర్థవంతం చేసుకోవచ్చు. రక్షా బంధన్‌ను ఎలా జరుపుకుంటానని బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ వెల్లడిస్తూ, "రక్షాబంధన్ నాకు, నా కుటుంబానికి ప్రత్యేకమైన రోజు. నేను ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేకమైన డెజర్ట్, గ్రిల్డ్ బాదం బర్ఫీని తయారు చేస్తాను. ఇది రుచికరమైనది మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైనది కూడా" అని అన్నారు. బాదం పప్పులు రుచికరమైనవి మాత్రమే కాకుండా అధిక పోషకమైనవి కూడా అని, బాదంపప్పులో విటమిన్ ఇ, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉన్నాయని పలువురు నిపుణులు తెలియజేస్తున్నారు.



# మనం దానం చేసే ప్రతి రక్తపుబొట్టు మరో ప్రాణాన్ని నిలబెడుతుంది

### -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**మైలవరం, ఆగస్టు 14: (ఆంధ్రపత్రిక):** మనం దానం చేసే ప్రతి రక్తపుబొట్టు మరో ప్రాణాన్ని నిలబెడుతుందని మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరం పట్టణంలో గురిజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కోడూరు మనోజ్ కుమార్ (కన్నా) ఆధ్వర్యంలో మైలవరం లయన్స్ క్లబ్ అనుబంధంతో వెంకటేశ్వర స్వామి కల్యా ణ మండపంలో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

ఈ శిబిరానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో దేవత మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. దివంగత నేత అన్న ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. లయన్ ఎస్.వి.ఎన్ నివృతరావు, జనసేన మైలవరం నియోజకవర్గ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ గురిజాల లక్ష్మయ్య సేవలను స్మరించారు. రక్తదాన శిబిరం నిర్వాహకులు కోడూరు మనోజ్ కుమార్ (కన్నా)ని, రక్తదాతలను అభినందించారు. రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లేనన్నారు. అత్యవసర సమయాల్లో రక్తం లభించక చాలా మంది మరణిస్తున్నారని ఆవేదన చెందారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చన్నారు. తరచుగా బ్లడ్ ఇవ్వడం కొత్త రక్త కణాల పెరుగుదలను ప్రోత్సహిస్తుందన్నారు. రక్త ప్రసరణతో పాటు సాధారణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. రక్తదానం చేయడం సురక్షితం, కాబట్టి అందరూ చైతన్య వంతులై రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

మైలవరం ప్రభుత్వ ఆసుపత్రిని గతంలోనే అభివృద్ధి చేసి, 50 పడకలకు పెంచినట్లు పేర్కొన్నారు.

ఇక్కడ కావాల్సిన కొన్ని పరికరాలు, సౌకర్యాలకు కూడా లయన్స్ క్లబ్ ప్రతినిధులు సహకరించాలన్నారు. రోగులకు విస్తృత స్థాయిలో సేవలు అందించాలన్నారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైలవరంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**మైలవరం, ఆగస్టు 14: (ఆంధ్రపత్రిక):** మైలవరంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని బుధవారం ఘనంగా నిర్వహించారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు జాతీయ జెండాలు చేతబట్టుకుని ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కోరారు. స్థానిక మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గుణం లేని వాడే కులం గురించి మాట్లాడతాడు..

### అందితే జుట్టు, అందకపోతే కాళ్ళు పట్టుకోవడం జోగి నైజం - సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు

### -మాజీ మంత్రి జోగి రమేష్ పై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఘాటు వ్యాఖ్యలు



**మైలవరం, ఆగస్టు 14: (ఆంధ్రపత్రిక):** గుణం లేని వాడే కులం గురించి మాట్లాడతాడని, అందితే జుట్టు, అందకపోతే కాళ్ళు పట్టుకోవడం జోగి రమేష్ నైజమని మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ విమర్శించారు. మైలవరంలో రక్తదాన శిబిరం ప్రారంభోత్సవం సందర్భంగా మాజీమంత్రి జోగి రమేష్ పై ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. దాడులు, ప్రతిదాడులు తమ సంస్కృతి కాదన్నారు. అందరూ చట్ట ప్రకారం నడుచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తమకు దిశా నిర్దేశం చేశారన్నారు. జోగి రమేష్ కుమారుడు రాజీవ్ అరెస్టుతో కుల రాజకీయాలు చేస్తున్నారన్నారు. జోగి రమేష్ అమెరికాలో ఉన్న తన కుమారుడిని అధికారంలోకి రాగానే ఎందుకు పిలిపించాడన్నారు. ఇద్దరూ తోడుదొంగల్లా కలసి దోచుకోవడానికి పిలిపించావా? అని ప్రశ్నించారు. కావాలని సి.ఐ.డి అటాచ్ మెంట్లో ఉన్న అగ్రిగోల్డ్ భూములను కొనుగోలు చేసి సర్వే నెంబరు మార్చి వేరే వాళ్లకు విక్రయించి కోట్లాది రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. సాటి గౌడ కులస్తుడికి ఉద్యోగం ఇప్పించడానికి రూ.7లక్షలు తీసుకున్నాడన్నారు. దీనికి మాజీ ఏ.ఎం.సి చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు గారే సాక్ష్యమన్నారు. మైలవరం నియోజకవర్గంలో సబ్ స్టేషన్లలో 5 షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పించి రూ.35లక్షలు వసూలు చేశాడన్నారు. ఇప్పటికే ఒకరికి రూ.7లక్షలను తిరిగి చెల్లించారన్నారు. మరో రూ.28 లక్షలు కూడా కట్టడానికి సిద్ధంగా ఉండాలని జోగికి సూచించారు. బీసీ కార్డును వాడుకుంటూ బీసీలనే దోచుకున్న వ్యక్తి జోగి రమేష్ అని ఆరోపించారు. జోగి నైజం మైలవరం నియోజకవర్గంలో గౌడ సోదరులందరికీ తెలుసన్నారు. పెడన, పెనమలూరు నియోజకవర్గంలో ఎవ్వరిని ప్రశ్నించినా అతని నిజస్వరూపం బయటపడుతుందన్నారు. దొంగలముఠాగా ఏర్పడి అతను, అతని కుమారుడు చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తాయన్నారు. ధర్మంగా పని చేస్తే ఏమీ కాదన్నారు. అధర్మం ఉంటే చట్టం చూస్తూ ఊరుకోదన్నారు. నేను గెలిచిన తర్వాత సీఎం చంద్రబాబునాయుడు ఇంటిపై దాడికి పాల్పడిన జోగి ఇంటిపై దాడి చేస్తామని తమ పార్టీ నాయకులు అడిగినా వద్దని చెప్పానన్నారు. ఏదైనా సరే చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను తెలుగుదేశం పార్టీ మహాకూటమి ఎన్డీఏ ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, గౌరవ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. రేపు అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామని, దశలవారీగా అన్ని హామీలు నెరవేరుస్తామని వెల్లడించారు. ఇప్పటికే పెంచిన పింఛన్ సొమ్ము రూ.7 వేలు మొదటి నెలలోనే ఇచ్చామని అన్నారు. తర్వాత రూ.4 వేలు చొప్పున ఇస్తున్నట్లు వెల్లడించారు.

## రోటరీ ఆధ్వర్యంలో రక్త దానం



**అద్దంకి ఆగస్టు 14(ఆంధ్రపత్రిక):** రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో రక్త హీనతతో బాధ పడుతున్న నర్రావారిపాలెం నివాసి చాటకొండ మధుసూదనరావు కి రక్తం దానం చేయడం జరిగింది రక్తం అత్యవసరమని డాక్టర్ చెప్పగా రోగి బంధువులు రోటరీ క్లబ్ కార్యదర్శి మురళీ సుధాకరరావుని సంప్రదించగా వారి ప్రోత్సాహంతో మేదరమెట్ల గ్రామానికి చెందిన దేవరకొండ రాజా ఓ పాజిటివ్ రక్తం దానం చేశారు.

ఈకార్యక్రమాన్ని ఉద్దే శించి రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ అన్న దానం రక్తదానం అనేవి చాలా ముఖ్యమైనవి రక్తదానం అనేది మనిషి ప్రాణాలను కాపాడుతుందన్నారు సమాజంలో అవసరమైన రోగికి రక్తదానం చేయడానికి అందరూ ముందుకు రావా లని పిలుపునిచ్చారు .

ఈ సందర్భంగా రక్తదానం చేసిన రాజాని అభినందించారు ఈ కార్యక్రమంలో మురళీ సుధాకరరావు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో తెలుగు వారికి దక్కిన గౌరవం



**బల్లికురవ ,ఆగస్టు 14(ఆంధ్రపత్రిక):** ఆగస్టు 15వ ఢిల్లీలో జాతీ యస్థాయిలో జరిగే స్వాతంత్ర దినో త్సవ వేడుకలకు బల్లికు రవ మండలం కొత్త మల్లాయ పాలెం గ్రామం కి చెం దిన అంగన్వాడి టీచర్ జి. నాగమణికి ఆహ్వానం అందిందని అధికారులు తెలియజేశారు. ఈ వేడుకలకు ఆహ్వానం రావడం చాలా ఆనందంగా ఉందని తెలియపరిచారు. సంతమాగులూరు ఐసిడిసి ప్రాజెక్టుకు చెందిన నాగమణి ప్రత్యేక అధికారిగా హాజరుకానున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి మరో ముగ్గురు అంగ న్వాడీలు ఎంపిక అయ్యారనీ రాష్ట్రవ్యాప్త ంగా ఐదుగురు అంగ న్వాడీ టీచర్లకు వేడుకల్లో పాల్గొనాలని ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. విధుల్లో తమ వంతు విశేష కృషి చేస్తున్నందంతో ప్రభు త్వం గుర్తించి తమకు ఈ అవకాశం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిసి ప్రాజెక్టు సీడీపీఓ సుధా, అంగన్వాడి సిబ్బంది మరియు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

## బిల్లు లేకుండా విత్తనాలు కొనొద్దు



**సంతమాగులూరు ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** మండలం లోని రైతు సోదరులందరికీ మండల ఏవో లావణ్య బుధవారం బిల్లు లేకుండా విత్తనాలు కొనొద్దని విజ్ఞప్తి చేశారు. మండలంలోని రైతులు గుర్తింపు పొందిన డీలర్ వద్దనే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలని చెప్పారు. బిల్లు లేకుండా ఎవరూ విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి మోసపోవద్దని, మండల పరిధిలోని పొలాల్లో సాగు చేసిన ఖరీఫ్ సీజన్ కు ఈ క్రాప్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.

### కాగిత కృష్ణ ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా

## కలిసిన ముత్యాల మురళి



**బంటుమిల్లి ,ఆగస్టు 14, (ఆంధ్రపత్రిక):** ఇటీవల పెద్ద తుమ్మిడి జడ్పీహెచ్ హై స్కూల్ నూతన విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికైన ముత్యాల మురళి పెడన నియోజకవర్గం శాసనసభ్యులు ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యాల మురళి, కృష్ణ ప్రసాద్ ని శాలువాతో సత్కరించడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చిన కాగిత కృష్ణ ప్రసాద్. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### పెడన పురపాలక సంఘం ఆధ్వర్యంలో

## హర్ ఘర్ తిరంగ్



**పెడన,ఆగస్టు 14, (ఆంధ్రపత్రిక):** పెడన పురపాలక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ జెండాలతో హర్ ఘర్ తిరంగ్ నినాదంతో స్థానిక శ్రీ విజయానంద డిగ్రీ కళాశాల విద్యార్థులచే గూడూరు రోడ్డు రైల్వే గేటు సమీపంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో విజయానంద డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు పురపాలక సంఘ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## జాతీయ జెండాలను పట్టుకొని ప్రదర్శన నిర్వహిస్తున్న అధికారులు

### ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి



**ఎ.కొండూరు, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** మండలంలోని చీమల పాడు గ్రామంలో సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎస్ ఓ బి. గోపీచంద్,( జె డి ఏ హెచ్) ఎంపీడీవో కేవీస్ రవికాంత్, ఎంఈఓ 2 ఈఎల్ సి.కేశవరావు, ఈవో పి ఆర్ఆర్ డి శ్రీకృష్ణ పరమాత్మ, హై స్కూల్ హెచ్ఎం జి.స్వర్ణ కుమార్, ఎంపీటీసీ కోలా నాగమణి నరసింహారావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమం నిర్వహించారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలనే ఉద్దేశంతో జాతీయ జెండాలు పట్టుకుని గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

### జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు

## న్యాయ విజ్ఞాన సదస్సు



**జగ్గయ్యపేట, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** మండల లీగల్ సర్వీస్ అథారిటీ జగ్గయ్యపేట వారి ఆధ్వర్యంలో హైకోర్టు వారి ఉత్తర్వులు మేరకు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమమునకు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు చైర్మన్ మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ జగ్గయ్యపేట శ్రీమతి యం. శోబారాణి గారు మాట్లాడుతూ వితంతుల పెన్షన్, ఫంక్షన్ తీసుకోవడంలో ఎటువంటి ఇబ్బంది కలిగిన లీగల్ సర్వీసెస్ ని వినియోగించవలసినదిగా లీగల్ సర్వీసెస్ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని మీకు వితంతు ఫంక్షన్ రాణి ఎడల లీగల్ సర్వీసెస్ జగ్గయ్యపేట వారిని సంప్రదిస్తే వారు సంబంధిత డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేసినారు.

వారికి లీగల్ సర్వీసెస్ ద్వారా తగు రక్షణ మరియు సేవా కార్యక్రమాలు చేపట్టగలవారమని ఈ జగ్గయ్యపేట నందు ఎవరికైనా మహిళలకు వృద్ధులకు ఎటువంటి సహాయ సహ కారాలు అందించాలన్న లీగల్ సర్వీసెస్ ముందంజలో ఉంటు ందని తెలియజేశారు జగ్గయ్యపేట లో ఉన్న మండల న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించవలసినదిగా తెలియజేసినారు మరి యు ప్రజ లు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు, ట్రెజరర్ మెట్టెల ఆంజనేయులు, దాసరి నాగేశ్వరావు, ఎం విజయ కుమారి మరియు మన్నెం మురళి, మాతంగి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### జెడ్పి పాఠశాల భవనమును ప్రారంభించిన

## ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** పెనుగంచిప్రోలు శనగపాడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్, ఇంప్రూవ్మెంట్స్ ఫేస్ -2 అంచనా విలువ 1.95 కోట్లు రూపాయలతో మౌలిక వసతుల కల్పన మరియు అదనపు తరగతి గదులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి గదులను ప్రారంభించారు.ఈ సందర్భంగా తాత య్య విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు.బివిద్యార్థుల్లో ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని దానిని సాధించే దిశగా ప్రయత్నం చేస్తూ విద్యపైనే దృష్టి సారించాలని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి, విద్యతోనే సమాజ అభివృద్ధి అని తెలిపారు. ప్రతీ ఒక్కరు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని విద్యా ర్థులకు సూచించారు. అలా చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత పదవులు అధిరోహిం చాలని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించే దిశగా ప్రయత్నం చేయాల న్నారు. విద్యార్థి దశలో ఇతర విషయాలపై దృష్టి సారించకుండా చదువుపైనే మనసు లగ్నం చేసి తల్లితండ్రుల, ఉపాధ్యాయుల ఆశలను నెరవేర్చాలని కోరారు. చిత్తశుద్ధి, పట్టుదలతో ప్రయత్ని ంచిన వారికి విజయాలు తప్పక సొంతమవుతాయని విద్యార్ధి , విద్యార్థినులకు చెప్పారు.ఈ కార్యక్ర మంలో గ్రామ నాయకులు మరియు అధికారులు కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పంట నమోదు ప్రక్రియ

## త్వరితగతిన పూర్తి చేయాలి



**ఎ. కొండూరు, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** ఎ.కొండూరు మండలములోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఖరీఫ్ సీజన్ 2024-25 కి గానూ పంట నమోదు ప్రక్రియను ప్రారంభించారని మండల వ్యవసాయ అధికారి షేక్. టిప్పుసుల్తాన్ ఒక ప్రకటన లో తెలియజేసారు. ఈ ప్రక్రియ లో భాగంగా పోలిశెట్టిపాడు గ్రామంలో పంట నమోదు ప్రక్రియ ను ఏవో షేక్ టిప్పు సుల్తాన్ బుధవారంపరిశీలించారు.ఈ ఖరీఫ్ 2024-25 సీజన్ నుండి జియో కోఆర్డినేట్స్ ఆధారంగా పంట వేసిన సర్వే నంబరుకి వెళ్తే మాత్రమే పంట నమోదు ప్రక్రియ జరుగుతుందని తెలియచేశారు. ఆర్.ఎస్.కె. సిబ్బంది త్వరితగతిన పంట నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. పంట నమోదు చివరి తేది సెప్టెంబర్ 15. రైతులు తాము వేసిన పంటను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని కోరారు. పంట నమోదు చేయించుకుంటే పంట అమ్ముకోవడానికి మాత్రమే కాక ప్రభుత్వ పథకాలు అయిన సున్న వడ్డీ పంట రుణాలు, ఉచిత పంటల భీమా, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు జరిగే పంట నష్టం పొందడానికి ఈ పంట నమోదు తప్పనిసరి. పంట నమోదు కార్యక్రమంలో పోలిశెట్టిపాడు గ్రామ సర్పంచ్ బొల్లె పోగుచిట్టిబాబు వీ.హెచ్.ఏ. సి.హెచ్. స్వాతి ,ఏ.ఈ.వో. ఏ.రామచంద్రరావు, రైతులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లోనీ హిందువులపై దాడులకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ



**జగ్గయ్యపేట, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలో బంగ్లాదేశ్ లోనీ హిందువుల పై దాడులకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ ప్రదర్శన జరిగింది. వందల మంది హిందువులు ర్యాలీలో పాల్గొన్నారు .కార్యక్రమంలో హింసకు వ్యతిరేకంగా ఉండే హిందువులు ధర్మాన్ని రక్షించుకోవడం కోసం హింస చేయడానికి కూడా వెనుకాడరు అని రామకృష్ణాచార్యులు గారు తెలిపారు. ముస్లింలకు క్రిస్టియన్లకు చిన్న ఇబ్బంది కలిగితేనే విలపిలలాడిపోయే రాజకీయ నాయకులు బంగ్లాదేశ్లో ఇంతటి ఘోర కృత్యాలు హిందువులపై జరుగుతుంటే నోరు మెదపడం లేదు హిందువులవి ఓట్లు కాదా అని నిలదీశారు. ఉపద్రుష్ట వెంకటరమణ గారు, సర్వేజనా సుఖినోభవంతు సర్వలోక సుఖినోభవంతు అనే నినాదం హిందుత్వంలోనే ఉంది హిందువులు బాగుంటేనే దేశం బాగుంటుంది అంటూ శ్రీ కీసర రాంబాబు గారు తెలిపారు. ప్రముఖ న్యాయవాది శ్రవణ్ గారు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని అశాంతంగా తయారు చేసే వారిపట్ల జాగ్రత్త గా ఉండాలని తెలిపారు హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వెంగల్ రావు గారు మాట్లాడుతూ మన సాంప్రదాయ వృత్తుల్లో వ్యాపారాల్లో ముస్లింలు దూరి కచ్చితంగా వారి దగ్గరే తీసుకునేలా సమాజాన్ని తయారు చేశారు .మన ఆదాయాలకు గండి కొట్టారు. వారి ఆదాయం పెరగడం వల్ల హిందుత్వాన్ని నాశనం చేయడానికి ఉపయోగిస్తారు కానీ ధర్మరక్షణకు ఎటువంటి ఉపయోగం ఉండదు. హిందువులు మైనార్టీలైన చోట ప్రశాంతంగా బ్రతకనివ్వరు మనం ఎంత సంపాదించినా మన ఆడపిల్లల ఎంత జాగ్రత్తగా చూసుకున్నా చివరికి వాళ్ల దాడులకు గురికావాల్సిందే హిందువులు సంఘటితంగా లేకపోతే శక్తి ప్రదర్శన చేయకపోతే మిగతావారు రెచ్చిపోతారు కాబట్టి హిందువులంతా కలిసికట్టుగా ఉండాలి.


## పురపాలక సంఘము - చీరాల

తేది.14.08.2024

ఇ-ప్రొక్యూర్మెంటు షార్టు టెండరు నోటీసు నెం.5/2024-25/JTO

పనుల సంఖ్య 4 విలువ రూ.20.00 లక్షలు

1. ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ లో బిడ్ డాక్యుమెంట్లు లభ్యత ది. 15-08-2024 ఉదయం గం|| 10.30 నుండి ది.19-08-2024 ఉదయం గం|| 10.00 వరకు
2. బిడ్ డాక్యుమెంట్లు స్వీకరించు ఆఖరి తేది.19-08-2024 ఉదయం గం|| 10.30 వరకు మరియు తెరచు తేది. 19-08-2024 ఉదయం గం|| 11.00 కు

కమీషనరు, చీరాల మునిసిపాలిటి, చీరాల ఫోన్ నెంబరు: 9849906605

తదుపరి వివరముల కొరకు www.apeprocuremen.gov.in నుండి పొందగలరు.

కమీషనరు,
పురపాలక సంఘము చీరాల

## తీరనున్న బందరు వాసుల

# చిరకాల కోరిక..!





**మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్‌కు మార్గం సుగమం -దశాబ్దాల బందరు వాసుల ఆకాంక్షలను నెరవేర్చండి-ప్రజా రవాణాతో పాటు వాణిజ్య పరంగానూ లాభసాటిగా ఉంటుంది-రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మంత్రి కొల్లు రవీంద్ర వినతి..!**

**న్యూఢిల్లీ ,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** బందరు ప్రజల దశాబ్దాల కోరిక అయినటు వంటి మచిలీపట్నం – రేపల్లె మధ్య 45 కిలోమీటర్ల రైల్వే లైన్‌ను పూర్తి చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విన్నవించారు. రవీంద్ర ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రిని కలిసి రైల్వే లైన్ ఏర్పాటు గురించి వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు . అందులోనూ దశాబ్దాల నుండి ఈ ప్రాంత వాసుల కోరికైన రైల్వే లైను కోసం అధిక శ్రద్ధ పెట్టాలన్నారు.మచిలీపట్నం దశాబ్దాల క్రితమే అంతర్జాతీయ వాణిజ్య వ్యాపార రంగాల్లో కీలకంగా వ్యవహరించిందన్నారు . ఈ మార్గం పూర్తైతే.. చెన్నై – కలకత్తా మార్గంలో చాలా వరకు ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని, దూరం కూడా 100 కిలోమీటర్లకు పైగా తగ్గుతుందన్నారు. ప్రత్యేకంగా సరుకు రవాణా రైళ్లను విజయవాడ వైపు కాకుండా మచిలీపట్నం వైపుగా మళ్లించడం ద్వారా విజయవాడ రైల్వే స్టేషన్ రద్దీ కూడా తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ఒంగోలు జిల్లాల పరిధిలోని ప్రజలకు ప్రయాణం సులువుగా మారుతుందన్నారు.మచిలీపట్నంలో పోర్టు నిర్మాణ పనుల్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ రైలు మార్గం అందుబాటులోకి వస్తే ఎగు మతుల ద్వారా ఆదాయం కూడా ఆశించిన మేర లభిస్తుందన్నారు.పత్యేకంగా మత్స్య ఎగు మతులు ఎక్కువగా జరిగే అవకాశాలు న్నాయ న్నారు.మరోవైపు అంతర్జాతీయ స్థాయి నగర ంగా తీర్చిదిద్దబడుతున్న అమరావతి కూడా సమీపంలోనే ఉండడం వలన అం తర్జాతీయ ఎగుమతులు, దిగుమతులు ఎక్కువగా జరగనున్నాయన్నారు.ఇటు తెలంగాణ రాష్ట్రానికి సమీపంలో ఉండే పోర్టు బందరు పోర్ట్ కావడంతో ఈ రైల్వే లైనుకు అత్యధిక ప్రాధాన్యం సంతరిస్తుందన్నారు.టూరిజం కూడా పెరిగే అవకాశాలున్నాయ న్నారు . మచిలీపట్నం – రేపల్లె రైల్వే లైన్ ఏర్పాటు ద్వారా ఉన్న ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. మచిలీపట్నం – రేపల్లె రైల్వే లైన్ ఏర్పాటుకు ఉన్న ప్రాముఖ్యత అర్థమైందని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తానని,, కేంద్ర మంత్రి రవీంద్రకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. తీర ప్రాంతంలో రైల్వే లైన్ ఏర్పాటు ద్వారా ఉన్న ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని, తొలి దశలో మచిలీపట్నం – రేపల్లె లైన్ పూర్తి చేసి, మలి దశలో నర్సాపురంకు అనుసంధానించే ప్రణాళిక కూడా ఉందని కేంద్ర మంత్రి చెప్పారన్నారు. ఈ మార్గం పూర్తి చేయడం ద్వారా తీర ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి ఎక్కువగా అవకాశం ఉంటుందని కేంద్ర మంత్రికి వివరించినట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

## చిన్నతనం నుండే విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి

### తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్




**గుంటూరు,ఆగస్టు14 (ఆంధ్రపత్రిక):** ప్రతి స్కూల్లో విద్యార్థుల కు దేశభక్తి పెంపొందించేలా దేశ స్వాతంత్రం కోసం ప్రాణాల ర్పించిన మహనీయుల జీవితాలను విద్యార్థులకు బోధించాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం అంజుమన్-ఎ - ఇస్లామియా కమిటీ ఆధ్వర్యంలో అంజుమన్ హై స్కూల్ నుండి అంజుమన్ షాదీ ఖానా వరకు ఆవో సాత్ చలేంగే దేశ్ కేలియే ఆజాది అంజుమన్ కే సాత్ ర్యాలీలో 1000 మంది విద్యార్థులు ముస్లిం నేతలు మత పెద్దలతో కలిసి భారీ జాతీయ జండాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లా డుతూ మనకోసం మన దేశం కోసం అహర్నిశలు శ్రమిం చి స్వాతంత్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహనీయులు సేవలను స్పందించుకుంటూ వారి బాటలో పైనిద్దామని వారి లాగే భావితరాలకు స్ఫూర్తిగా మనము నిలవాలని విద్యార్థులకు ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చారు. ప్రతి స్కూల్లో విద్యార్థులకు భారతజాతి జెండా విశిష్టతను బోధించి వారిలో అవగాహన పెంచాలని భారతీయులమైన మనలో ఐక్యత భావం పెంపొం దించుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లో మనం అనూ హ్యమైన వృద్ధి ఫలాలను సాధించాలని విద్యార్థులకు సూచిం చారు. ప్రధాన మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్ర మం ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరి ఇంటిపై జాతీయ పతాకా న్ని ఎగర వేసి మన దేశభక్తిని చాటాలని ఎమ్మెల్యే నసీర్ అన్నా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలి, డిప్యూటీ మేయ ర్ షాజీలా, మాజీ కార్పొరేటర్ బాషి, అంజుమన్ కమిటీ సభ్యు లు షాహిదా, జైదా, అన్వర్ హుస్సేన్, పటాన్ మొహ మూద్, మటన్ రఫీ, డాక్టర్ అన్వర్ హుస్సేన్ లు పాల్గొన్నారు.

## వైద్యులపై దాడులను అరికట్టేందుకు కఠినమైన చట్టాలు తేవాలి

### ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు ఎలెక్ట్, డాక్టర్ జి. నందకిషోర్




**గుంటూరు,ఆగస్టు14 (ఆంధ్రపత్రిక):** వైద్యులపై దాడులను అరికట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినతరమైన చట్టాలు తీసుకువచ్చి ,అమలు పరచాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎలెక్ట్ డాక్టర్ గార్లపాటి నందకిషోర్ అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక జి ఎం ఏ హాల్లో ఐఎంఏ గుంటూరు శాఖ నిర్వహించిన, కోల్ కత లోనీ ప్రభుత్వ వైద్య కళాశాలలో హత్యకు గురైన వైద్యురాలి సంతాప సభ, క్యాండిల్ ర్యాలీలో డాక్టర్ గార్లపాటి నందకిషోర్ పాల్గొని ప్రసంగించారు. సభకు ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్ట ర్ నూతక్కి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ నంద కిషోర్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ దేశవ్యాప్తంగా వైద్యులపై దాడు లు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడులను అరికట్టకపోతే వైద్యులు రోగులకు చికిత్సకు ముందుకు రారని అందువల్ల బ్రతికించగలిగిన రోగులను, క్షతగాత్రులను కోల్పోవాల్సి వస్తుందన్నారు. వైద్యులపై హత్యలకు తెగబడటం దారుణమైన విషయం అన్నారు. ఈ చర్యలను ఐఎంఏ తీవ్రంగా తీసుకుంటుందని, ఇప్పటికే జూనియర్ వైద్యులు వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, సమస్య తీవ్రతను కేంద్ర, రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ నందకిషోర్ విజ్ఞప్తి చేశారు.

సభాధ్యక్షులు డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వాలు ఖజంతరమైన చట్టాలు తేవాలన్నారు. ఆ చట్టాలు తెచ్చేంత వరకు వైద్యులు ఉద్యమం చేస్తారన్నారు. ఐఎంఏ గుంటూరు శాఖ కార్యదర్శి డాక్టర్ భూసిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వైద్యులపై దాడులు వైద్యుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని, దీనివల్ల ప్రజలే ఎక్కువగా నష్టపోతారని అన్నారు.

కార్యక్రమంలో ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ వెలగా మహేష్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ బాలినేని సాయికృష్ణ, సీనియర్ వైద్యులు డాక్టర్ కే రామలింగేశ్వరరావు, డాక్టర్ వి రామ తారకనాథ్, డాక్టర్ సిహెచ్ విశ్వేశ్వరరావు, డాక్టర్ బి బి అప్పారావు, డాక్టర్ కే రత్నబాబు, డాక్టర్ ఎస్ కిషోర్ కుమార్, డాక్టర్ టి సేవ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## అసంపూర్తిగా నిలిచిన అంబేద్కర్ భవనం పనులు పూర్తి చేయాలి

### భీమ్ భారత్ దళిత బహుజన ప్రజా సంఘాల ప్రతినిధులు



**గుంటూరు,ఆగస్టు14 (ఆంధ్రపత్రిక):** గుంటూరు ఏసీ కళాశాల ఎదురు అసంపూర్తిగా నిలిచిన డా,, బి.ఆర్. అంబేద్కర్ భవన నిర్మాణ పనులను ప్రారంభించే విధముగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లె విధ ముగా చొరవ చూపాలని అదేవిధంగా గ్రూప్ 1 గ్రూప్ 2 కాంపిటేటివ్ ఎగ్జామ్ కు పేద విద్యార్థులకు శిక్షణ ఇచ్చే విధంగా ఆలోచన చేయాలని మరియు కోడిగుడ్డు సత్రం హాస్టల్ పనులు పూర్తి చేసి గురుకుల పాఠశాలగా మార్చి విద్యార్థులకు అందు బాటులోకి తీసుకురావాలని. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న గుంటూరు నగరంలోని దళిత క్రైస్తవుల స్మశాన వాటికను సమస్యను పరిష్కరించి దళిత క్రైస్తవులకు న్యాయం చేయగలరు. స్వర్ణ భారతి నగర్ వద్ద క్రిస్టియన్ భవన్ పనులు పూర్తి చేసి భవనాన్ని ప్రారంభించుటకు.

బృందావన గార్డెన్ లోని అంధ విద్యార్థుల హాస్టల్ భవనాన్ని పూర్తిచేసి అంధ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేయాలని కోరుతూ బుధవారం గుంటూరు లోని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గల్లా మాధవి ని మర్యాద పూర్వకంగా తన క్యాంపు కార్యాలయంలో కలిసి సమస్యలను వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్. బీసీ బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షు లు తాటికొండ నరసింహారావు.

దళిత బహుజన ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్. న్యాయవాది సిఖ సురేష్. ప్రజా పోరు రాష్ట్ర అధ్యక్షులు పాటిబండ్ల కోటేశ్వరావు. జాతీయ మాల మహానాడు అధ్యక్షులు ఇమాని చంద్రశేఖర్. భీమ్ భారత్ లీగల్ నాయకులు సుబ్బారావు. భోజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్ సాదు మాల్యాద్రి . డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షుడు చాట్ల డేన్నిస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద అంచుల్లో కల్వర్టు



**సంతమాగులూరు ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** మండలంలోని కొప్పరం నుండి కొమ్మలపాడు వెళ్ళు మెయిన్ రోడ్డు సెంటర్ లోని కల్వర్టు ప్రమాద అంచుల్లో చేరింది.ఈ దారిలో నుండి నిత్యం స్కూల్ బస్సులు, పొలం వెళ్ళు ట్రాక్టర్లు,ఆటోలు, మరియు ద్విచక్ర వాహనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయమై ఉన్నత అధికారులు చర్య తీసుకొని త్వరతగతిన కల్వర్టు పనులు పూర్తిచేయాలని కొప్పరం ప్రజలు కోరుచున్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణీ



**అద్దంకి,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగాస్థానిక హర్షిణి డిగ్రీ కాలేజీలోని విద్యార్థులకు సమీపంలోని స్థానికులకు జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూఎంతో మంది వీరుల త్యాగ ఫలం మనం నేడు అనుభవిస్తున్న స్వాతంత్రమని దానిని మనం రక్షించుకోవాలని అన్నారు పుట్టంరాజు శ్రీ రామచంద్రమూర్తి మాట్లాడు తూ ప్రపంచ దేశాలన్నీ ఒడిదుడుకులు పడుతూ తప్పటడుగులు వేస్తున్నాయని భారత దేశం ఒక్కటే ప్రజాస్వామ్య యుతంగా పురోగమిస్తూ ముందుకు పోతున్నదని అన్నారు జెండా ప్రాముఖ్యతను గురించి వివరించారు ప్రతీ ఒక్కరూ దేశాన్ని ప్రేమించాలని కోరినారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు సంధిరెడ్డి శ్రీనివాసరావు మురళి సుధాకర్ విద్వాన్ చంద్రమౌళి మురళీకృష్ణ భువనేశ్వరి హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న

### సెయింట్ జాన్స్ విద్యార్థుల పెద్ద మనసు..




**బంటుమిల్లి,ఆగస్టు 14: (ఆంధ్రపత్రిక):** గత నెల చివరి వారంలో కేరళ రాష్ట్రంలో వాయనాడ్ ప్రాంతంలో సంభవించిన వరద బీభత్సానికి అతలాకుతలమైన వాయినాడ్ ప్రాంత బాధ్యత కుటుం బాల దయనీయమైన పరిస్థితిని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకుని స్పందించి, ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తు న్న బంటుమిల్లి సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ చిన్నారులు, ఉపాధ్యాయులు యాజమాన్యం కలిసి బాధి తులకు అండగా నిలసి 50వేల రూపాయలు సీఎం సహాయ నిధికి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా విపత్తుకు స్పం దించి బాధితులకు అండగా నిలిచిన విద్యార్థులకు డైరెక్టర్ సాబూ జాన్, మరియు ప్రధానో పాధ్యాయిని ఝాన్సీ మేడం అభినందిస్తూ విపత్తు సమయంలో తమ వంతు సహకారం స్పందించి, అందించే విధానం విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవడం మంచి పరిణా మం అని విద్యార్థులను కొనియాడారు. సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ బంటుమిల్లి చిన్నారుల పెద్ద మనసును పలువురు ప్రముఖులు అభినందించారు.

## మానవత్వం చాటిన

### ఎమ్మెల్యేశ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య విజయవాడ నుండి జగ్గయ్యపేట వస్తూ ఉండగా మార్గమధ్య లో నవాబుపేట హైవే వద్ద తెలంగాణ రాష్ట్రం కోదాడకు చెందిన ఇద్దరు వ్యక్తులు కంచికచర్ల నుండి కోదాడ బైక్ పై వస్తూ ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలతో బాధపడుతూ ఉంటే శ్రీరాం తాతయ్య కారు ఆపి ఘటన స్థలానికి చేరుకుని ప్రమాద బాధితులను కారులో ఎక్కించే ప్రయత్నం చేయగా అప్పటికే అంబులెన్స్ కి ఫోన్ చేశామని స్థానికులు చెప్పగా ప్రమాద బాధితులతో మాట్లాడుతూ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఇంతలో అంబులెన్స్ రాగా వారిని దగ్గరుండి అంబులెన్స్ లో ఎక్కించి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పెన్షనర్ల సమస్యలకు ప్రథమ ప్రాధాన్యత

### సెంట్రల్ జి.ఎస్.టి కమీషనర్ సాధు నరసింహారెడ్డి



**గుంటూరు, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** అపరిష్కృతంగా వున్న పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తమ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని కస్టమ్స్, సెంట్రల్ జి.ఎస్.టి కమీషనర్ సాధు నరసింహారెడ్డి తెలిపారు. గుంటూరు కన్నావారితోట లోని జి.ఎస్.టి భవన్ లో కేంద్ర జి.ఎస్.టి.శాఖ ఆధ్వర్యంలో, ఆశాఖ విశ్రాంత ఉద్యోగులకు బుధవారం పెన్షన్ అదాలత్ జరిగింది. అదాలత్ లో కమీషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లందరూ తమ శాఖకు కుటుంబ సభ్యులేనన్నారు. ఉద్యోగుల సమస్యల కంటే పెన్షనర్ల సమస్యలకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే ఈ అదాలత్ ల ద్వారా పెన్షనర్ల సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. అదాలత్ తో సంబంధం లేకుండా పెన్షనర్లు తమ సమస్యలపై ఎప్పుడైనను తనను కలవచ్చునన్నారు. సలహాలు, సూచనలను స్వీకరిస్తామని వెల్లడించారు. పెన్షనర్ల సంఘం రాష్ట్ర నాయకులు గద్దె తిలక్, టి.వివేకానంద మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలపై కమీషనర్ బాసటగా నిలవటం ప్రశంసనీయమన్నారు. తొలుత కమీషనర్ పెన్షనర్లతో ముఖా ముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ అదాలత్ లో జి.ఎస్.టి జాయింట్ కమీషనర్ బి. లక్ష్మినారాయణ తో పాటు ఇతర అధికారులు సీతారామరాజు, గుమ్మడి సీతారామయ్య చౌదరి, పాండురంగారావు సచ్చిదానంద, జవహర్ బాబు, కల్పన, గాదె శ్రీనివాసరెడ్డి, ఈశ్వర్, పూర్ణ సాయి, ప్రశాంత్, సుధీర్, పెన్షనర్ల సంఘనాయకులు గద్దె తిలక్, టి.వివేకానంద, పి.వి. సత్యనారాయణ, పి.కోటేశ్వరరావు, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



**గుంటూరు, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమం గుంటూరు రూరల్ ఏటుకూరులో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమము పత్తిపాడు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కన్నా రవి దేవరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కన్నా రవిదేవరాజు మాట్లాడుతూ సస్యరక్షణతో పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని మన భారత ప్రధాని పిలుపు మేరకు యావత్ భారతదేశం అంతా కూడా ప్రతి వ్యక్తి కూడా ఒక మొక్కను నాటితే కాలుష్య నివారణ జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. రేపటి భవిష్యత్తు తరాలకి స్వచ్ఛమైన గాలి అందజేయటానికి ఈ బృహత్తర కార్యక్రమం తోడ్పడుతుంది అని ఆనందం వ్యక్తం చేశారు. “వృక్షో రక్షిత రక్షితః” ఏ మొక్కల్ని అయితే మనం పాతుతున్నామో అవి వృక్షాలుగా మారి రేపటి తరానికి అమోఘమైన ఫలాలను, ఆరోగ్యమైన జీవితాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా అభిలాషిస్తున్నానన్నారు. మొక్కలు పెరిగి వృక్షాలుగా మారి కార్బన్ డయాక్సైడ్ తీసుకుని ఆక్సిజన్ వదిలి వాతావరణ కాలుష్యాన్ని తగ్గిస్తాయి. ఈ ఆక్సిజన్ వలన మేఘం కరిగి వర్షం పడడానికి దోహదపడతాయి. ప్రకృతిని తల్లిగా భావిస్తాం అందుకే అమ్మ కోసం మొక్క అనే పేరుతో మొక్కలు నాటుతున్నామని, పర్యావరణ కాలుష్యం వల్ల రైతులు, ప్రజలు నష్టాలు చవి చూస్తున్నారని కాబట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ గుంటూరు కార్పొరేటర్ దాసరి లక్ష్మీ దుర్గ , హనుమాన్ గాయత్రి శక్తి పీఠాధిపతి విశ్వ యోగి శ్రీనివాస్ ప్రభు స్వామి, తన్నీరు రామకృష్ణ, తన్నీరు రవి, మహేష్, శ్రీనివాసరావు, కన్నా మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

## 92 సంవత్సరాల విశ్రాంత ఉద్యోగి సి.హెచ్. వేంకటేశ్వరరావుకు జి.ఎస్.టి శాఖ సత్కారం



**గుంటూరు, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ శాఖలో గెజిటెడ్ అధికారిగా మూడు దశాబ్దాల క్రితం ఉద్యోగ విరమణ చేసి, ట్యాక్స్ కన్సల్టెంట్ గా, న్యాయ వాది గా, హైకోర్టు ట్రాన్స్ లేటర్ గా పలు సేవలు అందించి తొమ్మిది పదులు వయస్సు దాటి, ప్రస్తుతం విశ్రాంత జీవ నాన్ని కొనసాగిస్తున్న చివుకుల వేంకటేశ్వరరావు ను కేంద్ర జి.ఎస్.టి శాఖ సన్మానించింది. గుంటూరు కన్నవారితోట లోని జి.ఎస్.టి ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన పెన్షన్ అదాలత్ సమావేశంలో వేంకటేశ్వరరావును జి.ఎస్.టి కమీషనర్ సాధు నరసింహారెడ్డి దుశ్శాలువా,జ్ఞాపిక, ప్రశంసా పత్రం తో సత్కరించారు.

డిపార్ట్మెంట్ కు వెంకటేశ్వరరావు నిస్వార్థంగా, తరువాత తరానికి స్ఫూర్తినిచ్చే విధంగా విశిష్టమైన సేవలు అందించారని కమీషనర్ నరసింహారెడ్డి కొనియాడారు.

ఆయన నైపుణ్యం, అపార విజ్ఞానం, అపూర్వ అనుభవం ప్రశంసనీయమన్నారు. సంస్కారవంతమైన వ్యక్తిత్వం, నిరంతరం శ్రమించే నైజం ఆయన జీవ లక్షణాలు గా కమీషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ ఎక్సైజ్ పెన్షనర్ల సంఘం నాయకులు టి.వివేకానంద, గద్దె తిలక్, గుమ్మడి సీతారామయ్య చౌదరి, పి.వి. సత్యనారాయణ, పి.కోటేశ్వరరావు, కె.సామ్రాజ్యం పాల్గొన్నారు.

# డాక్టర్లకే భద్రత లేకపోతే ఎలా?

(మొదటిపేజీ తరువాయి)

దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఈ ఘటన దేశ వ్యాప్తంగా వైద్యరంగంలో మహిళల్లో అభద్రతాభావం పెంచుతోందన్నారు. విద్యా, వైద్య సంస్థల్లో భద్రతా చర్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కేసును విచారించడంలో స్థానిక అధికారుల తీరుపై విమర్శలు గుప్పించారు.'భాదితులకు న్యాయం చేయడానికి బదులుగా నిందితులను రక్షించే ప్రయత్నం చూస్తుంటే.. ఆసుపత్రి, స్థానిక పరిపాలనపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది. మెడికల్ కాలేజీ లాంటి చోట డాక్టర్లకు భద్రత లేకపోతే తల్లిదండ్రులు తమ కూతుళ్లను చదువుల కోసం బయటకి ఎలా పంపుతారనే ఆలోచనను రేకెత్తిస్తోంది. నిర్భయ కేసు తర్వాత చేసిన కఠిన చట్టాలు కూడా ఇలాంటి నేరాలను అరికట్టడంలో ఎందుకు విఫలమవుతున్నాయి' అని ప్రశ్నించారు. 'హత్రాస్ నుంచి ఉన్నావ్ వరకు.. కథువా నుంచి కోల్‌కతా వరకు మహిళలపై నిరంతరం పెరుగుతున్న అరాచకాలపై ప్రతి పార్టీ, సమాజంలోని ప్రతి వర్గం తీవ్రమైన చర్చలు జరపాలి. వీటిని నిరోధించేందుకు ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలి' అని కోరారు.మరోవైపు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సైతం.. కోల్‌కతా వైద్యురాలి ఘటన భయానకమైనదిగా పేర్కొన్న విషయం తెలిసిందే. దీనిని హృదయవిదారకమైన సంఘటనగా ఆమె అభివర్ణించారు. ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసి.. నిందితులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా మమతా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తద్వారా మృతురాలి కుటుంబానికి, వైద్య సిబ్బందికి న్యాయం జరుగుతుందని ఆమె ఆకాంక్షించారు. పని ప్రదేశంలో మహిళల భద్రత అనేది ఒక పెద్ద సమస్యగా మారిందన్నారు. దీనికి తీవ్రమైన కృషి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.శుక్రవారం తెల్లవారుజామున ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ట్రైయినీ వైద్యురాలపై హత్యాచారం జరిగిన విషయం తెలిసిందేఈ కేసులో సంజయ్ రాయ్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ విచారణ చేస్తోంది. మరోవైపు ఈ ఘటనను నిరసిస్తూ దేశవ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు నిరసనలు చేపట్టారు. బాధితురాలికి న్యాయం జరగాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

# గనులపై రాయల్టీ..!

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రాలు కోరవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. రాయల్టీపై ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఈ ఏడాది జులై 25 నుంచే అమలు చేయాలన్న కేంద్రం అభ్యర్థనను సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. కేంద్రం, గనుల కంపెనీలు ఇవ్వాల్సిన బకాయిలను రానున్న 12 ఏళ్లలో దశలవారీగా చెల్లించాలని స్పష్టం చేసింది. అలాగే.. వీటిపై ఎలాంటి పెనాల్టీలు విధించొద్దని రాష్ట్రాలను ఆదేశించింది. ఖనిజాలు, ఖనిజ నిక్షేపాలు గల భూములపై రాయల్టీ విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని 1989లో సుప్రీంకోర్టు తీర్పు తేల్చింది. దీన్ని వ్యతిరేకిస్తూ కొన్ని రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానానికి వెళ్లాయి. ఆ పిటిషన్లపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం గనులు, ఖనిజాలపై రాయల్టీ విధించే అధికారం రాష్ట్రాలకే ఉందని, కేంద్రానికి ఆ హక్కు లేదని జులై 25న 8-1 మెజారిటీతో తీర్పు ఇచ్చింది.అయితే. ఈ తీర్పును 1989 నుంచి వర్తింపజేయాలని.. గనులు, ఖనిజాలపై అప్పటి నుంచి కేంద్రం నుంచి విధించిన రాయల్టీ సొమ్మును వాపస్ ఇవ్వాలని కొన్ని రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. దీన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. రాయల్టీ వాపస్ ఇస్తే ఒక్క ప్రభుత్వ రంగ కంపెనీలే రూ. 70,000 కోట్లు తిరిగి చెల్లించాల్సి వస్తుందని, అలా చేయడం ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్యు) లకు తీరని దెబ్బ అవుతుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకు తెలిపారు. అంతేగాక.. ఖజానా ఖాళీ అయి, పౌరులపై అధిక ధరల భారం పడుతుందని వివరించారు. తీర్పును గత నెల 25వ తేదీ నుంచి వర్తింపజేయాలని కేంద్రం అభ్యర్థించింది.దీనిపై ఇటీవల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. తాజాగా కేంద్రం అభ్యర్థనను తిరస్కరిస్తూ తాజా ఉత్తర్వులు వెలువరించింది. ఈ తీర్పుతో ఒడిశా, ఝూరండ్, బెంగాల్, ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు భారీ ప్రయోజనం చేకూరనుంది.

# కేజ్రీవాల్‌కు మరోమారు షాక్

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. అరవింద్ కేజ్రీవాల్ సీబీఐ తనను అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్ వేశారు. దీంతో పాటు సీబీఐ అరెస్ట్‌ని ఢిల్లీ హైకోర్టు సమర్థించడాన్ని సవాల్ చేస్తూ మరో పిటిషన్ వేశారు. లిక్కర్ స్కామ్‌లో అవినీతి జరిగిందన్న సీబీఐ ఆరోపణల్ని వ్యతిరేకించారు. అయితే..ఈ పిటిషన్‌ల ఆధారంగా సుప్రీంకోర్టు అఃఎకి నోటీసులిచ్చింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. 'ప్రస్తుతానికి బెయిల్ ఇవ్వలేం. నోటీసులు మాత్రమే ఇవ్వగలం' అని స్పష్టం చేసింది. లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ డిప్యుటీ సీఎం మనీశ్ సిసోడియాకి ఇటీవలే బెయిల్ మంజూరు చేసింది సుప్రీంకోర్టు. ఆ తరవాత రెండు రోజులకే అరవింద్ కేజ్రీవాల్ ఈ పిటిషన్ వేశారు. సీబీఐ, ఈడీ విచారణను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ కావాలని కోరారు. అంతకు ముందు ఢిల్లీ హైకోర్టు ఇదే వ్యవహారంపై విచారణ జరిపింది. సీబీఐ అరెస్ట్‌ని అక్రమమని కేజ్రీవాల్ వాదించినప్పటికీ కోర్టు ఆ వ్యాఖ్యల్ని సమర్థించలేదు. ఈ అరెస్ట్ అనైతికం కాదని తేల్చి చెప్పింది. పక్కా సాక్ష్యాధారాలున్నప్పుడు అక్రమం అని ఎలా అంటామని ప్రశ్నించింది. ఆగస్టు 5వ తేదీన ఈ తీర్పునిచ్చింది. ఆ తరవాతే కేజ్రీవాల్ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఇప్పటికే అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టుకి కీలక విషయాలు వెల్లడించారు. తనను విచారణ పేరుతో వేధిస్తున్నారని ఆరోపించారు. అయితే...ఈ ఆరోపణల్ని సీబీఐ, ఈడీ కొట్టిపారేశాయి. ఈడీ అధికారులు లిక్కర్ స్కామ్ కేసుని విచారించి కేజ్రీవాల్‌ని అరెస్ట్ చేశారు. ఆ తరవాత సీబీఐ కూడా రంగంలోకి దిగింది. పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. కేజ్రీవాల్ అవినీకితి పాల్పడ్డారనడానికి తమ వద్ద సాక్ష్యాధారాలున్నాయని తేల్చి చెప్పింది. అంతకు ముందు ఈడీ కూడా ఇదే వాదన వినిపించింది. ఈ స్కామ్‌లో ప్రధాన సూత్రధారి కేజ్రీవాలేనని స్పష్టం చేసింది.

# పంద్రాగస్ట్ వేడుకలుకు ఎర్రకోట ముస్తాబు

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రం ప్రత్యేక అతిథులుగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించింది. ఇటీవల పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత బృందాలకు కూడా ఆహ్వానం పంపింది.ఎర్రకోట వేదికగా గురువారం జరగనున్న 78వ స్వాతంత్య వేడుకలకు దాదాపు 400 మంది పంచాయతీరాజ్ సంస్థల మహిళా ప్రతినిధులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించినట్లు సంబంధిత మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సుమారు 45 మంది 'లఖ్‌పతీ దీదీలు', 30 మంది 'డ్రోన్ దీదీల'ను కూడా ఆహ్వానించినట్లు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఇదిలావుంటే స్వాతంత్ర్య దినోత్సవం వేళ.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా దేశ రాజధాని దిల్లీలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా విమానాశ్రయాల్లో తనిఖీలు తీవ్రమయ్యాయి. దీంతో దిల్లీ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో దేశీయ విమానయాన సంస్థ ఇండిగో అడ్వైజరీ జారీచేసింది. 'స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విమానాశ్రయంలో భద్రతతో పాటు సంబంధిత తనిఖీలు ఎక్కువగా ఉంటాయి. ఎలాంటి అవాంతరాలు లేకుండా అవసరమైన భద్రతా తనిఖీలు పూర్తి చేసేందుకు తగిన సమయం కేటాయించాలని ప్రయాణికులను కోరుతున్నాం' అని ఇండిగో పేర్కొంది. మరోవైపు ప్రయాణికులతో రద్దీగా ఉన్న ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఫొటోలు, వీడియోలు నెట్టింట్లో వైరల్ అయ్యాయి. ఇక ఈ తనిఖీలతో ప్రయాణికులు గందరగోళానికి గురయ్యారు. దీనిపై ముందుగా ఎలాంటి సమాచారం లేదని పోస్టులు పెడుతున్నారు. తాను కూడా ఈ రద్దీలో చిక్కుకు పోయినట్లు ఎడల్‌వీస్ సీఈఓ, ఎండీ రాధికా గుప్తా వెల్లడించారు. సిబ్బంది సహకారంతో సమయానికే విమానం ఎక్కినట్లు తెలిపారు. ప్రయాణికుల ఆందోళన వేళ.. దిల్లీ విమానాశ్రయం స్పందించింది. ఆగస్టు 15 వేళ అదనపు తనిఖీల వల్లే అధిక సమయం పడుతోందని తెలిపింది. ప్రయాణికుల బాధ అర్థమవుతోందని, అసౌకర్యానికి చింతిస్తున్నామని వెల్లడించింది.

# ఎవరినీ వదిలిపెట్టేది లేదు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఎన్నికల్లో తెదేపా తరఫున కీలకంగా పనిచేశాడనే కక్షతో శ్రీనివాసులు కళ్ల లో కారం కొట్టి కిరాతకంగా హతమార్చారని పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో తిరస్కరణకు గురైన జగన్ అండ్ కో తమ పాత పంథాను మార్చుకోకుండా ఇటువంటి దురాగతాలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం శ్రేణుల సహనాన్ని చేతగానితనంగా భావించకూడదన్నారు. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై ప్రజా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరిం చారు. వైకాపా మూకల చేతిలో బలైన శ్రీనివాసులు కుటుంబానికి తెదేపా అండగా నిలుస్తుందని నారా లోకేశ్ హామీ ఇచ్చారు. తెదేపా నేత శ్రీనివాసులు హత్యను పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీని వాసరావు ఖండించారు. హోసూరులో తెదేపాకు భారీ మెజారిటీ రావడంలో శ్రీనివాసులుది కీలకపాత్ర అని పేర్కొన్నారు. హత్య వెనుక ఎవరున్నా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. బాధిత కుటుం బానికి పార్టీ అండగా ఉంటుందని పల్లా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు.

# వల్లభనేని వంశీ కేసుపై విచారణ

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించింది. గన్నవరం తెదేపా కార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ వంశీ దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. దీనిపై కౌంటరు దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించిన ఉన్నత న్యాయస్థానం తదుపరి విచారణను ఈనెల 20కి వాయిదా వేసింది.కృష్ణా జిల్లా గన్నవరంలోని తెదేపా కార్యాలయంపై దాడి కేసు దర్యాప్తులో పోలీసులు వేగం పెంచారు. పలువురిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించడంతో పాటు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని 71వ నిందితుడిగా చేర్చి గన్నవరం కోర్టుకు రిమాండ్ రిపోర్టు సమర్పించారు. ఈ నేపథ్యంలో ఆయనను అరెస్టు చేస్తారనే ఊహాగానాలు సాగుతున్నాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత వంశీ నియోజకవర్గానికే రాలేదు. గత నెల 7న విజయవాడలోని నివాసానికి వచ్చిన సమయంలో తెదేపా శ్రేణులు దాడులకు దిగాయి. పోలీసు, కేంద్రబలగాలు రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దాయి.

# ఆగిరిపల్లిలో అమృత తిరంగా యాత్ర

**ఆగిరిపల్లి,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** ప్రధాని నరేంద్ర మోడీ భారతీయులకు ఇచ్చిన పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా లో భాగంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి ప్రోత్సాహంతో భాగ్యలక్ష్మి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీస్ ఆగిరిపల్లి వారు 150 అడుగుల జాతీయ జెండా ఆగిరిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థుల తో ఆగిరిపల్లి లోని నాలుగు మండపాల మధ్య "పురవీధులలో"భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిదు లగా ఇండియన్ ఆయిల్ సీనియర్ సేల్స్ మేనేజర్ వడ్డమాని సుమేధ , మండల ఎం ఈ ఓ 2 ఆనంద్ కుమార్, నూజివీడు బిజెపి పార్టీ సమన్వయకర్త జి ఆర్ కె రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమేధ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, దేశ నాయకుల గురించి వారు స్వాతంత్ర ఉద్యమానికి ఏ విధంగా తోడ్పడింది తెలియజేశారు. జి ఆర్ కె రంగారావు ప్రసంగిస్తూ జాతీయ ఉద్యమం, అమరవీరులు, వారి చేసిన త్యాగాలపై వివరించారు. గ్యాస్ ఏజెన్సీ యజమాని పాలడుగు శ్రీనివాసరావు ప్రసంగిస్తూ ఎందరో మహానుభావుల త్యాగఫలాల వలనే




మనం ఈరోజు పిలుస్తున్న స్వేచ్ఛ వాయువులేనని దీనిని స్ఫూర్తిగా తీసుకొని మనం అందరం దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ స్వాతంత్ర్య అమృత తిరంగా యాత్రలో ఆగిరిపల్లి పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని భారత్ మాతాకీ జై, వందేమాతరం, జై కిసాన్ జై జవాన్ అంటూ నినందిస్తూ యాత్ర నిర్వహించారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం





- 8 మంది కూలీలకు తీవ్ర గాయాలు
- కూలీలతో వెలుతున్న ఆటోను ఢీకొన్న లారీ
- క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే కొలికపూడి

**ఎ.కొండూరు ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** ఇబ్రహీంపట్నం- జగదల్పూర్ జాతీయ రహదారిపై ఎ.కొండూరు మండలం చీమలపాడు హరిజనవాడ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం చెందగా ఎనిమిది మంది కూలీలకు తీవ్ర గాయాలైన సంఘటన ఇది. ఎ.కొండూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చీమలపాడు హరిజనవాడ చెందిన కూలీలు ఆటోలో పత్తిలో కూలి పనులకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా ఎదురుగా వస్తున్న లారీ అతివేగంగా అజాగ్రత్తగా ఎదురుగా ఢీకొనటంతో ఆటోలో ప్రయాణిస్తున్న మొక్కల కత్తి పుల్లమ్మ (54) అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో 8 మంది కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రులను మైలవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందిస్తున్నట్లు ఎస్ ఐ చల్లా కృష్ణ తెలిపారు.

వీరిలో కొంతమంది పరిస్థితి విషమంగా మారడంతో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ ఐ. చల్లా కృష్ణ తెలిపారు. సమాచారం తెలుసుకున్న తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీని వాసరావు హుటాహుటిన సంఘటనా స్థలాన్ని చేరుకొని ప్రమాదానికి గల కారణాలను ఎస్ ఐ.చల్లా కృష్ణను అడిగి తెలుసుకున్నారు. అక్కడినుండి మైల వరం ఏరియా ఆసుపత్రికి వెళ్ళి క్షతగాత్రులను పరామర్శించి, బాధితులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.వీరి వెంట తిరువూరు నియోజకవర్గ ఏఎంసీ మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు, మాజీ సర్పంచ్ మొక్కల కత్తి రాములమ్మ, ఆనందరావు, మాజీ ఎంపీటీసీ మొక్కలకత్తి నాగేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నషా ముక్త్ భారత అభియాన్

**బంటుమిల్లి,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నషా ముక్త్ భారత అభియాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ జగన్మోహన రావు ప్రసంగించారు.ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాలు పెంపొందించుకోవాలని, అంకితభావంతో,క్రమశిక్షణతో అందరూ మెలగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాల మైదానంలో విద్యార్థినీ విద్యార్థులంతా దేశ సమైక్యతను చాటి చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులు అంతా మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలని, భవిష్యత్తును బంగారమయం చేసుకోవాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బి. దేవజయరాజు,డాక్టర్.జి.బి ఆనంద్ కుమార్,ఆర్. హిమాలి నీ దేవి, సుజాత,జ్యోత్స్న, చలం ప్రసాద్ లతోపాటు పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులంతా ర్యాలీగా ఏర్పడి,కళాశాల తో పాటుగా దేశ పతాకం యొక్క గొప్పతనాన్ని చాటుతూ నగర వీధుల్లో తిరుగాడారు.అంతేకాక ప్రతి




ఇంటి మీద కూడా భారత పతాకం రెపరెపలాడుతూ ఎదురు వేయాలనేది కూడా వాళ్ళు పిలుపునిచ్చారు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్.డాక్టర్ జిబి.ఆనంద కుమార్ సారథ్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది.

# వేముల కుటుంబ సభ్యులను పరామర్శించిన వేదవ్యాస్

**బంటుమిల్లి,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** గూడూరు మండలానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు జడ్పీటీసీ వేముల సురేష్ తండ్రి దివంగత వేముల కుటుంబరావు మృతి పట్ల రాష్ట్ర అంచనాల కమిటీ మాజీ చైర్మన్ బూరగడ్డ వేదవ్యాస్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తపరిచారు. వేముల ఇటీవల మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వ్యాస్ కుటుంబరావు కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబరావు తో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. తమ కుటుంబంతో ఆయనకు వున్న సంబంధాలు గురించి గుర్తుచేసుకున్నారు. వ్యాస్ వెంట కెడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ తలుపుల వెంకటకృష్ణారావు కూడా ఉన్నారు.




# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కెనరా బ్యాంకు ఆర్థిక సహాయం




**అనకాపల్లి,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** పట్నంలోని బెల్లం మార్కెట్ సమీపంలో గల కెనరా బ్యాంక్ నందు 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అండ్ ఎంపవర్మెంట్ అధికారి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె రాజేశ్వరి, జిల్లా ఏ టి డబ్ల్యు ఓ ట్రైబల్ వెల్ఫేర్ వి. నాగ శిరీష, కెనరా బ్యాంకు ఏజీఎం విశాఖపట్నం ఎన్ మధుసూదన్ రెడ్డి వారి చేతుల మీదుగా ప్రతి సంవత్సరం లానే ఎస్సీ, ఎస్టి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సి ఎస్ ఆర్ యాక్టివిటీ నుండి 5 తరగతి నుంచి 10 తరగతి వరకు ఉన్న 6 విద్యార్థులకు స్కాలర్షిప్ 24 వేలు ఇవ్వడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా 95 వేల మంది ఎస్సీ , ఎస్టీ విద్యార్థులకు స్కాలర్షిప్ రూపంలో అందించామన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు నందు విద్యార్థి వారి తల్లిదండ్రులు పాఠశాల ప్రధా నోపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా రంగు దీపాలతో ముస్తాబయిన గ్రామపంచాయతీలు

**మొగల్తూరు ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలంలో మొగల్తూరు ఎంపీడీవో ఉండ్రు బాబ్జి రాజు ఆదేశాల మేరకు మండలంలో గల 17 గ్రామ పంచాయతీల లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు పంచాయతీ కార్యాలయాలు జాతీయ జెండా రంగులో గల విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం తొలిసారిగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పంచాయతీలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. పంచాయతీ కార్యాలయాలు జాతీయ జెండాలను ఘనంగా ఎగరవేసేందుకు అలాగే గ్రామ పంచాయతీల పరిధిలో గల ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించాలని అధికారులు తగిన సన్నాహాలు చేపట్టారు.




# ఉచిత వైద్య శిబిరం



**ఆగిరిపల్లి,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం గ్రామం బుద్దగూడెం లో ఆగిరిపల్లి పీహెచ్సీ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో నూజివీడు టీబీ క్లినిక్ డాక్టర్ దుర్గ భవాని, ఎంఎల్ హెచ్ పి, ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లు పాల్గొని 95 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేసి వారికి ఆరోగ్యం పట్ల, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పట్ల, దోమల పెరుగుదలను నివారించడంపై అవగాహన కల్పించి ఫ్రైడే డ్రై డే ప్రాధాన్యతను వివరించారు.

# రావి ఆకుపై జాతీయ పతాకం



**జగ్గయ్యపేట,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు టి. ప్రసాద్ బాబు 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా... విద్యార్థులలో జాతీయత, సృజనత్మకత పెంపోదించేందుకు... వంద శాతం ఆక్సిజన్ ఇచ్చే.. ఎన్నో గొప్ప ఔ షధ విలువలున్న రావి ఆకు పై అక్రిలిక్ రంగులతో.. మదినిండా జాతీయ భావం నింపుకొని జాతీయ పతాకం తీర్చి దిద్దారు.ఈ చిత్రాన్ని పిల్లల కు చూపించి.. స్వాతంత్ర దినోత్సవం గురించి,జాతీయ పతాకం గొప్పతనాన్ని వివరించారు. పిల్లలు, తల్లిదండ్రులు, హెచ్ . మ్. వెంకటేశ్వర్లు మరియు మండల విద్యాశాఖ ధికారి యల్. చిట్టిబాబు తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు

# ఎపిలో రెండు రోజుల్లో నామినేటెడ్ పదవులు?

**అమరావతి,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** టీటీడీ చైర్మన్‌గా టీవీ-5 అధినేత బిఆర్ నాయుడు / సుప్రీం కోర్టు మాజీ సిజె జస్టిస్ నూతలపాటి వెంకట రమణ ఖరారు.మహిళా కమిషన్ చైర్‌పర్సన్ చంద్రగిరి ఎమ్మెల్యే పులిపర్తి నాని సతీమణి సుధారెడ్డికి ఖరారయ్యే అవకాశాలు. ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్‌గా మాజీ మంత్రి దేవినేని ఉమా. కడప జిల్లాకు చెందిన ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి ఏపీ ఐఐసీ చైర్మన్.ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి.ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా మాజీ మంత్రి పీతల సుజాత.ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏడీసీ) చైర్మన్‌గా టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజా.

# ప్రతి ఇంటిపై జెండా ఎగరాలి

(మొదటిపేజీ తరువాయి)

రూపొందించిన మువ్వన్నెల జెండా ప్రతి ఇంటిపై రెపరెపలాడటం మనకు మరింత ప్రత్యేకం, గర్వకారణమని కొనియాడారు. ప్రతి ఇల్లు, కార్యాలయంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. జాతీయ జెండాను సోషల్ మీడియా పేజీల్లో ప్రొఫైల్ పిక్‌గా పెట్టుకోవాలన్నారు. ఇవన్నీ మనలో జాతీయ భావాన్ని కల్పిస్తాయని, స్ఫూర్తిని నింపుతాయని చంద్రబాబు పేర్కొన్నారు.

# పోస్టింగ్ ఇవ్వని ఐపిఎస్‌లకు షాక్

**అమరావతి,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** ఏపీలో వెయిటింగ్‌లో ఉన్న ఐపీఎస్ అధికారులు రోజూ హెడ్ క్వార్టర్లలో రిపోర్టు చేయాలని డీజీపీ ఆదేశించారు. వెయిటింగ్‌లో ఉంటూ అందుబాటులో ఉండని సీనియర్ ఐపీఎస్‌లకు డీజీపీ ద్వారకా తిరుమలరావు మెమోలు జారీ చేశారు. వెయిటింగ్‌లో ఉండి హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో లేనివారికి మెమోలు ఇచ్చారు. ప్రస్తుతం వెయిటింగ్‌లో ఉన్న డీజీ ర్యాంకు అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, సునీల్ కుమార్ సహా 16 మంది ఐపీఎస్ అధికారులకు మెమో జారీ అయ్యాయి. వెయిటింగ్‌లో సీఐడీ మాజీ చీఫ్ సంజయ్, విజ యవాడ మాజీ సీపీ కాంతి రాణా టాటా, కొల్లి రఘురామిరెడ్డి, అమ్మిరెడ్డి, విజయరావు, విశాల్ గున్ని, రవిశంకర్‌రెడ్డి, రిషాంత్ రెడ్డి, రఘువీరా రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, జాషువా, కృష్ణ కాంత్ పటేల్, పాలరాజులకు డీజీపీ మెమో జారీ చేశారు. ఉదయం 10 నుంచి సాయంత్రం వరకు డీజీపీ ఆఫీసులోనే ఉండాలని ఆదేశించారు. విధులు ముగిశాక అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేసి వెళ్లాలని డీజీపీ స్పష్టం చేశారు.

# మన దేశానికి గర్వ కారణమైన చిహ్నం జాతీయ పతాకం

## మాజీ మంత్రి ప్రత్తిపాటి






**చిలకలూరిపేట, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** యావత్ భారతదేశానికి గర్వకారణమైన చిహ్నం మన జాతీయపతాకం అని, ఆ మూడు రంగుల జెండాను ఇంటింటా ఎగురవేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ప్రధానమంత్రి మోదీ ఇచ్చిన పిలుపుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంతో ఊరువాడా కూడా దేశభక్తి భావనను ఎలుగెత్తి చాటే అవకాశం అందరికీ వచ్చిందని హర్షం వ్యక్తం చేశారాయన. బుధవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేటలో విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఆర్వీఎస్ పాఠశాల వద్ద నుంచి చౌత్రా సెంటర్, రిజిస్ట్రార్ కార్యాలయం, నరసరావుపేట సెంటర్ మీదుగా తిరిగి ఆర్వీఎస్ పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. 200 అడుగుల జాతీయ పతాకాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ సమైక్యత చాటాలన్నారు. దేశ సార్వభౌమత్వం, గౌరవానికి ప్రతీక అయిన జాతీయ జెడాను ఇంటింటిపై ఆవిష్కరించడం ద్వారా అదే స్ఫూర్తిని అందరిలో నింపుకున్నట్లు అవుతుందన్నారు. పుట్టిననేల పట్ల, ఒకజాతిగా దేశం అభివృద్ధి పట్ల ప్రజల అంకితభావానికి ఇది ప్రతీకగా నిలుస్తుందన్నారు ప్రత్తిపాటి. అందుకే ఈ కార్యక్రమాన్ని ఏదో ప్రభుత్వానికే పరిమితం అయినదిగా కాకుండా పౌరులంతా బాధ్యతగా తీసుకోవాలని, ప్రతి ఇల్లు, ప్రతిగ్రామం తిరంగ రెపరెపలతో కొత్తకాంతులీనేలా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీతో కేంబ్రిడ్జి అవగాహన ఒప్పందం



**గుంటూరు, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** ఇంగ్లాండ్‌లోని ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జి యూనివర్సిటీలోని ఇంగ్లీష్ అసెస్‌మెంట్ విభాగం వారు చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీతో లింగ్వాస్కిల్ సర్టిఫికేషన్ ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లో అవగాహన ఒప్పందాన్ని (ఎంఓయూ) చేసుకున్నారని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఓయూకు సంబంధిన అవగాహన పత్రాలను కేంబ్రిడ్జి యూనివర్సిటీ సౌత్ ఏసియా రీజనల్ డైరక్టర్ అరుణాచలం, సౌత్ ఇండియా డీజీఎం కార్తి సుబ్రమణియన్‌కు విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ అందించారు. ఈ సందర్భంగా వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ కేంబ్రిడ్జి యూనివర్సిటీ వారు లింగ్వాస్కిల్ సర్టిఫికేషన్ ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్‌ను ప్రపంచ వ్యాప్తంగా మొట్టమొదటగా తమ యూనివర్సిటీలోనే ప్రయోగాత్మకంగా ప్రవేశ పెడుతున్నారని తెలియజేసారు. అంతేకాకుండా విజ్ఞాన్స్ యూనివర్సిటీలో కేంబ్రిడ్జి సెంటర్‌ను, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను నెలకొల్పి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇండస్ట్రీ పార్టనర్స్‌ను, పారిశ్రామికవేత్తలను కేంబ్రిడ్జి వారు ఇక్కడికి తీసుకువచ్చి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యేలా చేస్తారని పేర్కొన్నారు. పరిశోధనల్లో సహకారం అందించడం, విద్యార్థుల భాషా నైపుణ్యంపై కేంబ్రిడ్జ్ సర్టిఫికేషన్ పరీక్షల ప్రభావాన్ని అధ్యయనం చేసే ఉమ్మడి ప్రాజెక్ట్ ఇప్పటికే పురోగతిలో ఉందని వెల్లడించారు. విద్యార్థుల భాషా నైపుణ్యాలను పెంపొందించడానికి, ఉన్నత స్థాయి శిక్షణ, ధృవీకరణను అందించే మిషన్‌ను మరింత ముందుకు తీసుకువెళుతుందన్నారు. న్యూ లింగ్వాస్కిల్ ఆన్‌లైన్ పరీక్ష వలన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ద్వారా విద్యార్థుల ఆంగ్ల స్థాయిలను తనిఖీ చేయవచ్చునన్నారు. మాడ్యూల్స్‌లో మాట్లాడటం, రాయడం, చదవడం మరియు వినడం అనే నాలుగు భాషా నైపుణ్యాలను పరీక్షిస్తుందన్నారు. కొన్నేళ్లుగా కేంబ్రిడ్జి యూనివర్సిటీ నిర్వహిస్తున్న సర్టిఫికేషన్ కోర్సులకు తమ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారుని, దాదాపు వంద శాతం మంది ఉత్తీర్ణులవుతున్నారని వెల్లడించారు. కేంబ్రిడ్జి యూనివర్సిటీ విజ్ఞాన్స్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ప్రత్యేక కోర్సుల ఫలితంగా ఇక్కడి విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆంగ్ల భాషను నేర్చుకోగలుగుతున్నారని చెప్పారు. వారికి ఉద్యోగ అవకాశాలు కూడా పుష్కలంగా అందుతున్నట్లు తెలిపారు. ఈ అంశాలన్నింటిని పరిగణలోనికి తీసుకుని కేంబ్రిడ్జి యూనివర్సిటీ అవగాహన ఒప్పందాన్ని చేసుకుందని తెలిపారు. కార్యక్రమంలో కేంబ్రిడ్జి కార్పొరేట్ రిలేషన్స్ రీజనల్ మేనేజర్ పద్మజ శివకుమార్, ఈఎల్‌టీ మేనేజర్ మలికార్జున నాయుడు పచిపాల, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విడదల రజినీ కుటుంబం చెరవీడిన

# బైపాస్ పనులకు శ్రీకారం

### చిలకలూరిపేట గొర్రెల మండీ నుంచి పసుమర్రు వరకు బీటీ రహదారి తారురోడ్డు నిర్మాణానికి ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి శంకుస్థాపన








**చిలకలూరిపేట, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** అధికారం అడ్డం పెట్టుకుని బైపాస్ రోడ్డునే కబ్జా చేసిన వ్యక్తిగా మాజీ మంత్రి విడదల రజినీ.. ఆమె కుటుంబంపై పోరాడి దానిని తిరిగి సాధించుకున్న వారిగా పసుమర్రు గ్రామస్థులు ఎప్పటికీ ప్రత్యేకంగా నిలిచిపోతారన్నారు తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఈ మేరకు చిలకలూరిపేట జాతీయరహదారిలోని గొర్రెల మండీ వద్ద నుంచి పసుమర్రు వరకు తారురోడ్డు నిర్మాణ పనులకు బుధవారం వారిద్దరూ శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయలు కొట్టి రహదారి నిర్మాణ పనుల శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మొదట మాట్లాడిన ప్రత్తిపాటి పుల్లారావు జాతీయరహదారి నుంచి పసుమర్రు వెళ్లేందుకు ఇదొక బైపాస్ అని, దీన్ని మొన్నటివరకు విడదల రజిని కుటుంబం గోడ కట్టి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే పసుమర్రు గ్రామస్థులు పోరాడి గోడ తొలగించి 3.2 కి.మీ. రోడ్డును వారి కబంధ హస్తాల నుంచి బయటకు తీసుకురావడం జరిగిందన్నారు. 110 అడుగుల పెద్ద రహదారిని కూడా కబ్జా చేసి గోడ కట్టేయడం విడదల రజిని దుర్మార్గానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై పోరాటంలో తెలుగుదేశం పార్టీనేతలు దశరథరామయ్య, సుబ్బారావు, ఇతర కమిటీ సభ్యులు కీలకపాత్ర పోషించారని అభినందించారు. ఇప్పుడు యువ ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు చేతుల మీదుగా దీనికి శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయన సారథ్యంలోనే నాబార్డు కింద రూ.5.50 కోట్లు మంజూరు చేశారని, చిలకలూరిపేటలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఈ రహదారి బాగా దోహదపడుతుందన్నారు. దీనికి లింక్ రోడ్లు కూడా ఉన్నాయన్నారు. సూరాలపల్లి, అనంతారం వెళ్లేందుకు 60 అడుగుల రహదారి ఉందన్నారు. వీలైనంత త్వరగా 18 అడుగుల బీటీ రహదారి వేస్తామన్నారు. దీన్ని 110 అడుగుల మేర అత్యంత విశాలంగా, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఉండేందుకు చర్యలు చేపడతామని, రహదారి విస్తరణలో ఎవరిదైనా భూములు పోయినా సహకరించాలని కోరారు. ఎప్పుడైతే రహదారి పెద్దగా ఉంటుందో అక్కడ ఉన్న భూముల విలువ కూడా పెరుగుతుందన్నారు. ఇంకా ఈ ప్రాంతంలో ఏదైనా అభివృద్ధికి అవకాశం ఉన్నటువంటి వాటిని తీసుకొచ్చేందుకు మేం ప్రయత్నం చేస్తామన్నారు. అనంతరం మాట్లాడిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సౌకర్యాల పరంగా చిలకలూరిపేట ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే కాక రాష్ట్రంలోనే కీలకస్థానం సంపాదించుకుందన్నారు. చెన్నై నుంచి ఈ జాతీయరహదారిని పరిశీలిస్తే చిలకలూరిపేటలోనే అత్యంత రద్దీ ఉందన్నారు. ఆ రద్దీని తగ్గించేందుకు బైపాస్‌ను మంజూరు చేసి నిర్మాణం కూడా పూర్తి చేస్తున్నారని, త్వరలోనే దాన్ని కూడా ప్రారంభిస్తామన్నారు. వీటికి తోడు మరో జాతీయ రహదారి కూడా రావడం జరిగిందని, ఏదైతే వాడరేవు నుంచి నరసరావుపేట మీదుగా నకరికల్లు జాతీయరహదారి కూడా మంజూరైందని , ఇప్పటివరకు వాడరేవు-చిలకలూరిపేట మధ్య పనులు జరిగాయని, ఇప్పటి నుంచి చిలకలూరి పేట-నకరికల్లు వరకు పనుల నిర్మాణానికి త్వరలోనే టెండర్లు పిలుస్తారన్నారు. చిలకలూరిపేట లాంటి చోట 110 అడుగల మేర ఉన్న రహదారిని కూడా ఆక్రమించి ఒక కుటుంబం వారి సొంత ఆస్తిలా జాతీయరహదారికి, బీటీ రహదారికి మధ్య ఒక గోడ కట్టి ఇది తమ సొంత ఆస్తి అని చెప్పడం, దాన్ని కొందరు అధికారులు సమర్థించడం, కొంతమంది మీడియా ప్రతినిధులే ప్రశ్నించడం, మరికొంతమంది నిశ్శబ్దంగా ఉండటం అంతా చిత్రంగా చూశామన్నారు. చివరికి పసుమర్రు గ్రామస్థులు తిరగబడితే తప్పించి ఇది సాధించు కోలేని పరిస్థితిలో సమాజం ఉందంటే ప్రతిఒక్కరూ ఆలోచించుకోవాల్సి ఉందన్నారు. అనంతరం పట్టణంలో పునఃప్రారంభానికి సిద్ధమైన అన్న క్యాంటీన్ భవనాలను ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# జగ్గయ్యపేటలో తిరంగా యాత్ర



**జగ్గయ్యపేట, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** పట్టణంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా పట్టణంలోని పలు పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో తిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది. జాతీయ జెండాను చేత పట్టి జగ్గయ్యపేట పట్టణంలో పలు వీధుల్లో యాత్రలు నిర్వహించి అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ విచ్చేశారు వారు మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణ నియోజకవర్గ ప్రజలు ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కీసర రాంబాబు, అన్నెపాగ ప్రపుల్ల శ్రీకాంత్, కల్లూరి శ్రీవాణి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునరావు, ఎమ్మా ర్వో నాగరాజు, గణపవరపు అప్పారావు, పాపినేని వీరబాబు, యాంపొంగు రాజా, కరుణ్ చంద్, కాకాని అయోధ్య, కల్లూరి స్రవంతి పగిడిపర్తి తిరుపతిరావు టౌన్ ఎస్ఐ పద్మారావు ట్రాఫిక్ ఎస్ఐ గార్లు మరియు వివిధ శాఖ అధికారులు, హెచ్ఎం మాధవి లత ఆధ్వర్యంలో బాయ్స్ హై స్కూల్, తన్నీరు నాగేశ్వరావు. ఆధ్వర్యంలో విజ్ఞాన హై స్కూల్, ప్రిన్సిపల్ రమేష్ ఆధ్వర్యంలో జె ఆర్ సి, ప్రిన్సిపల్ తిరుపతిరావు ఆధ్వర్యంలో విశ్వ భారతి, ప్రిన్సిపల్ సుధీర్ ఆధ్వర్యంలో అమ్మానీ కాలేజ్, ప్రిన్సిపల్ సంపత్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర పాఠశాల నారాయణ,చైతన్య, చేగు, ప్రిన్సిపల్ ప్రసాద్ ఆధ్వర్యంలో నాగార్జున హై స్కూల్, పిటి మాస్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో లిటిల్ ఏంజెల్స్ హై స్కూల్, ప్రిన్సిపల్ రాజు ఆధ్వర్యంలో ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఉపాధ్యాయులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధనేకులలో ఇన్ఫోసిస్ మరియు ఐ సి టి అకాడమీ సౌజన్యములో ఉపాధి శిక్షణ





**విజయవాడ , ఆగస్టు 14, (ఆంధ్రపత్రిక):** ఐసిటి ప్రముఖ సాఫ్ట్ వెర్ సంస్థ స్థానిక ధనేకుల ఇంజనీరింగ్ కళాశాలలో ది: 14.08.24న ఇన్ఫోసిస్ టెక్నాలిజీస్, ఐసిట అకాడమీ వారి సహకారముతో బి. టెక్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు ఉపాధి శిక్షణ తరగతులు నిర్వహిస్తునట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవి కడియాల తెలిపారు. ఇన్ఫోసిస్ సంస్థ సిఎస్ఆర్ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని ఎంపిక చేసిన కొద్దీ కళాశాల విద్యార్థులకు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తునట్లు, అందులో తమ కళాశాల కూడా ఎంపిక కాబడి తమ విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నట్లు అయన తెలిపారు. 2025 వ సంవత్సరములో గ్రాడ్యువేట్ అవుతున్న బి. టెక్ విద్యార్థులలో సి ఎస్ ఇ,, AI ML, ECE, I.T బ్రాంచ్ విద్యార్థులకు అసైన్మెంట్ టెస్ట్ నిర్వహించి 65 మంది విద్యార్థులను ఈ శిక్షణ తరగతులకు ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

ఈ సందర్భములో శిక్షణ తరగతుల ప్రారంభకార్యక్రమములో ఐ సి టి అకాడమీ చెన్నయ్ రాష్ట్ర ప్రధాన మేనేజర్ దినేష్ ముఖ్య అతిధిగా పాల్గొని ఎంపిక అయిన విద్యార్థు లకు అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు.

నేటి మారుతున్న కాలానికి అనుగుణముగా కుత్రిమ మేధా వంటి అధునాతన సాంకేతిక మెళుకువలు మెరుగు పరుచుకొంటేనే ప్రస్తుత పోటీ ప్రపంచములో మంచి ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోగలరని, అందులకు తమ సంస్థ మరియు ఇన్ఫోసిస్ కార్పేరేట్ సామాజిక బాధ్యతగా నేటి ధనేకుల విద్యార్థులకు 3 వారాల ఈ శిక్షణ తరగ తులు నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ సందర్భముగా కళాశాల చైర్మన్ ధనేకుల రవీంద్ర నాథ్ ఠాగూర్ మరియు కళాశాల సెక్రెటరి ధనేకు ల భవాని ప్రసాద్ , డైరెక్టర్ రవి ప్రసాద్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గున్నారు.

# రాష్ట్రాన్ని క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం



**మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో మూడ్రోజులు సాగిన హ్యాండ్‌బాల్ పోటీలు -హ్యాండ్‌బాల్ పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** రానున్న అయిదేళ్లలో రాష్ట్రాన్నీ క్రీడారంగానికి కేంద్రబిందువుగా తీర్చదిద్దడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. సౌకర్యాల లేమి, కక్షసాధింపులకు దూరంగా ప్రతిభగలిగిన క్రీడాకారులు అందరినీ ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు, యువత శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడల ప్రాధాన్యాన్ని గుర్తించి ఆ మేరకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. చిలకలూరిపేట మండలం మద్దిరాలలోని జవహర్ నవోదయ విద్యాలయంలో దక్షిణ భారతదేశ జవహర్ నవోదయ విద్యాలయాల ప్రాంతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు బుధవారంతో ముగిశాయి. చివరిరోజు స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. మూడ్రోజుల పాటు ఈ క్రీడలు కొనసాగాయి. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి క్రీడలు నిర్వహించేందుకు మంచి వసతులు కల్పించారన్నారు. విద్యార్థులు హ్యాండ్‌బాల్ పోటీలోనే కాక అన్నిరకాల క్రీడల్లో పాల్గొని మంచి పోటీతత్వాన్ని తీసుకు రావాలన్నారు. ఆరోగ్యపరంగా గానీ మానసికంగా గానీ దృఢంగా ఉంటానికి ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడలు ఎక్కడ ఉంటే అక్కడ పోటీ తత్వం పెరుగుతుందని, విద్యా రంగం లోనూ అదేరకమైన పోటీతత్వం రావాలన్నారు. ఇక్కడ వేదికపైన ఉన్న తనతో పాటు చాలామంది గ్రామీణ ప్రాంతాల్లోనే విద్యన భ్యసించి ఈ స్థాయికి వచ్చామన్నారు.



జవహర్ నవోదయ విద్యా లయాల్లో సీట్లు పొంది చదువుకునే విద్యార్థులకు అపారమైన అవకాశాలు వస్తాయని, మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ విద్యాలయంలో మంచి ఉపాధ్యాయులు ఉన్నారని, ఎక్కడైతే మంచి ఉపాధ్యాయులు ఉంటారో అక్కడ నాణ్యమైన విద్య పొందే అవకాశం లభిస్తుందన్నారు. నాణ్యమైన విద్య అందించడం చాలా ముఖ్యమని, విద్యార్థులంతా బాగా చదువుకుని ఈ దేశంలో మంచి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ క్రీడల్లో 400 మందికిపైగా పాల్గొనడం సంతోషకరమని చెప్పారు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో చదువుకునే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలని, ఈ దేశంలో మంచి ఉన్నతస్థితిలో భాగస్వా మ్యం లభించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ సందర్భంగానే అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు చెప్పారు.

# నిర్వీర్యానికి గురైన బీసీ కుల కార్పొరేషన్లను పునర్జీవింప చేయాలి

## జాతీయ బిసి బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు



**గుంటూరు, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** నాయీబ్రాహ్మణ రజక కుమ్మరి కమ్మరి వడ్డెర మేదర బుడబుక్కల బోయ కృష్ణ బలిజ లాంటి అనేక బీసీ కులాల వారి ఆర్థిక అభివృద్ధి కోసం చేతి వృత్తులను పెంపొందించేందుకు కోసం గత కాలంలో ఎన్టీఆర్ హయాంలో ఆయా కులాల వారికి ఫెడరేషన్స్ ఏర్పాటు చేసి ఉన్నారు. అట్టి ఫెడరేషన్ లను గత ప్రభుత్వం కార్పొరేషన్ స్థాయికి పెంచి 56 ఫెడరేషన్ లాగా ఏర్పాటు చేయడమైనది ఫెడరేషన్ లను కార్పొరేషన్ స్థాయికి పెంచడం అంటే ఎంతో అభివృద్ధి చేసి ఉండాల్సింది పోయి ఏ ఒక్క కార్పొరేషన్కు ఒక్క రూపాయి నిధులు లేకుండా గత ఐదు సంవత్సరాలలో ఏ ఒక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టకుండా పూర్తిగా నిర్వీర్యానికి గురైన బీసీ కుల కార్పొరేషన్లను పునర్జీవింప చేయాలని జాతీయ బీసీ బహుజన ఫ్రంట్, నాయీబ్రాహ్మణ జేఏసీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ప్రతినిధి వర్గం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యురాలు గల్లా మాధవి ని కలిసి విజ్ఞాపన పత్రం అందజేయట మైనది. ఈ సందర్భంగా తాటికొండ నరసింహారావు మాట్లాడుతూ చేతివృత్తుదారులుగా ఉన్న బీసీ కులాలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వృత్తిపరంగా ఎంతో వెనుకబడి ఉన్నారు కావున వీరి యొక్క వృత్తులు సాధికారత కోసం ఆయా కార్పొరేషన్ల ద్వారా వృత్తి శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి 20 లక్షల రూపాయలు తగ్గకుండా 50 శాతం సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేయాలని చేతి వృత్తిదారుల అభివృద్ధి కోసం తోడ్పాటు అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు గల్లా మాధవి స్పందిస్తూ చేతి వృత్తులను అభివృద్ధి చేయటంలో తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో దృఢ సంకల్పంతో ఉన్నారని బీసీ కులాల కార్పొరేషన్స్ యొక్క సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి తప్పకుండా న్యాయం చేయడానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేని కలిసి విజ్ఞాపన పత్రం అందించిన వారిలో బి సి బహుజన ఫ్రంట్ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వేంపాటి విజయలక్ష్మి, నాయీబ్రాహ్మణ జేఏసీ గుంటూరు అర్బన్ కమిటీ కన్వీనర్ తిరువల్లూరు హరినాథ్ బాబు, బీసీ జిల్లా నాయకురాలుడి కె వకుళా దేవి నాయీ బ్రాహ్మణ సౌందర్య శాలల సంక్షేమ సంఘం గుంటూరు నగర ఉపాధ్యక్షులు పెద్దప్రోలు శ్రీమన్నారాయణ బహుజన నాయకులు డెన్నిస్రాయ్ తదితరులు ఉన్నారు.

# నేడు కె.ఎల్.పి స్కూల్లో ఘనంగా రోబోటిక్ సైన్స్ ఎక్స్ పో



**గుంటూరు, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** స్థానిక జె.కె.సి కళాశాల రోడ్డులోని డా కె.ఎల్.పి. పబ్లిక్ స్కూల్లో పాఠశాల సెక్రటరీ , కరస్పాండెంట్ డా. కె. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డా కె.ఎల్.పి. పాఠశాలలో కిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ రిటైర్డ్ హెచ్.ఓ.డి తుమ్మల శ్రీనివాసరావు పర్యవేక్షణలో రోబోటిక్స్ సైన్స్ ఎక్స్ పో జరుగుతుందని తెలియజేశారు. భవిష్యత్ లో కంప్యూటర్ రంగంలో జరగబోవు మార్పులను ఆర్టిఫిషియల్ ఇంటిలిజన్స్ మెషిన్ లెర్నింగ్ మరియు డికోడింగ్, ఎన్కోడింగ్లను గురించి తెలియజేస్తూ ఈ సైన్స్ ఎక్స్పోలో హోమ్ రిలేటెడ్ సెన్సార్స్, ఎగ్రికల్చర్ సెన్సార్, హెల్త్కేర్, పర్యావరణానికి సంబంధించిన రోబోస్ ను తయారు చేస్తూ ఒక వర్క్ షాప్ నిర్వహించి డా.కె.ఎల్.పి విద్యార్థులచేత ప్రదర్శన జరుగుతుందని తెలియజేశారు. తుమ్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే సెన్సారీ రోబోస్ ను, వర్షం రాకను ముందుగానే తెలియజేసే సెన్సార్ ను విద్యార్థుల చేత తయారుచేయించి ప్రదర్శింపజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డా రాయపాటి శ్రీనివాసరావు, మరియు శ్రేష్ఠ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా? గొట్టిపాటి నాగార్జున విచ్చేయుచున్నారని తెలియజేశారు. స్కూల్ ప్రిన్సిపల్ జి.రత్తయ్య మాట్లాడుతూ డా కె.ఎల్.పి పబ్లిక్ స్కూల్లో అత్యాధునిక సదుపాయాలతో 84 కంప్యూటర్లతో, 2 కంప్యూటర్ ల్యాబ్లతో పిల్లల భవిష్యత్ అవసరాలకనుగుణంగా సి.బి.యస్.ఇ బోర్డు అనుసంధానంతో పైథాన్ మరియు సి ప్లస్ అనే కంప్యూటర్ భాషలను నేర్పిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నగరంలోని అన్ని పాఠశాలలను ఆహ్వానించడం జరిగింది. ఆగస్టు 15, 16 తేదీలలో ఉదయం గం. 10.00 నుండి సాయంత్రం గం.4.00ల వరకు ఈ రోబోటిక్స్ ఎక్స్ పో నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

# విజయవంతమైన రెగ్యులర్ మెడికల్ క్యాంపు




**నూజివీడు, ఆగస్టు 14, (ఆంధ్రపత్రిక ) :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ,లయన్స్ క్లబ్ ఆఫ్ నూజి వీడు గ్రేటర్,జనవిజ్ఞాన వేదిక ల సంయుక్త ఆధ్వర్యములో,జీబీఆర్ ఫౌండేషన్ డా. గోపాళం శివన్నా రాయణ , కోమలి సౌజన్యంతో నూజివీడు వికాస్ డిగ్రీ కళాశాలలో బిపి,షుగర్,ఫిట్స్, పెరాలసిస్ లకు జరిగిన రెగ్యులర్ మెడికల్ క్యాంపు లో మొత్తం 186 మందికి మందులు అందచేయటం జరిగింది. ఈ కాంప్ లో నూజివీడు ప్రముఖ వైద్యులు డా.వి .రాఘవరావు పేషెంట్లను పరీక్షించి చక్కటి సూచనలు ,సలహాలు ఇచ్చారు. వారికి ధన్యవాదములు. గత మెడికల్ కాంప్ నకు,ఈ మెడికల్ లో కూడా షుమారు 200 మందికి టిఫిన్ అందచేసిన పట్టణ ప్రముఖులు పైడి అనిల్ కుమార్ (రోటరీ క్లబ్ ఆఫ్ నూజివీడు మాంగో టౌన్ )కి ధన్యవాదములు. ఈ కాంప్ విజయవంతం చేసిన ఆర్గనైజర్లు అందరికీ కృతజ్ఞతలు.

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల

300 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ

గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బత్తుల

# ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేద్దాం







**కోరుకొండ, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**మహోజ్వల చరిత్ర గల దేశ సమగ్రత కాపాడడం మనందరి కర్తవ్యమని, అందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు వరుసగా మూడో సంవత్సరం 'హర్ ఘర్ తిరంగా'కార్యక్రమాన్ని జరుపుకుంటున్నా మని రాజానగరం ఎమ్మెల్యే భక్తులు బలరామకృష్ణ అన్నారు. ఇంటింటా జాతీయ జెండా అనే ఈ కార్య క్రమం విస్తృత కార్యక్రమంగా మారడం ఆనందకర విషయం అని తెలిపారు. తెలుగు వాడైన పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల జాతీయ జెండా ప్రతి ఇంటిపై ఎగరడం మనకు మరింత ప్రత్యేకం, గర్వకారణం అని, ప్రతి ఇంటిపై, ప్రతి కార్యాలయంపై త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడిద్దాం అని వెల్లడించారు. స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా రాజానగరం మండల కార్యాలయం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు 2,000 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర రంగాల వారు అతిపెద్ద భారతీయ జాతీయ జెండాను చేతబట్టి బుధవారం నిర్వహించిన భారీ ర్యాలీలో రాజానగరం నియోజక వర్గం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ ఈకార్యక్రమంలో జనసేన, తెలుగు దేశం, బిజెపి పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.



# హైకోర్టు ఆదేశాలపై కస్తూరిబా స్కూలును తనిఖీ చేసిన కొత్తవలస కోర్టు సివిల్ జడ్జి

స్కూలు నిర్వహణ పట్ల సంతృప్తి చెందిన డాక్టర్ సముద్రాల విజయచందర్...







**వేపాడ,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**హై కోర్టు ఆదేశాల మేరకు మండల కేంద్రం వేపాడ శివారు బక్కునాయుడుపేట కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను బుధవారం కొత్తవలస కోర్టు సివిల్ జడ్జి డాక్టర్ సముద్రాల విజయచందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ అందుతున్న విద్యా వైద్యం, బోజన వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. నెలలో రెండు సార్లు వైద్యులు, వైద్య సిబ్బంది వచ్చి వైద్యపరమైన పరీక్షలు నిర్వహించేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్మయికి ఆయన సూచించారు.అనంతరం స్టోర్ రూంలో గల అన్ని ప్రొవిజన్స్‌ను పరిశీలించి ప్రభుత్వం సరఫరా చేస్తున్న ప్రతి వస్తువు తాజాగా ఉందో లేదో ఎప్పటికపుడు పరిశీలించాలన్నారు. అలాగే వంటగదిని, వంటకాలు రుచికరంగా ఉన్నది లేనిది పరిశీలించారు.
విద్యార్థుల టాయ్ లెట్స్, డార్మిటరీలను, ఆర్వో ప్లాంట్, ఇంటరాక్టివ్ ఫాట్ ప్యానెల్‌లను, ఇంటర్ కాలేజి భవనాలను కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరోసారి స్కూలు పరిశీలనకు వస్తానని మరింత మెరుగైన ఫలితాలు సాధించా లని ప్రిన్సిపాల్ కిరణ్మయికి, సిబ్బందికి సూచించారు.
ఈ తనిఖీలో ఆయన వెంట కోర్టు సిబ్బందితో పాటు న్యాయవాదుల సంఘంకార్యదర్శి డి.శ్రీనివాస్, కోశాధికారి జి.వి రమణ, జాయింట్ కార్యదర్శి జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపూడి మాజీ ఎంపీటీసీ మృతికి జక్కంపూడి పరామర్శ



**కోరుకొండ, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కనుబొజ్జి నాగేశ్వరమ్మ ఇటీవల కాలంలో మృతి చెందటంతో తూర్పు గోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా గ్రామ కమిటీ ప్రెసిడెంట్ మేకా రాజు అత్తయ్య ఇటీవల కాలంలో మృతి చెందటతో చెందడంతో ఆ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలగాడ చర్చిలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు ఫాస్టర్ ఫిలిప్ డేవిడ్‌కు ఘన సన్మానం



**వేపాడ,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**నియోజకవర్గంలని జామి మండలం కలగాడ గ్రామంలో ఫాస్టర్ టి.ఇస్రాయిల్ సంఘంలో చర్చి డెడికేషన్,వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేపాడ మండలం జాకేరు చర్చి ఫాస్టర్, ఎస్.కోట నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన శుభ సందర్భంగా జి.ఫిలిప్ డేవిడ్‌కు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్మానం చేసిన జామి సేవకులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకల్లో నియోజకవర్గ కమిటీ సభ్యులు ఫాస్టర్ కె.భాస్కరరావు,వైస్ ప్రెసిడెంట్ ఫాస్టర్ కె.డేవిడ్,కె. దేవ ప్రసాద్, జి.సునీల్ కుమార్ ఎస్.సువర్ణ రాజు, కె.తిమోతి పలువురు దైవజనులు, క్రైస్తవ సోదరులు,సోదరీమణులు హాజరయ్యారు.

## మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డికి ఘనస్వాగతం



**కోరుకొండ, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తూర్పుగోదావరి జిల్లాకు వచ్చారు. మాజీ మంత్రి సత్యనారాయణ సోదరుడు ఇటీవల మృతి చెందడంతో ఆకుటుంబాన్ని పరామర్శించేందుకు హైదరాబాదు నుండి మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఇక్కడ నుండి కిరణ్ కుమార్ రెడ్డి రోడ్డు మార్గంలో జిల్లాలోని పెనుమంట్ర బయలుదేరి వెళ్లారు. ఎయిర్ పోర్టుకు చేరుకున్న కిరణ్ కుమార్ రెడ్డికి భారతీయ జనతా పార్టీ రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి, బిజెపి నాయకులు మోదీ సత్తిబాబు, ఎం రజిని, తదితర బీజేపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## రాష్ట్ర ప్రభుత్వం నుంచి గాంధీబాబుకు ప్రత్యేక ఆహ్వానం



**వి.ఆర్.పురం.ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** ఏ.యస్.డి.స్.స్వచ్ఛంద సంస్థ అధినేత గాంధీ బాబు చేసిన సేవలకు ఏదోఒక రూపంలో గౌరవం తప్పక దక్కుతుంది. అందులో ఒక్కరు మన్యం గాంధీగా పిలవబడే స్వచ్ఛంద సంస్థ అధినేత ఉండవల్లి గాంధీ బాబు ఆపత్కర సమయాల్లో గిరిజన గ్రామాల్లో ఆయన చేసిన సేవలకు గాను అనేక పురస్కారాలు ఆయన్ను వరించాయి. వలస గిరిజన గ్రామాల అభివృద్ధిలో ఆయనొక మైలు రాయి. ప్రపంచాన్ని కోవిడ్ మహమ్మారి కబళించిన సమయాల్లో గిరిజనాన్ని హక్కున చేర్చుకొని ప్రపంచ విపత్తు నుండి గిరిజనాన్ని కాపాడింది. గతంలో ఆయన బాలలహక్కుల కమిషన్ సభ్యులుగాను సేవలు అందించారు. ప్రస్తుతం విజయవాడ రాజ్ భవన్‌లో నేడు జరగబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఆయన పేరుపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## హర్ గర్ తిరంగా యాత్ర విజయవంతం



**రౌతులపూడి,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** దేశ ప్రధానిమంత్రి నరేంద్ర మోడీజీ పిలుపుమేరకు బిజెపి,టిడిపి, జనసేన మండల అధ్యక్షుడు చిలుకూరి రామకుమార్ మరియు కాకినాడ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఉమ్మడి వెంకట్రావు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు . అందులో భాగంగా రౌతులపూడి మండలంలో పలు గ్రామాలలో హర్ఘర్ తిరంగా యాత్ర (బైక్ ర్యాలీ) నిర్వహించారు. జాతీయ భావాలను, జాతీయతను ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలన్నారు. భారత జాతి గొప్పతనాన్ని చాటి చెప్పేలా దేశభక్తిని ప్రదర్శించాలన్నారు. భారత జాతి గొప్పతనాన్ని ఇనుమడింపజేసే జాతీయ పతాకాన్ని ప్రతి ఇంటిపై ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు చిత్రా పాపారావు, మండల అధ్యక్షుడు ఊట శ్రీను, యనుముల రాజా, పొన్నాడ శ్రీనివాస్, లవుడు శ్రీను, బుర్ర శ్రీను,మానివెల్తి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# 37 గ్రామాల నోటిఫికేషన్ బ్రతికించడానికి నోటీసులు ఇచ్చేది?

ఆ ప్రభుత్వం వెళ్లిపోతు చేసింది లేదు?

ఈ ప్రభుత్వం వచ్చి ఉద్ధరించింది లేదు?

నిర్వాసితులకు గుదిబండగా మారిన బ్యాక్ వాటర్?

1715 గృహాలు ఉన్న పంచాయతీలో 5 వందల మందికి కూడా ఇవ్వడానికి కారణం ఏంటి?



**కూనవరం.ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**గత వైసీపీ ప్రభుత్వం 2022 వచ్చిన వరదల్లో చిక్కుకొని నానా అగచాట్లు పడ్డ ముంపుగ్రామాల నిర్వాసితులకు తగు న్యాయం చేయడానికి మునిగిన గ్రామల్లో కాంటూరు లెక్కలు లాడార్ సర్వే ద్వారా ఫస్ట్ ప్రేయరిటీ గ్రామాల క్రింద 37 గ్రామాల్లో ఇళ్ల సర్వేలు నిర్వహించి హౌస్ నోటిఫికేషన్‌లు వేశారు. ప్రతి పంచాయతీకి గ్రామ సభలో పెట్టి ఇళ్ల సర్వేలు చేసి మాయ చేసి చేశారుగాని పరిహారం విషయం ముందుకు సాగలేదు. అప్పట్లో "ఆ హడావిడికి నష్టపరిహారం ఈ గ్రామాలకు ఇస్తారని 37 గ్రామాల ప్రజలు ఏంతో ఆశ పడ్డారు. కానీ ఆ వ్యవహారం మొదటికే వచ్చింది. 2013 భూసేకరణ చట్ట ప్రకారం నోటిఫికేషన్ జారీ చేసిన ఒక ఏడాది కాలంలో నిర్వాసితులకు అన్ని రకాలుగా పరిహారం చెల్లించాలని కొన్ని అధికారిక కారణలు వల్ల పరిహారం ఇవ్వలేనప్పుడు ఇంకొక ఏడాదికి దానిని పొడిగింపు చేసుకోవచ్చు.. వచ్చే నెలలో ఆ నోటిఫికేషన్‌ల గడువు ముగుస్తుంది.. నోటిఫికేషన్ చెల్లుబాటులో ఉండేందుకు అధికారులు అక్కడడక్కడ గ్రామాల్లో ఇంటి విలువ కట్టిన నోటీసులు ఇస్తున్నరు. అవి కొందరికి కొర్రీలు పెట్టి? వి.ఆర్.పురం.లోని ధర్మ తాళ గూడెం లో 29 మందికి అప్పుడు నోటీసులు ఇప్పటికి ఇవ్వలేదు. ఇప్పుడు600 ఇల్లు సుమారు ఉన్న వడ్డి గూడెం గ్రామంలో 3వందల మందికి నోటీసులు ఇవ్వడానికి రాగా గ్రామంలో నిర్వాసితులు అందరి కి ఇంటి విలువ నోటిసులు ఇస్తేనే తీసుకుంటామని చెప్పగా అధికారులు వెనుక కు వెళ్లిపోయారు. కొస మెరుపు ఏమిటంటే వడ్డీ గూడెం పంచాయతీ లో 1715 ఇల్లు ఉంటే (ఇంకా కొన్ని గృహాలు కలపాలి) 350 ఇళ్ల కు విలువ కట్టి నోటిసులు ఇవ్వడం ఎంత వరకు సమంజసం. దాదాపు రెండు ఏళ్ళ నుండి ఇళ్ళ విలువ కట్టలేని అధికారులు ఎంత గొప్పగా ఉద్యోగం చేస్తూన్నారో అర్థం అవుతుంది. జిల్లాలో అధికారులు చట్టాలు పాటించారా నోటిఫికేషన్ సమయం ముగుస్తుందని బాధ్యత లేని వ్యవహారం చేయడం కరెక్టే నా? 2013 చట్టంలో సృష్టంగా ఉంది. రెండేళ్ళకు నోటిఫికేషన్ ఆయస్సు ముగుస్తుందని చట్టాలు ఆమోదాలు చేసి రాజ పత్రాలు విడుదల చేయడమే గాని అవి ప్రభుత్వాలు అమలు చేయవా? ప్రజల కే చట్టాలా? ప్రభుత్వాలు ఇవి పాటించవా? స్థానికంగా ఉన్న నాయకులు నుంచి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా నాయకులు గా అధికారంలోకి వచ్చిన తర్వాత నాయకులుగా వీరు ప్రభుత్వ పెద్దల మాటకు కట్టుబడి ఉంటారు గాని ప్రజల సంక్షేమం కోసం పాటుపడరు? ప్రతిపక్షాలు వున్నప్పుడు ప్రజల పక్షాన..ఉన్న వీరు అధికారంలోకి వచ్చిన తర్వాత చేసింది..చేసేది ఏమిటి? స్థానిక నాయకులు అధికారులు ముంపుగ్రామాల దుర్భరమైన పరిస్థితులు ప్రభుత్వ పెద్దలకు తెలియజేస్తూ వారిపై ఒత్తిడి తెచ్చి ముంపుగ్రామాల నిర్వాసితులను ఆదుకోవాలి. మొన్నటి 36 గ్రామాల నిర్వాసితులకు ఐన పరిహారం విషయంలో ముందుకు పోతే నిర్వాసితులకు నమ్మకం కలుగుతుంది. ఫస్ట్ ప్రేయరిటీ గ్రామాల్లో ఇచ్చారు. మనకు తొందల్లో ఇస్తారని మిగిలిన వారికి చెప్పవచ్చు. ప్రతి సంవత్సరం వరదలకు ముంపుగ్రామాల ప్రజలు ఇంట్లో ఉన్న సామాన్లు తరలింపు కే ఐదు వేల నుండి ఆరు వేల వరకు ఖర్చులు పెడుతున్నరు. ప్రభుత్వం ఇచ్చే మూడు వేలు ఏ మూలకు వస్తాయని వారు ఆవేదన చెందుతున్నారు. వరదలు లేని కాలంలోనే ముంపు గ్రామాల్లో ఉపాధి లేక పట్టణాలకు వలస వెళ్లిన కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. అలాంటప్పుడు వరదల్లో ఉన్నప్పుడు గ్రామాల్లో ఉపాధి దొరుకుతుందా? పోలవరం నష్టపరిహారం ఇచ్చేటప్పటికీ ముంపుగ్రామాల వారు పూర్తిగా అప్పుల్లో మునిగిపోతారు. ప్రభుత్వం అప్పుడు చేతులు దులుపుకొంటానికి పరిహారం ఇచ్చినట్లుగా ఉండుంది తప్ప? నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చినట్లుగా ఉండదు.ఇక్కడ ఉన్నవాడికి ఉపాధి లేదు బ్రతుకు దేరువు కోసం బయటకు వెళ్లిన వారి పరిహారం రాదు అని ఆందోళన? గతంలో వైసీపీ ఎమ్మెల్యే ధనలక్ష్మి రేషన్ కార్డ్ ఉన్న వారి అందరికి ఆర్.అండ్.ఆర్ ఇస్తామని హామీ ఇచ్చారు. బ్రతకటానికి బయట కు వెళ్ళిన వారికి వరద సొమ్ము ఇవ్వడానికి అభ్యంతరం తెలిపారు. మరి ఆర్.అండ్.ఆర్.పరిస్థితి ఏమిటి? ఈ సమస్యపై ఈ 37 గ్రామ ప్రజల తీవ్ర ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే శిరీష దేవి ప్రత్యేకంగా ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి ఫస్ట్ ప్రేయరిటీ గ్రామాల్లో వెలుగులు తేవాలని ముంపుగ్రామాల వాసులు కోరుతున్నారు.

# దోమల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ



**- జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్**

**విశాఖపట్నం, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**నగర పరిధిలోని నీటి కొలనులలో దోమలు వృద్ధి చెందకుండా చర్యలు చేపట్టేందుకు డ్రోన్స్ స్ప్రేయింగ్ యంత్రాలు ఎంతో ఉపయోగపడతాయని, జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన రెండవ జోన్ పరిధిలోని ఎండాడ చెరువులో దోమలు వృద్ధి చెందకుండా మలేరియా లార్వల్ ఆయిల్ ను డ్రోన్ల ద్వారా వెదజల్లే ప్రక్రియను, అలాగే సమీపంలో ఉన్న రెడ్యూస్ రిసైకిల్ రియూజ్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడం చేపట్టేందుకు డ్రోన్స్ స్ప్రేయింగ్ యంత్రాల సహకారం అవసరమని, నీటి కొలనులలో దోమలు లార్వల్ ను అరికట్టేందుకు డ్రోన్ల సహకారంతో స్ప్రేయింగ్ చేసేందుకు వీలుగా నగరంలో గల కిసాన్ డ్రోన్స్ స్ప్రేయింగ్ సర్వీస్ వారు తీసుకు వచ్చిన డ్రోన్స్ పనితీరును స్వయంగా పరిశీలించడమైనదన్నారు. ఈ డ్రోన్స్ ద్వారా నీటి కొలనులలోనే కాకుండా పిచికారీ చేయడానికి వీలులేని ప్రాంతాల్లో వీటి ద్వారా స్ప్రేయింగ్ చేయించి దోమల వృద్ధిని అరికట్టవచ్చునన్నారు. ఎండాడ చెరువులో వర్షపు నీరు చేరేందుకు వీలుగా సమీపంలోనున్న కల్వర్ట్ లను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని, చెరువును ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం సమీపంలో ఉన్న త్రిబుల్ ఆర్ సెంటర్‌ను పరిశీలించి ప్రజల వినియోగానికి, పిల్లల ఆటవస్తులకు పనికిరాని వస్తువులతో తయారుచేసిన బొమ్మలు మొదలైనవి ఉండే విధంగా నిర్వహణ చేపట్టాలని జోనల్ కమిషనర్ శైలజ వల్లి ను కమిషనర్ ఆదేశించారు. ఎండాడ త్రిబుల్ ఆర్ సెంటర్ ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలానికి రక్షణ గోడను వెంటనే నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ఆ స్థలం వద్ద వున్న అనధికార బడ్డీలను వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళికా అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్ డి.వి.రమణమూర్తి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎ.ఎం.ఒ.హెచ్. సురేష్, టి.పి.ఒ. విశ్వనాద్, తదితరులు పాల్గొన్నారు.

# విఎంఆర్‌డిఏ లేఅవుట్ ప్లాన్‌లపై సమీక్ష



**విశాఖపట్నం, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**సమావేశ మందిరంలో జరిగిన ప్రణాళికా విభాగపు సమీక్షా సమావేశంలో మెట్రోపాలిటన్ కమీషనర్ కెఎస్.విశ్వనాథన్, ప్రణాళికా విభాగపు ఉద్యోగుల ఈ ఆఫీస్ వ్యక్తిగత లాగిన్‌లో పెండింగ్ ఫైల్స్ స్టేటస్‌ను పరిశీలించి సంబంధిత అసిస్టెంట్ల నుంచి వివరణను కోరిన పిమ్మట, లేఅవుట్ దరఖాస్తుదారులు ఆఫీస్ చుట్టు తిరగకుండా, అనవసర కాలయాపన లేకుండా ఫైల్ డిస్పోసల్ ప్రక్రియను వేగవంతం చేయాలని, కోర్టు కేసు సంబంధిత ఫైల్ లలో కౌంటర్ అఫిడవిటలను సకాలంలో దాఖలు చేయడంలో అలసత్వం వహించవద్దని, పాత దస్త్రాలు అన్నింటినీ స్కానింగ్ చెసి రికార్డు రూమ్‌లో భద్రపరిచే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంస్థకు చెడ్డపేరు తీసుకొచ్చే విధముగా వ్యవహరించే ఉద్యోగులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, అటువంటివారిపై కఠిన చర్యలు తీసుకొనే విషయంలో వెనకాడబోమని, పని తీరు మార్చుకొని, ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఉద్యోగులను హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్యదర్శి కీర్తి, చీఫ్ అర్బన్ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, జాయింట్ డైరెక్టర్ శిల్పా, ప్లానింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని బైక్ ర్యాలీ

**అనకాపల్లి. ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగిన హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీలో పార్లమెంటు సభ్యులు సిఎం రమేశ్ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ మల్ల సురేంద్ర నాయకులు కార్యకర్తలు అభిమా నులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు .అంతకుముందు నెహ్రూ చౌక్ జంక్షన్ లోని భారతరత్న డా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నెహ్రూ చౌక్ జంక్షన్ నుండి పెరుగు బజార్ మీదుగా సుంకరమెట్ట కూడలి వరకు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. వారితో పాటు టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు యలమంచిలి టీడీపీ ఇంఛార్జి ప్రగడ నాగేశ్వరరావు,బుద్దనాగ జగదీష్ పాల్గొన్నారు.

## 36వ వసంతంలో అడుగుపెట్టిన అప్పన్న అన్నదాన పథకం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈవో దంపతులు**



**విశాఖపట్నం, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరహాలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం నిత్యాన్నదాన పథకం 35 ఏళ్లు పూర్తి చేసుకుంది. బుధవారం నాటికి 36వ వసంతంలోకి అడుగు పెట్టింది. ఈ సందర్భంగ ఆలయ అర్చక వర్గాలు అన్నదానము భవనంలో ఈవో సింగాల శ్రీనివాస్ మూర్తి దంపతులచే ప్రత్యేక పూజాది కార్యక్రమాలు జరిపించారు. అనంతరం భక్తులకు ఈవో దంపతులుతో పాటు ఏఈవో లు నక్కాన ఆనంద్ కుమార్, పాలూరి నర్సింగ రావు, దేవస్థానం మాజీ ధర్మ కర్త, దాత గంట్ల శ్రీనుబాబులు చేతులు మీదుగా వివిధ రకాల రుచులుతో కూడిన ప్రత్యేక ఆహార పదార్థాలు వడ్డించారు. దశమి నాడు ఎంతో రుచికరమైన. భోజనాలను భక్తులు తృప్తిగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఈవో పాత్రికేయుల తో మాట్లాడుతూ, ప్రస్తుతం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నిత్యాన్న దాన పథకానికి 35 కోట్ల 55 లక్షలకు పైగా డిపాజిట్లు ఉన్నట్లు చెప్పారు. భక్తులు సమర్పించిన విరాళాలను బ్యాంకుల్లో భద్రపరిచి తద్వారా వచ్చే వడ్డీ ఆదాయంతో నిత్యాన్న దాన భోజన పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. త్వరలోనే ఆన్ లైన్‌లో కూడా భక్తులు నుంచి విరాళాలు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్న ట్లు ఈవో చెప్పారు. అప్పుడు ప్రపంచవ్యాప్తంగా సింహాద్రినాధుడు నిత్యాన్న దాన పథకానికి భక్తులు విరాళాలు అందజేసేందుకు మరింత సులభతరమైన అవకాశం కలుగుతుందన్నారు. ఇందుకోసం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుతో సంప్రదింపులు చేశామన్నారు. భక్తులకు మెరుగైన భోజన సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా నిత్యాన్నదాన పథకాన్ని కొనసాగిస్తున్నట్లు ఈవో వివరించారు. ప్రస్తుతం మధ్యాహ్నంతో పాటు రాత్రిపూట కూడా భక్తులకు అన్నప్రసాదం అందుబాటులో ఉంచినట్లు వివరించారు.. తొలుత ఆలయ ఆస్థానాచార్యులు టిపి.రాజగోపాల్, ప్రధాన అర్చకలు ఇరగవరపు వెంకటరమణాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు. పర్యవేక్షకులు పిళ్ళా శ్రీనివాస్, పిఆర్ఓ అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు. అన్నదానం అధికారులు, సిబ్బంది ఇలా ప్రతీ ఒక్కరికి ఈ సందర్భంగా ఈఓ అభినందనలు తెలిపారు.

## ఐఐఎం తాగునీటి పైప్ లైన్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- అధికారులను ఆదేశించిన కలెక్టర్ హరేంధిరప్రసాద్**



**విశాఖపట్టణం, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** జిల్లాలో గంభీరంలో ఏర్పాటు చేస్తున్న ఐఐఎం ఇనిస్టిట్యూట్ కి తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టిన భూగర్భ పైప్ లైన్ల పనులను త్వరగా పూర్తి చేయాలని, సంబంధిత అధికారులను కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులను పూర్తి చేసి తాగునీటిని అందించాలని సూచించారు. ఐఐఎం ఇనిస్టిట్యూట్ కాన్ఫరెన్స్ హాలులో ఈ మేరకు బుధవారం ఉదయం ఆర్.డబ్ల్యు.ఎస్., ఐఐఎం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గోస్తనీ నదిలో బోని నుంచి 12.5 కి.మీ. మేర పైప్ లైన్ ఏర్పాటు చేసి ఐఐఎంకు తాగునీటి సరఫరా చేయాల్సి ఉందని ఇప్పటి వరకు 6 కి.మీ. మేర పనులు పూర్తయ్యాయని ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. తెలిపారు. నేషనల్ హైవే, ఆర్అండ్‌బి విభాగం నుంచి క్లియరెన్స్ వచ్చాక మిగిలిన పనులను పూర్తి చేస్తామని కలెక్టర్ కు చెప్పారు. ఇప్పటి వరకు జరిగిన పనుల పురోగతిని వివరించారు. ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. కృష్ణారెడ్డి, ఈఈ ఆర్.వి.ఎస్. చౌదరి, ఐఐఎం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవ ఘట్టాలు.. ఆకట్టుకున్న నృత్యాలు




**అనకాపల్లి,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**సిఐటియు అనకాపల్లి చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహరావు మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమం కోసం అనేకమంది ప్రాణాలు అర్పించారనీ ఏడు ప్రభుత్వాలు స్వతంత్ర ఫలాలను ప్రజలకు అందకుండా చేస్తున్నాయని కులం మతం పేరుతో ప్రజల మధ్య తేలికలు తీసుకొస్తున్నారని నాడు కులమతాలకు అతీతంగా ప్రజలందరూ బ్రిటిష్ వాడిని దేశం నుంచి వెళ్లగొట్టారని అదే స్ఫూర్తితో మన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కే లోకనాథం సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆ శంకరరావు జై కోటేశ్వరరావు కార్యదర్శులు గోనేరు వరలక్ష్మి ఉపాధ్యక్షులు గణిసెట్టి సత్యనారాయణ రంగల రాము జయము నాయుడు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డిడి.వరలక్ష్మి రైతు సంఘం నాయకులు జి.నాయుడు బాబు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ ఎస్ రమణ వెంకటేశు బీసెంట్ అప్పారావు నిమ్మకాయల అజయ్ డి.శ్రీను తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమంలో నిర్వహించారు.

## గోకవరం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ఎమ్మెల్యే నెహ్రూ



**గోకవరం, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**ప్రతి ఇంటిపై తివర్ణ పతాకం ఎగరాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. గోకవరంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ఎమ్మెల్యే నెహ్రూ పాల్గొన్నారు. గోకవరం ఎంపీడీవో గోవింద్ అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, నాయకులు, ప్రజలు హాజరయ్యారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి విద్యార్థులతో ఎమ్మెల్యే నెహ్రూ జాతీయ పతాకం చేతపట్టి భారీగా ర్యాలీ చేపట్టారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో, ప్రతి ఇంటిపై జాతీయ త్రివర్ణ పతాకం రెపరెపలాడాలని ఎమ్మెల్యే నినదించారు 600 అడుగుల భారీ త్రివర్ణ పతాకంతో పలు కళాశాలలు, పాఠశాలలు, విద్యార్థులు పాల్గొని స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, భారత్ మాతకు జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ వై సరస్వతి, డిప్యూటీ తహసిల్దార్ ఏ రజని, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, ప్రజలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు



**గోకవరం, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**గోకవరం మండలం పెంటపల్లి గ్రామంలో మాతృశ్రీ ముత్యాలమ్మ అమ్మవారు ఐదు రోజులు జాతర మహోత్సవాల సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల జూనియర్ కళాశాల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మిర్తిపాటి వెంకట శ్రీనివాస్ దంపతులు, మారిశెట్టి శివ దంపతులు, అమ్మవారికి కుంకుమర్చన, పూజలు, హోమం నిర్వహించారు. భక్తుల సమక్షంలో మొదటిరోజు కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్టు కమిటీ వారు తెలిపారు. అదేవిధంగా మిగిలిన నాలుగు రోజులు కార్యక్రమాల్లో వివిధ గ్రామాల నుండి జరుగు కార్యక్రమంలో అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.



స్వాతంత్ర్య వేడుకలకు ముస్తాబయిన ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం...



విద్యుత్ కాంతులతో వెలుగుతున్న కలెక్టర్ ఆఫీస్..

## జనసేన పార్టీ మండల అధ్యక్షుడుగా పోలిశెట్టి రాజేష్ కొనసాగింపు

**అయినవిల్లి,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం, మండల జనసేన పార్టీ సమావేశము జరిగినది. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రస్తుతమున్న పోలిశెట్టి రాజేష్‌ను జనసేన పార్టీ అధ్యక్షుడుగా కొనసాగింపు, పార్టీ ఇచ్చిన్నానికి కారకుడైన నాయకుడు పార్టీ నుండి బహిష్కరణ, చేయాలనిమండల కమిటీని పూర్తిస్థాయిలో నియామకం చేయడం. ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల కమిటీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం. పార్టీ సభ్యత్వానికి కష్టపడిన కార్యకర్తలకు సన్మానం చేయడం. పార్టీ కోసం నిరంతరం కష్టపడి చేసిన వారికి సముచిత స్థానం కల్పించడం. పార్టీ సమావేశంలో తీర్మానం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాలనీలో జిల్లా వైద్యాధికారి పర్యటన



**విశాఖపట్నం, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు, అంబేద్కర్ కోలనీ, బాపూజీ నగర్, భవాని గార్డెన్స్ పట్టణ ఆరోగ్య కేంద్రములను సందర్శించారు. అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను, ఆక్టివ్ సర్వేలేన్స్ అఫ్ మలేరియా డెంగ్యూ, అడల్ట్ బి.సి.జి.వాక్సిన్, సెషన్ ప్లానింగ్, లబ్దిదారుల జాబితా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఎనిమియా మీద ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సూపర్ వైజర్స్‌ను లబ్దిదారులను గుర్తించి ప్రతీ గర్భిణీ స్త్రీకు ఐరన్ మాత్రలు అందచేయాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఉమావతి, నాగభూషణం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముడసర్లోవ చిల్డ్రన్ పార్కు పనుల ఆలస్యంపై జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్ ఆగ్రహం

**- జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్**



**విశాఖపట్నం, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్ 2, 12వ వార్డు ముడసర్లోవ ప్రాంతంలో నిర్మితమవుతున్న చిల్డ్రన్ పార్క్ పనులు ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీరింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశించారు. బుధవారం ఆయన ముడసర్లోవ చిల్డ్రన్ పార్క్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పర్యటనలో కమిషనర్ సంపత్ కుమార్ ముడసర్లోవ పాత నర్సరీ ప్రాంతంలో చేపట్టిన చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను పరిశీలించి, పార్కు నిర్మాణం కోసం మంజూరు చేసిన పనులను ఆలస్యం చేయడంపై ఆరా తీస్తూ, పనులు ఆలస్యం చేయడం వలన సమయం వృధా కావడమే కాకుండా ఆర్థిక నష్టం కూడా జీవీఎంసీ కలుగుతుందని ఇంజినీరింగ్ అధికారులపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్కులో ప్రస్తుతం ఉన్న చెట్లను తొలగించకుండా నిర్మాణాలు చేపట్టాలని, కొన్నిచోట్ల నిర్మాణాలకు అడ్డంగా ఉన్న చెట్లను మరొక చోటుకు ట్రీ ట్రాన్స్ లోకేషన్ చేయాలన్నారు. పార్కులో ఓపెన్ ఎయిర్ థియేటర్, చిల్డ్రన్ ప్లే ఏరియా, వాకింగ్ ట్రాక్, 15 సంవత్సరాల పిల్లల వరకు కావలసిన అన్ని ఆట పరికరాలు, టాయిలెట్లు, త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ముడుసర్లోవ ప్రాంతంలో పిల్లల కోసం ప్రత్యేకంగా కల్పిస్తున్న సుమారు 7 ఎకరాల గల ఈ స్థలంలో పార్కును అందంగా తీర్చిదిద్ది, అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని పర్యవేక్షక ఇంజినీరు శాంసన్ రాజుకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, 2వ జోనల్ కమిషనర్ శైలజ వల్లి, కార్యనిర్వాహక ఇంజినీరు శాంతిరాజ్, సహాయ వైద్యాధికారి డాక్టర్ ఎన్.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## గోకవరం తంటికొండ గ్రామాల్లో కలెక్టర్

# ఆకస్మిక తనిఖీలు



**గోకవరం, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**బుధవారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి గోకవరం మండలం గోకవరం తంటికొండ గ్రామాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేశారు. ముందుగా సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై వివరాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు శాతం, అందుబాటులో ఉన్న మందులు వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచి ఆసుపత్రుల్లో వైద్య సేవలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోకవరం జడ్పీ హైస్కూల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, మౌలిక సదుపాయాలు, పనుల పురోగతి, తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయులు బోధనా విధానంపై వివరాలు తెలుసుకుని సమగ్ర నివేదిక అందజేయవలసిందిగా ఆదేశించారు. అక్కడ నుండి తంటికొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేయడం జరిగింది. మధ్యాహ్న భోజన పథకం అందజేసేందుకు వంటశాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ తెలియజేశారు. పాఠశాల ఆవరణలోనూ పారిశుద్ధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పాఠశాలకు ఒక ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో తనిఖీలు చేపట్టి ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట గోకవరం తహసిల్దార్ వై.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవగాహన..

# జెండా విశిష్టత కార్యక్రమంలో బిజెపి




**కూనవరం,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** మండలం, భీమవరం గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడి పిలుపు మేరకు, హర్ గర్ తిరంగ్, 78వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని, ప్రజల్లో జాతీయ అవగాహన.. జెండా విశిష్టత 200 సంవత్సరాల విదేశీ పాలన, ఎందరోస్వతంత్ర పోరాటాలలో అమరుల త్యాగాలు భారతావని దాస్య శృంఖలాలనుంచి అనేక పోరాటాలు చేసిన, వారిని జాతి యావత్తు వారిని గుర్తిస్తూ, ప్రతి సంవత్సరం ఆగస్టు 15 సందర్భంగా వివిధ రకాలుగా వారిని స్మరిస్తూ, ఇంటింటా జాతీయ జెండా పండగ కార్యక్రమము దేశ వ్యాపితంగా చేపట్టటం జరిగింది. ఈరోజు భీమవరం గ్రామంలో, గ్రామ పెద్దలు, బిజెపి పెద్దలు, వివేకానంద విద్యాలయ ప్రిన్సిపాల్, విద్యార్థులు, వారి స్వాజన్యంలో గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయటం జరిగింది.
ఈ కార్యక్రమం,కు, నోముల రామారావు కిసాన్ మోర్చరాష్ట కార్యదర్శి, పాయం వెంకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి, నోముల సత్యనారాయణ కిసాన్ మోర్చజిల్లా ప్రధాన కార్యదర్శి, గేద శ్రీను సమరత సభ్యులు, గోళ్ళ ప్రవీణ్, నిర్మల శ్రీకాంత్, చిట్టిబోయిన అమరనాథ్, సోడి వెంక టేష్, విద్యాలయ ప్రిన్సిపాల్ కాకునూరి అర్జునరావు, పాల్గొని ప్రధాని నరేంద్ర మోడి పిలుపునివిజయవంతం చేయడానికి కృషి చేశారు.

## పెడన పట్టణంలో డ్రైన్ పనులను

# ఆకస్మికంగా తనిఖీ



**పెడన,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**బుధవారం నాడు పెడన పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న డ్రైన్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్. పెడన పట్టణములో కొంతకాలంగా డ్రైనేజీల్లో పేరుకు పోయిన సిల్ట్ తొలగింపుకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం. పెడన పట్టణములో మూడు రోజుల నుండి జరుగుతున్న సిల్ట్ తొలగింపు పనులు. ఈ సందర్భంగా పట్టణంలో సమగ్ర డ్రైనేజీ సిస్టం ప్రాజెక్టు ఎంతైనా అవసర మని వాటి స్థితిగతులను అధికారులను అడిగి కృష్ణ ప్రసాద్ తెలుసుకున్నారు. ఈ పూడిక తీత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను కాగిత ఆదేశించారు. టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిలీవర్స్ ఈస్టర్న్ చర్చ్ సేవకులకు వస్త్రాలు




**కోరుకొండ, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**బిలీవర్స్ ఈస్టర్న్ చర్చ్ సేవకులకు బుధవారం నూతన వస్త్రాలు అందజేశారు. స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని, బిలీవర్స్ ఈస్టర్న్ చర్చ్ ఆర్థిక సహకారంతో దుస్తులు అందజేశారు. రాజమండ్రి డయాసిస్ కార్యదర్శి రెవ ఫాధర్ ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. కోరుకొండలో ఈకార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డయాసిస్ సెక్రటరీ ఫాదర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, బిలీవర్స్ ఈస్టర్న్ సంఘము అనేక సంక్షేమ సేవ కార్యక్రమాలు చేస్తుందని ప్రశంసించారు. దేశము కోసం, నాయకుల కోసం సమాజం బావుడాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాస్టర్ సుధాకర్, కె.విజయ్ కుమార్, సోలోమోను ఎఫ్రాయుమ్, చంద్రపాల్ తదితర సేవకులు పాల్గొన్నారు.

## ఆలయ పవిత్రోత్సవములు

# ప్రారంభం



**ఆగిరిపల్లి, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి స్థానిక శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ఈరోజు పవిత్రోత్సవాలు ప్రారంభమైనవి. ఉదయం సుప్రభాత సేవ, నిత్య పూజా కార్యక్రమములు, స్వామివార్లకు, మరియు పరివార దేవతలకు స్నపన, విశేష అలంకరణ, నీరాజనం మంత్రపుష్పం తీర్థ ప్రసాదం వినియోగం జరిగింది. సాయంత్రం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అజస్ర దీపారాధన, ఆచార్య అర్చక ,ఋత్విక్ యాజమాన దీక్షాధారణ, మృత గ్రహణం, అంకురారోపణ అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో అచ్యుతరామయ్య వారి దంపతులు పాల్గొన్నారు అని ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు తెలిపారు. ఈ కార్యక్రమము అంతయు ఆలయ కార్యనిర్వహణాధికారి సురేష్ బాబు ఆధ్వర్యంలో జరిగింది.

# అమ్మవారి పండుగ కరపత్రం విడుదల



**అనకాపల్లి. ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**పట్టణంలోకోట్ని వీధిలో వెలిసిన శ్రీ మరిడి మాంబ అమ్మవారి ఈనెల 22నపండగ మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కోట్ని పూర్ణచంద్రరావు హరినాథ్ (సిల్క్) తెలియజేశారు. బుధవారం రింగ్ రోడ్‌లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ పండగ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పండుగ రోజు గుడికి వచ్చే భక్తులకు ఎటువంటి ఆసౌకర్యం కలక్కుండా చర్యలు తీసుకోవాలని ఆయన కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో. 84 వార్డు ఇంచార్జ్ మాధేం శెట్టి నీలబాబు, తలారి లక్ష్మీప్రసాద్, కోట్నిరామకృష్ణ ధర్మకర్తలుగా ఇలాపు శ్రీనివాసరావు, నగిరెడ్డి మధు, కోరుకొండ సంతోష్, గొర్లి రవణమ్మ, ఇల్లపు జయశంకర్, కోట్నిఅయ్యన్న దొర, కోట్ని రాంబాబు. కోట్నిసూరిబాబు డొంక దొరికినాయుడు సాయి, హరి, కొణతాల కృష్ణ, కోట్ని వీధి పంచాయతీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన యాజమాన్య పద్ధతులుతో

# వరిలో అధిక దిగుబడులు

**- అరబుపాలెం పొలంబడి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జ్యోత్స్నకుమారి**



**మునగపాక, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** మునగపాక మండలం, అరబుపాలెం గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారు ఊడ్చే సమయంలో చిగుర్లు చించి నాడటం వలన నారు చివర్ల ఉండే పంటకు హానిచేసే కాండం తొలుచు పురుగు, ఆకు ముడత యొక్క గుడ్లను నాశనం చేయవచ్చని తెలిపారు. అంతేకాకుండా వరి ఊడ్చే సమయంలో వరుసలలో ఉడుపు చేయడం ద్వారా పొలానికి గాలి వెలుతురు బాగా తగిలి చీడపీడల నివారించడంతోపాటు అధిక దిగుబడులు సాధించ వచ్చని అంతేకాకుండా కలుపు నివారణ క్రిమిసంహా రకాల పిచికారి ఎరువుల యాజమాన్య పద్ధతులను సులభంగా చేసుకోవచ్చని ప్రత్యక్షంగా రైతులతో కలిసి పొలం ఉడ్చారు.
వరుసలలో ఉడుపు చేయడం సాధ్యం కానీ రైతులు కాలిబాటలను ప్రతి రెండు మీటర్లకు ఒక కాలిబాట చొప్పున తీసుకోవాలని తద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సత్య రవిరాజ్ రైతులు రెడ్డమ్మ, రామసూరి, కన్నున్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత



**కొయ్యలగూడెం, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**కొయ్యలగూడెం మండలం కన్నాపురం రేంజి ఫారెస్ట్ అధికారి కె.కృష్ణ కుమారికి రాబడిన సమాచారం ప్రకారం మండలం రాజవరం వైపు నుంచి కొయ్యలగూడెం వైపుకు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమ కలపను ఏపీ39టిఎం3517నంబర్ గల బొలెరో వాహనంలో తరలిస్తున్నారని సమాచారం రావడంతో ఫారెస్ట్ అధికారి కె.కృష్ణ కుమారి సిబ్బందితో కలిసి పొంగుటూరు పెట్రోల్ బంకు సమీపంలో బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా వాహనాన్ని నడుపుతున్న వ్యక్తి పొంతనలేని సమాధానం చెప్పడమే కాకుండా గడువు ముగిసిన కాగితాన్ని చూపించి అధికారులను బురిడీ కొట్టించే ప్రయత్నం చేయగా అతని సమాధానానికి అనుమానం వచ్చిన ఫారెస్ట్ అధికారి వాహనంపై కప్పి ఉన్న టార్బల్ ను తొలగించి తనిఖీ చేయగా వాహనంలో అక్రమ కలప ఉన్నట్లు ఆమె గుర్తించి వాహనాన్ని కన్నాపురం రేంజ్ కార్యాలయానికి తరలించి వాహనాన్ని సీజ్ చేసి వాహనంలో ఉన్న అక్రమ కల్పన స్వాధీన పరుచుకుని ఈ అక్రమ కలప రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేస్తున్నట్లు ఫారెస్ట్ అధికారి కే.కృష్ణకుమారి తెలియజేశారు.

# అభిష చిన్నపిల్లల ఆసుపత్రి ప్రారంభం



**కొయ్యలగూడెం, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):** ప్రారంభించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు. ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతు ఏజెన్సీ ప్రాంత ముఖ ద్వారమైన కొయ్యలగూడెం నందు అభిష చిన్నపిల్లల ఆసుపత్రి ప్రారంభించడం ఆనందించ దగ్గ విషయమని ఎక్కువగా ఏజెన్సీ ప్రాంత వాసులకు ఈ ఆసుపత్రి సేవలు మంచిగా అందించాలంటూ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ మండలంలో ప్రత్యేకంగా చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన ఈ ఆసుపత్రి దినదిన అభివృద్ధి చెందలనీ అదే విధంగా పేదలకు అభిష ఆస్పత్రి అందించే సేవలు జీవితాంతం గుర్తుండి పోయే విధంగా సేవలందించలంటూ ఆయన కోరారు. మేనేజింగ్ డైరెక్టర్ దూలపల్లి సత్యవతి మాట్లాడుతూ పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు మా ఆసుపత్రి సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయంటూ అదే విధంగా చిన్న పిల్లలకు ఏమైనా ఇబ్బంది కలిగితే రాజమండ్రి విజయవాడ దూర ప్రాంతాలకు తరలించే తరుణంలో ఎన్నో ప్రమాదాలు చిన్నారులు ఎదుర్కొంటున్నారని ప్రాణాల సైతం నష్టం వాటిల్లి విధంగా దూర ప్రాంతా ఆసుపత్రులకు తీసుకు వెళ్ళవలసి వస్తుందని అలాంటి ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని కొయ్యలగూడెం నందు ఈ ఆసుపత్రిని ప్రారంభించామని కావున ప్రతి ఒక్కరు చిన్న పిల్లల కోసం ప్రారంభించిన ఈ ఆసుపత్రిని వినియోగించు కోవాలంటు ఆమె అన్నారు.ప్రముఖ వైద్యులు గుణశేఖర్ మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదంటూ అలాంటి వైద్యంలో సేవా దృక్పథం కలిగి పేద మరియు మధ్య తరగతి చిన్నారులకు వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ పెద్దదిక్కుగా పిలవబడే కరాటం రాంబాబు, డాక్టర్ అశోక్ (ఎండి)పీడియాట్రిక్, డాక్టర్ సుమంత్ డ్యూటీ డాక్టర్, మేనేజింగ్ డైరెక్టర్ దూలపల్లి సత్యవతి పోలవరం మాజీ ఎమ్మెల్యే మోడీయం శ్రీనివాస్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటలాడుతున్న విద్యార్థులు



**ఎ.కొండూరు,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎ.కొండూరు మండలం కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టూడెంట్ ఫెడరేషన్ అఫ్ ఇండియా (ఎస్ ఎఫ్ ఐ)జన విజ్ఞాన వేదిక (జె వి వి)ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆటల పోటీలు, కబడ్డీ, వాలీబాల్,వ్యాస రచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్, చెన్నారావు,ప్రజా సంఘాల నాయకులు జె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కుమ్మరి కుంట్ల గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్



**ఎ.కొండూరు,ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**ఎ.కొండూరు మండలంలోని కుమ్మరికుంట్ల తండా గ్రామంలో సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు కుమ్మరికుంట్ల తండాలో గ్రామ సర్పంచి , గ్రామ పంచాయతీ సెక్రెటరీ సహకారంతో బుధవారం మలాథిన్ ఫాగింగ్ చేయించినట్లు ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్ర వైద్యాధికాణి డాక్టర్ వి. స్వాతి తెలిపారు. ముందస్తు చర్యలులో భాగంగా గ్రామంలో వారం రోజులుగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పీ.హెచ్.సి. సూపర్ వైజార్ ఎం బాల మురళీ కృష్ణ హెచ్ వి పద్మావతి సర్పంచ్ గీతా మహాలక్ష్మి సెక్రెటరీ కృష్ణ నాయక్ ఏఎన్ఎం ప్రమీల రాణి, ఎంఎల్‌హెచ్‌పి.కళ్యాణి, ఎంపీహెచ్ ఏ.నాగేశ్వరరావు మరియు ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ శ్రీను కుటుంబంతో మమేకమైన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్



**మైలవరం, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణానికి చెందిన గజరావు శ్రీనివాసరావు షష్టిపూర్తి మహోత్సవ కార్యక్రమం, ఆయన మనుమరాలు అన్న ప్రాసన వేడుక కార్యక్రమం ఇటీవల మైలవరంలో జరిగింది. దీనిని పురస్కరించుకొని బుధవారం మైలవరంలోని శ్రీనివాసరావు నివాసానికి విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గజరావు శ్రీనివాసరావుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మనుమరాలుకు ఆశీస్సులు అందించారు. శ్రీనివాసరావు కుటుంబంతో మమేకమై కొద్దిసేపు గడిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్రావు (గాంధీ), మండల పార్టీ అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ నేతలు ఉయ్యూరు నరసింహారావు, కటారి ఉమామహేశ్వరరావు, స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారులకు మద్దతుగా ఎమ్మెల్యే కొలికపూడి పాదయాత్ర



**తిరువూరు, ఆగస్టు 14( ఆంధ్రపత్రిక):** తిరువూరు పట్టణంలోని ఆర్యవైశ్య మరియు వ్యాపార వర్గాల వారికి మద్దతుగా బుధవారంఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు పట్టణం లోని బైపాస్ వినాయక దేవస్థానం వద్ద గణనాధునికి కొబ్బరికాయ కొట్టి ఆశీర్వాదం తీసుకొని అక్కడ నుండి రాజుపేట పొట్టి శ్రీ రాములు విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో అడుగడుగున ప్రజలు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కు స్వాగతం పలుకుతూ మధ్య మధ్యలో కార్మికుల కర్షకుల పలకరింపులతో అనేకమంది వ్యాపారస్తులు షాపులలో నుండి బయటకు వచ్చి పూల బొకేలు అందజేసి స్వాగతం పలికారు.ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ తిరువూరు పట్టణంలోని అక్రమ కట్టడాలు తొలగింపు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ అనంతరం పాదయాత్ర ముగింపు రాజుపేట శ్రీ పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.





స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పిఎసిఇ ఇంజనీరింగ్ కాలేజీ వారి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా క్యాంపెయిన్‌లో భాగంగా ఒంగోలులో ఏర్పాటు చేసిన 700 అడుగుల జాతీయ జెండా ర్యాలీలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పేస్ కాలేజీ చైర్మన్ మద్దిశెట్టి శ్రీధర్, విద్యార్థిని విద్యార్థులు కాలేజీ యాజమాన్యం...





ఒంగోలు భాగ్యనగర్ 3వ లైన్‌లో కోల్ సొసైటీ అధ్యక్షులు తాటిపర్తి సుబ్బారెడ్డి అనారోగ్యం కారణంగా మృతి చెందినారు.. వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి



ఒంగోలు, భాగ్యనగర్ 3వ లైన్‌లో కోల్ సొసైటీ అధ్యక్షులు తాటిపర్తి సుబ్బారెడ్డి అనారోగ్యం కారణంగా మృతి చెందినారు.. వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి..

# ఎపిలో సోలార్ పవర్‌కు ప్రాధాన్యం



**అమరావతి, ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక):**ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వ కార్యాలయాలపై 300 మెగావాట్ల సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుపై ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఎన్టీపీసీ- ఏపీ నెడ్ క్యాప్ సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలపై సోలార్ ప్యానెల్స్ అమర్చేందుకు వీలుగా సంస్థల మధ్య ఒప్పందం చేసుకున్నాయి. 2025 నాటికి ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం సోలార్ ప్యానెల్స్ అమర్చాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది.






స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విజయవాడలోని సితార సెంటర్ నుండి కెబిఎన్ కళాశాల వరకు 3.303 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు...

ఆంధ్రపత్రిక ఫోటో: సిహెచ్.విజయభాస్కర్



















Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com